




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:05 సంచిక :115 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 16 - డిసెంబర్ - 2025


## సర్కార్‌తోపాటు వందేభారత్



నరసాపురం నుంచి చెన్నై వరకు సేవలు

కేంద్ర సహాయ మంత్రి ప్రారంభం

గమ్యస్థానాలకు తక్కువ సమయంలో చేరువ

అలుపెరుగని సేవలందించిన సర్కార్

అమరావతి : ఆ ప్రాంతం వారికి ఒక్క సర్కారు రైలు బండే ఏకైక రవాణా మార్గం. ఎక్కడికి వెళ్లాలన్న అది ఉందన్న ధీమాతోనే ఉంటారు మిగతా..2లో

## జీహెచ్ఎంసీ డివిజన్ల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్



పిటిషన్ దాఖలు చేసిన వినయ్ కుమార్ అనే వ్యక్తి

పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని

హైకోర్టును కోరిన పిటిషనర్

పునర్విభజనలో అభ్యంతరాలను పరిగణనలోకి

తీసుకోవాలన్న పిటిషనర్

హైదరాబాద్: జీహెచ్ఎంసీ డివిజన్ల పెంపును సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. వినయ్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని ఆయన ఉన్నత న్యాయస్థానాన్ని కోరారు. ఈ పిటిషన్‌పై మిగతా..2లో

## దోహాలో తెలుగు వారి సందడి - ఘనంగా “సాంస్కృతిక సమ్మేళనం”


2

- దోహాలో ఘనంగా తెలుగు కళా సమితి వారి “సాంస్కృతిక సమ్మేళనం”
- ఇండియన్ కల్చరల్ సెంటర్? ఆధ్వర్యంలో నిర్వహణ
- ఆహుతులను ఆకట్టుకున్న నృత్యాలు, సంగీత ప్రదర్శనలు

## కేంద్ర ప్రభుత్వం పేదల పొట్ట కొడుతోంది

- పేదల పొట్టకొట్టడమే కేంద్ర లక్ష్యమని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం
- గాంధీ పేరును పథకం నుంచి తొలగించడం దుర్మార్గమని విమర్శించారు.
- కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించినా, విధాన మార్పులతో పథకం అసలు ఉద్దేశమే దెబ్బతింటోందని సీతక్క స్పష్టం



హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం పథకం పేరు మార్పులను తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తీవ్రంగా తప్పుబట్టారు. పేదల పొట్టకొట్టడమే కేంద్ర లక్ష్యమని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర జరుగుతోందని అన్నారు. మిగతా..2లో


## కాంగ్రెస్ నేతల దాడిపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం...

- బీఆర్ఎస్ అభ్యర్థిని ట్రాక్టర్‌తో ఢీ కొట్టి హత్యాయత్నం...
- సోమార్‌పేట్ ఘటనపై ఎస్పీకి ఫోన్ చేసిన కేటీఆర్...
- దాడికి పాల్పడిన వారిపై తక్షణ అరెస్టులు డిమాండ్...


వివరాలు 2లో..

కామారెడ్డి.డిసెంబర్15 : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సోమార్‌పేట్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ఫలితాల అనంతరం చోటు చేసుకున్న అమానుష ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. కాంగ్రెస్ పార్టీ నేతల గూండాగిరి హద్దులు దాటిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

## చైనా పార్టులు వద్దు.. రూ.5,000 కోట్లతో స్వదేశీ డ్రోన్ల కొనుగోలుకు ఆర్మీ సిద్ధం


2

- భారీగా దేశీయ డ్రోన్లను సమకూర్చుకోనున్న సైన్యం
- కామికేజ్, నిఘా, సుదూర లక్ష్య ఛేదన డ్రోన్ల సమీకరణ
- జామింగ్, స్పూఫింగ్‌ను తట్టుకునేలా ప్రత్యేక ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సామర్థ్యం

## బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబీన్ సిన్హా బాధ్యతలు

- బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా బాధ్యతలు
- రాష్ట్రాల్లో కాకుండా జాతీయస్థాయిలో ఇలాంటి నియామకం ఇది రెండోసారి.
- పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్న నితిన్ నబీ, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ విగ్రహాల వద్ద పుష్పాలు ఉంచి నివాళు లర్పించారు.



మిగతాది 2లో

ఢిల్లి : బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. మధ్యాహ్నం పట్నా నుంచి ఢిల్లీ చేరుకున్న నితిన్ నబీకి ఢిల్లీ విమానాశ్రయంలో సీఎం రేఖా గుప్తా స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్న నితిన్ నబీ, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ విగ్రహాల వద్ద పుష్పాలు ఉంచి నివాళులర్పించారు.

## 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం

- జాగృతిని రాజకీయ పార్టీగా మార్చే దిశగా సంకేతాలు
- గ్రామస్థాయిలో జాగృతి కమిటీలు ఏర్పాటు చేస్తామన్న కవిత
- కొత్త పార్టీ పేరుపై నెటిజన్ ప్రశ్నకు ఆసక్తికర సమాధానం


2

హైదరాబాద్: జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేశారు. 2029లో జరిగే ఎన్నికల్లో తాను కచ్చితంగా పోటీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఎక్స్ వేదికగా ఆమె నెటిజన్లతో ‘ఆస్క్ కవిత’ పేరుతో క్వశ్చన్ అవర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా ఓ నెటిజన్.. “మీ కొత్త పార్టీ పేరు ఏంటి?” అని ప్రశ్నించగా,

## భోగాపురంలో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుసిటీ..



2

- విమానయాన, రక్షణ రంగాల్లో నైపుణ్యాల కొరత తీర్చడమే లక్ష్యం
- 160 ఎకరాల్లో జీఎంఆర్ మాన్సాస్ ఆధ్వర్యంలో నిర్మాణం
- అంతర్జాతీయ వర్సిటీలతో విద్యా, ఆవిష్కరణల హబ్‌గా రూపకల్పన

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. దేశంలోనే తొలి ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ ఎడ్యుకేషన్ సిటీని

## ముగిసిన తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం

తెలంగాణ రాష్ట్రంలో తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం నేటి(సోమవారం)తో ముగిసింది.

డిసెంబర్ 11న తొలి విడత, 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగాయి.

తుది విడత ఎలక్షన్ డిసెంబర్ 17న జరగనుంది. దీంతో అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఇవాళ్టితో ముగిసింది.



వివరాలు 2లో..

హైదరాబాద్: తెలంగాణ, డిసెంబర్ 15: రాష్ట్రంలో తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసింది. డిసెంబర్ 11న తొలి విడత, 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. తుది విడత ఎలక్షన్ డిసెంబర్ 17న జరగనుంది. దీంతో అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

## ఏపీ ప్రాజెక్టులకు కేంద్రం అండ...

## మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో లోకేశ్ కీలక భేటీ

### కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ

- రాష్ట్రవ్యాప్త నైపుణ్య గణనకు సహకరించాలని విజ్ఞప్తి
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు మద్దతు కోరిన లోకేశ్
- ఏపీలో ఏఐ మిషన్ వేగవంతానికి సాయంపై కీలక చర్చ
- లోకేశ్ వినతులకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి


మిగతాది 2లో



అమరావతి : రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలో చేపట్టనున్న పలు కీలక ఐటీ, నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. లోకేశ్ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో చేపట్టనున్న నైపుణ్య గణన కోసం ఏఐ టెక్నాలజీతో

మొదటి పేజి తరువాయి

## ఏపీ ప్రాజెక్టులకు కేంద్రం అండ...
## మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో లోకేశ్ కీలక భేటీ

రూపొందించిన 'నైపుణ్యం పోర్టల్' గురించి లోకేశ్ కేంద్ర మంత్రికి వివరించారు. ఇప్పటికే మంగళగిరిలో పైలట్ ప్రాజెక్ట్ నిర్వహించామని, ఎదురైన సవాళ్లను అధిగమించేందుకు ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టబోయే ఈ బృహత్ కార్యక్రమానికి కేంద్రం సహాయం అందించాలని కోరారు. అలాగే రాష్ట్రంలోని యువ పారిశ్రామికవేత్తల కోసం ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు కేంద్రం అండగా నిలవాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఐటీ శాఖ పరిధిలోని 'స్టార్టప్ హబ్' ద్వారా మద్దతు అందించాలని కోరారు. ఇదే హబ్‌లో యానిమేషన్, ఏఆర్/వీఆర్ వంటి అత్యాధునిక టెక్నాలజీస్ కోసం ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కూడా సహకరించాలని విన్నవించారు. ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలో కృత్రిమ మేధ (ఏఐ) విస్తరణను వేగవంతం చేసేందుకు మద్దతివ్వాలని కోరారు. ఈ భేటీలో లోకేశ్ వెంట కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలు కూడా ఉన్నారు.

## 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం: కవిత

"ఎలా ఉండాలో మీరే చెప్పండి" అంటూ కవిత సమాధానమిచ్చారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. త్వరలోనే జాగృతి సంస్థ కార్యకలాపాలను గ్రామస్థాయి వరకు విస్తరిస్తామని, ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. జాగృతి సంస్థ ద్వారానే ఎన్నికల బరిలో నిలవబోతున్నట్లు పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. 2047 నాటికి దేశ ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించడమే తన జీవిత లక్ష్యమని కవిత పునరుద్ఘాటించారు. ఇదే తన విజన్, మిషన్ అని ఆమె పేర్కొన్నారు. కవిత తాజా ప్రకటనతో ఆమె భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై చర్చ మొదలైంది.

## జీహెచ్ఎంసీ డివిజన్ల పెంపును
## సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్

జస్టిస్ బి. విజయ్‌సేన్ రెడ్డి విచారణ చేపట్టారు. డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని వినయ్ కుమార్ పేర్కొన్నారు. రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్ కోరారు. అనంతరం ఈ పిటిషన్‌పై విచారణను హైకోర్టు రేపటికి వాయిదా వేసింది.

### మేయర్‌తో కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల భేటీ

జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మితో నగరానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ఎక్స్-అఫీషియో సభ్యులు సమావేశమయ్యారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లతో కలిసి కార్పొరేటర్లు మేయర్‌తో భేటీ అయ్యారు. జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై ఆమెతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ, డివిజన్ల సరిహద్దులపై మార్కింగ్ చేసి వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఏ ప్రాతిపదికన డివిజన్ల పునర్విభజన చేశారో చెప్పాలని కోరామని అన్నారు. హైదరాబాద్‌లో డివిజన్ల పునర్విభజనకు ఆదేశిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు. ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్ని రోజుల క్రితం ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది.

## చిలకలూరిపేట విద్యార్థులకు హామీ..
## పది రోజుల్లోనే నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్

వెంటనే ఆ సమస్యను పరిష్కరించారు. తమకు ల్యాప్ టాప్‌లు కావాలని అడిగిన విద్యార్థులకు పది రోజుల్లోనే సమస్యను పరిష్కరించారు.

రాష్ట్రానికి సహకారం అందించండి: కేంద్రమంత్రిని కోరిన మంత్రి లోకేశ్

పల్నాడు జిల్లా చిలకలూరిపేట శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కంపూటర్లు లేవని పవన్ కల్యాణ్ దృష్టికి కొందరు విద్యార్థులు తీసుకెళ్లారు. దీంతో సోమవారం 25 కంప్యూటర్లను బహూకరించారు. వీటికి సొంతనిధులను వెచ్చించడమే కాకుండా స్కూల్లో అవసరమైన ఫర్నిచర్‌ను సైతం ఆయన అందించారు. పది రోజులు క్రితం ఈ హామీ ఇచ్చారు. తాజాగా మాట నిలబెట్టుకోవడంతో స్కూలు విద్యార్థులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు చెప్పుకున్నారు.అమరావతి : అంధుల మహిళా ప్రపంచ క్రికెట్ కప్ గెలిచిన జట్టు సభ్యులు దీపిక, కరుణకుమారి ఇళ్లకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గృహోపకరణాలు పంపించారు. ఆ క్రికెట్ జట్టుతో శుక్రవారం పవన్ భేటీ అయిన సంగతి తెలిసిందే.

## చైనా పార్టులు వద్దు.. రూ.5,000 కోట్లతో
## స్వదేశీ డ్రోన్ల కొనుగోలుకు ఆర్మీ సిద్ధం

ఢిల్లీ : భారత సైన్యం తన సామర్థ్యాన్ని మరింత పెంచుకునే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో, సుమారు రూ.5,000 కోట్ల విలువైన పూర్తి దేశీయ డ్రోన్ల కొనుగోలుకు ఆర్డర్లు ఇచ్చేందుకు సిద్ధమైంది. శత్రు దేశాల నుంచి ఎదురయ్యే జామింగ్, స్పూఫింగ్ వంటి ఎలక్ట్రానిక్ యుద్ధ తంత్రాలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ఈ డ్రోన్లను ప్రత్యేకంగా రూపొందించారు. గతంలో పాకిస్థాన్, ఉగ్రవాద సంస్థలపై చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎదురైన సవాళ్లను దృష్టిలో ఉంచుకుని సైన్యం ఈ డ్రోన్ల కోసం కఠినమైన పరీక్షలు నిర్వహించింది. అత్యవసర కొనుగోలు నిబంధనల కింద ఈ ప్రక్రియను చేపడుతుండగా, కేవలం దేశీయ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు మాత్రమే అవకాశం కల్పించారు. ముఖ్యంగా, ఈ డ్రోన్లలో చైనాకు చెందిన విడిభాగాలు ఏమాత్రం ఉండకూడదనే నిబంధనను కఠినంగా అమలు చేస్తున్నారు. ఎకనామిక్ టైమ్స్ కథనం ప్రకారం, సైన్యం మూడు రకాల అవసరాల కోసం ఈ డ్రోన్లను సమకూర్చుకోనుంది. వీటిలో తక్కువ దూరంలోని లక్ష్యాలను ఛేదించే కామికేజ్ లేదా లోయిటరింగ్ డ్రోన్లు, సుదూర లక్ష్యాలను గుర్తించి ధ్వంసం చేసి తిరిగి వెనక్కి రాగల ప్రెసిషన్ డ్రోన్లు, నిఘా కోసం ఉపయోగించే యూఏవీలు ఉన్నాయి. ఈ డ్రోన్ల ఎంపిక కోసం భారత సైన్యం ప్రత్యేకంగా ఒక ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ టెస్టింగ్ జోన్‌ను ఏర్పాటు చేసింది. ప్రయోగం మొదలైనప్పటి నుంచే తీవ్రమైన జామింగ్ పరిస్థితులను సృష్టించి వాటి పనితీరును పరీక్షించింది. అలాగే, ఎత్తయిన పర్వత ప్రాంతాల్లో కూడా ఇవి ఎంత సమర్థవంతంగా పనిచేస్తాయో పరిశీలించింది. ఈ పరీక్షల్లో ప్రభుత్వ రంగ సంస్థ అయిన మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, సుమారు రూ.500 కోట్ల విలువైన లోయిటరింగ్ మ్యూనిషన్స్ కాంట్రాక్టును దక్కించుకుంది. ఈ భారీ కొనుగోలుతో భవిష్యత్ యుద్ధాల్లో భారత సైన్యం నిఘా, దాడి సామర్థ్యాలు గణనీయంగా పెరగనున్నాయి.

## కేంద్ర ప్రభుత్వం పేదల పొట్ట కొడుతోంది

గాంధీ పేరును పథకం నుంచి తొలగించడం దుర్మార్గమని విమర్శించారు. కొత్తగా ప్రతిపాదించిన బిల్లులో ను రద్దు చేసి మరో పేరుతో పథకం తెచ్చే ఆలోచన ఉందని, పనిదినాలు పెంచుతున్నట్టు చెప్పినా నిధుల భారం మాత్రం రాష్ట్రాలపై 40 శాతం మోపుతున్నారని తెలిపారు.

సర్పంచ్ అభ్యర్థిపైకి ట్రాక్టర్ ఎక్కించి హత్యాయత్నం.. పిరికిపందలు అంటూ కేటీఆర్ ఫైర్

ప్రస్తుతం కేంద్రం భరించే ఖర్చును తగ్గించి రాష్ట్రాలపై అదనపు భారం వేయడం అన్యాయమని, దీంతో పేదలకు హక్కుగా లభించే పని అవకాశాలు బలహీనపడతాయని అన్నారు. కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించినా, విధాన మార్పులతో పథకం అసలు ఉద్దేశమే దెబ్బతింటోందని సీతక్క స్పష్టం చేశారు.

## భోగాపురంలో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుసిటీ..




విజయనగరం జిల్లా భోగాపురంలో ఏర్పాటు చేయనుంది. 'జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ' పేరుతో రానున్న ఈ ప్రాజెక్టును రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రేపు విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో లాంఛనంగా ప్రారంభించనున్నారు. దేశంలో విమానయానం, ఏరోస్పేస్, రక్షణ రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ రంగాల మార్కెట్ విలువ 2034 నాటికి 57 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. అయితే, ఈ వేగానికి తగ్గట్టుగా నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో లేవు. దేశం ప్రస్తుతం పైలట్లు (12-15%), ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్లు, భద్రతా నిపుణుల కొరతను తీవ్రంగా ఎదుర్కొంటోంది. ఏటా కేవలం 8 వేల మంది ఏరోస్పేస్ ఇంజనీర్లు మాత్రమే పట్టభద్రులవుతున్నారు. ఇది మొత్తం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో 0.5 శాతమే కావడం గమనార్హం. ఈ నైపుణ్యాల కొరతను అధిగమించే లక్ష్యంతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 160 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఎడ్యుసిటీని నిర్మించనున్నారు. ఇది ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు అంకితమైన దేశంలోని మొట్టమొదటి సమీకృత విద్యా, ఆవిష్కరణల కేంద్రంగా (ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్నోవేషన్ హబ్) నిలవనుంది. ఇందులో ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీల బ్రాంచ్ క్యాంపస్‌లు, పరిశోధన కేంద్రాలు, స్టార్టప్‌ల కోసం ఇంక్యుబేషన్ సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. మేకిన్ ఇండియా, జాతీయ విద్యా విధానం వంటి లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దనున్నారు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు యావత్ భారతదేశాన్ని ఏవియేషన్, ఏరోస్పేస్ విద్య, ఆవిష్కరణలలో ప్రపంచస్థాయి లీడర్ గా నిలబెట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

## సర్కార్‌తోపాటు వందేభారత్

మొదటి పేజి తరువాయి

అక్కడి ప్రజలు. ఆ రైలు ఏ సమయానికొస్తుంది, దాంట్లో ఎంతమంది ఉంటారనేది మొత్తం వారికి తెలుసు. సర్కారు సమయానికొస్తుందా, ఖాళీ ఉంటదంటారా అని నిత్యం అక్కడివారు స్టేషన్? మాస్టారును అడిగే ప్రశ్నలివి. ఎందుకంటే దానికోసం ఎదురుచూసే ప్రయాణికులు అక్కడ కోకొల్లలు. గోదావరి ప్రజల జీవితాల్లో మమేకం: ఈ సర్కారు రైలు గోదావరి ప్రజల జీవనంలో ఎంతగా కలిసిపోయిందంటే దానిని వారి సొంత వాహనంలా చెప్పుకుంటారు వాళ్లు. ప్రతి మధ్య తరగతి వ్యక్తికి ఓ బతుకు బండిలా మారిపోయిందీ రైలు బండి. ఐదు దశాబ్దాలుగా ఉపాధి, విద్యా, ఆధ్యాత్మిక, పర్యాటక వంటి యాత్రలలో అలుపెరుగని సేవలనందించింది. ప్రస్తుతం దీనికి తోడుగా వందే భారత్ కూడా జిల్లా వాసులందరికి సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించటానికి ముందుకొస్తుంది. నిత్యం రద్దీతో: ఆంధ్రప్రదేశ్?, తమిళనాడు, పుదుచ్చేరి మీదుగా సర్కార్? ఎక్స్?ప్రస్? సాగుతూ ఎందరో ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేస్తుంది. నిత్యం కొన్ని వందల మైళ్లు ప్రయాణించే ఈ రైలు కాకినాడ నుంచి చెంగల్?పట్టు వరకు 755 కి.మీ. 17 గంటల్లో చేరుతుంది. పుదుచ్చేరి వరకు 896 కి.మీ. సుమారు 20 గంటల్లో చేరవేసే సర్కారు ఎప్పుడూ కిక్కిరిసే ఉంటుంది. నిడదవోలు, తణుకు, అత్తిలి, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు ఈ ఉమ్మడి జిల్లాల మీదుగా ప్రయాణిస్తుంది. రాబోయే వందేభారత్ నరసాపురంలో మొదలై భీమవరం టౌన్ మీదుగా చెన్నై చేరుకుంటుంది. ఇలా తూర్పున సర్కార్ ఎక్స్‌ప్రెస్, పశ్చిమాన వందేభారత్ మొదలవుతుంది. సినీనటులకు ప్రియమైనదిగా: ఈ సర్కారు ఎక్స్?ప్రెస్? ప్రతిరోజూ వేల ప్రయాణికులతో పాటు వారి బాధల్ని, సంతోషాల్ని, ఆశయాల్ని కూడా తనతో మోసుకెళ్తుంది.



అంతేకాదు ఎంతోమంది జీవితాల్లో జ్ఞాపకంగానూ మిగిలిపోయింది. మద్రాస్ కేంద్రంగా సినీ పరిశ్రమ నడుస్తున్న సమయంలో జంధ్యాల, బాపు, చిరంజీవి, బ్రహ్మానందం మొదలు త్రివిక్రమ్, సునీల్ వరకు ఈ సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లోనే తమ సినీ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. ఇలా ఎంతోమంది కళాకారులు ఆ జ్ఞాపకాలను, సర్కారుతో ఉన్న అనుబంధాన్ని నేటికీ పంచుకుంటున్నారు. ఉపాధి నుంచి ఆధ్యాత్మికం వరకు: ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ప్రతిరోజూ 1200 వందల ప్రయాణికులు ఈ రైలు మార్గం ద్వారా చెన్నైతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులకు ఇది ప్రధాన ఆధారంగా మారింది. భీమవరం టౌన్, ఆకివీడు కేంద్రంగా ఈ ఉత్పత్తుల రాకపోకలు కొనసాగిస్తున్నారు. తీర్థ యాత్రలకు వెళ్లాలనుకునే వారికి నేనున్నానంటూ ఆదుకుంటుందీ సర్కార్?. రాజధాని, తిరుపతి, విజయవాడ, నాగపట్నంలోని ఆలయాలను సందర్శించాలనుకునే వారు చౌక ప్రయాణంగా దీనినే ఎంచుకుంటున్నారు. ముఖ్య నగరాల మీదుగా వస్తున్నందున ఉద్యోగరిత్యా పెద్ద పట్టణాల్లో ఉంటున్న వారు వారంతాల్లో సొంతూళ్లకు రావాలన్న దీనినే ఎంచుకుంటున్నారు. వందేభారత్?తో మరింత ఉపశమనం: సర్కార్?తోపాటు వందేభారత్? అందుబాటులోకి రావడం వల్ల ప్రయాణికులకు మరింత సులభమవుతుంది. చేరుకోవాల్సిన గమ్యాలకు తక్కువ సమయంలో చేరుకుంటున్నారు. ఆర్థిక, సామాజిక, వాణిజ్య రంగాల్లో అభివృద్ధికి అనుగుణంగా జిల్లాలో అనువైన రవాణా సౌకర్యం లేదు. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, ఆరోగ్య అవసరాల నిమిత్తం విజయవాడ, చెన్నై వంటి పెద్ద పట్టణాలకు సర్కార్?లో 16 గంటలు ప్రయాణం చేస్తున్నారు. కానీ వందేభారత్‌లో 8 నుంచి 9 గంటల్లో వెళ్తున్నారు. దీంతో ఉద్యోగులు, వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర సహాయ మంత్రి ప్రారంభం: వేగంగా ప్రయాణిస్తూ అందరి సమయాన్ని ఆదా చేస్తున్న ఈ వందేభారత్?ను సోమవారం కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ ప్రారంభించారు. నరసాపురం-చెన్నై సెంట్రల్‌గా మధ్యాహ్నం ఒంటి గంటకు నరసాపురం స్టేషన్లో శ్రీనివాస వర్మ జెండా ఊపారు. ఇప్పుడు ప్రారంభించిన వందేభారత్? రైలు 20678 నంబరుతో నరసాపురం నుంచి మధ్యాహ్నం 2.45కు మొదలై రాత్రి 11.45 గంటలకు చెన్నై సెంట్రల్ స్టేషన్‌కు చేరుతుంది. చెన్నై నుంచి ఉదయం 5.35కు 20677 నంబరుతో బయలుదేరి మధ్యాహ్నం 2.10 గంటలకు నరసాపురానికి చేరుతుంది.

## బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబీన్ సిన్హా బాధ్యతలు

మొదటి పేజి తరువాయి




తర్వాత నితిన్ నబీని కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అమిత్ షా స్వయంగా తొడ్కొని వెళ్లి కుర్చీలో కూర్చొబెట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పుష్పాలు అందించిన కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఆదివారమే బిహార్‌కు చెందిన 45 ఏళ్ల నితిన్ నబీన్ సిన్హాను పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించినట్లు బీజేపీ ప్రకటించింది. ఈ మేరకు పార్లమెంటరీ బోర్డు నిర్ణయించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటించారు. రాష్ట్రాల్లో కాకుండా జాతీయస్థాయిలో ఇలాంటి నియామకం ఇది రెండోసారి. గతంలో నడ్డా కూడా ఇలాంటి పదవిలోకి మొదట వచ్చారు. ప్రస్తుతం జాతీయ అధ్యక్షుడిగా ఆయన పదవీకాలం ఇప్పటికే ముగియగా పొడిగింపులో ఉన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బిహార్ సరిహద్దుల్లోని బంగాల్ ప్రాంతంలో ప్రభావం చూపే ఉద్దేశంతో ఇప్పుడు సిన్హాను అనూహ్యంగా తెరమీదికి తెచ్చినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. వచ్చే జనవరి 14 తర్వాత సిన్హాను లాంఛనంగా పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకొనున్నట్లు తెలుస్తోంది. దీంతో చిన్నవయసులోనే పార్టీ పగ్గాలు చేపట్టినవారిలో ఒకరిగా, బిహార్ నుంచి పార్టీలో ఆ స్థాయికి చేరిన తొలినేతగా ఆయన రికార్డ్ సృష్టించనున్నారు. కాగా, ఏప్రిల్‌లో జరగబోయే పార్టీ జాతీయ మండలి సమావేశం ఆయన ఎన్నికను ధ్రువీకరించనుంది.

### ఓటమి తెలియని నాయకుడు

బిహార్?లోని కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. ఇటీవలి ఎన్నికల్లో బిహార్‌లోని బాంకీపుర్ నుంచి ఐదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రముఖ సినీనటుడు శతృఘ్నసిన్హా కుమారుడు లవ్‌సిన్హాపై 84వేల ఓట్ల భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. అంతకుముందు పార్టీ యువమోర్చా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఛత్తీస్‌గఢ్ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా పనిచేసి అక్కడ బీజేపీని అధికారంలోకి తేవడంలో కీలకపాత్ర పోషించారు. ఆయన తండ్రి నబీన్‌కిశోర్ ప్రసాద్ సిన్హా బిహార్ బీజేపీలో పెద్దనేతగా గుర్తింపు పొందారు. 2005లో తండ్రి ఆకస్మిక మరణంతో నితిన్ 26 ఏళ్ల వయసులో రాజకీయాల్లోకి ప్రవేశపెట్టారు. 2006లో జరిగిన ఉప ఎన్నికలో తొలిసారి గెలిచిన ఆయన ఆ తర్వాత, ఎన్నడూ ఓటమి చవిచూడలేదు. 1980 మే 23న రాంచీలో జన్మించిన నబీన్‌సిన్హా విద్యాభ్యాసం దిల్లీలో పూర్తయింది.

### బిహార్ బీజేపీ చీఫ్?గా సంజయ్?

మరోవైపు బిహార్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా సంజయ్ సరోగయ్?ను నియమించింది అధిష్ఠానం. తక్షణమే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని ఈ మేరకు జేపీ నడ్డా నియమించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ వెల్లడించారు. గతంలో బిహార్ ప్రభుత్వంలో మంత్రిగా సేవలందించిన ఆయన, ధర్భంగా నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

## కాంగ్రెస్ నేతల దాడిపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం...

మొదటి పేజి తరువాయి

వ్యక్తం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ నేతలు అధికార మదంతో విర్రవీగుతూ ప్రత్యర్థులపై భౌతిక దాడులకు పాల్పడటం పిరికిపంద చర్యగా ఆయన ఖండించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని,కాంగ్రెస్ నేతల దౌర్జన్యాలు రోజురోజుకూ శృతి మించుతున్నాయని కేటీఆర్ మండిపడ్డారు. సోమార్‌పేట్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసిన బిట్ల బాలరాజు ఫలితాల అనంతరం తన కుటుంబ సభ్యులు,అనుచరులతో కలిసి ఇంటి ముందు కూర్చుని ఉన్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది.ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి, స్థానిక మండల అధ్యక్షుడు సాయిబాబా ట్రాక్టర్‌తో అక్కడికి వచ్చి బీభత్సం సృష్టించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది, నన్ను ఎవరూ ఏం చేయలేరు" అంటూ విర్రవీగుతూ నిల్చున్న వారిపైకి ట్రాక్టర్ ఎక్కించి ఢీ కొట్టినట్లు బాధితులు చెబుతున్నారు. ఈ దాడిలో బీఆర్ఎస్ అభ్యర్థి బిట్ల బాలరాజుతో పాటు ఆయన అనుచరులకు తీవ్ర గాయాలు కాగా, స్థానికులు వెంటనే స్పందించి వారిని ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, పోలీసుల జోక్యంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.ఈ ఘటన విషయం తెలుసుకున్న వెంటనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు ఫోన్ చేసి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాయపడిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేసి, పార్టీ వారి వెన్నంటే ఉంటుందని, అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. బాధితులకు అవసరమైన అన్ని సహాయాలు అందించాలని స్థానిక నాయకత్వాన్ని ఆదేశించారు. అనంతరం కేటీఆర్ కామారెడ్డి జిల్లా ఎస్పీకి స్వయంగా ఫోన్ చేసి సోమార్‌పేట్‌లో జరిగిన ఘటనను వివరించారు. అధికారముంది కదా అని కాంగ్రెస్ నేతలు హత్యాయత్నాలకు పాల్పడుతుంటే పోలీసులు చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నిస్తూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేయాలని కఠినంగా డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై ఎలాంటి రాజకీయ ఒత్తిడులకు తావివ్వకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు కొనసాగితే బీఆర్ఎస్




శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని కేటీఆర్ హెచ్చరించారు. ప్రజలు, కార్యకర్తలు తిరగబడే పరిస్థితి వస్తే శాంతిభద్రతల సమస్య తీవ్రరూపం దాల్చుతుందని, అప్పుడు ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేయకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిస్తూ, గాడి తప్పిన కాంగ్రెస్ నేతలను కట్టడి చేయాల్సిన బాధ్యత పోలీసులదేనని తేల్చిచెప్పారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో చోటు చేసుకున్న ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది.

## దోహాలో తెలుగు వారి సందడి - ఘనంగా "సాంస్కృతిక సమ్మేళనం"

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ : ఖతార్ రాజధాని దోహాలో తెలుగు కళా సమితి "సాంస్కృతిక సమ్మేళనం" ఘనంగా జరిగింది. ఇండియన్ కల్చరల్ సెంటర్? ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు ఈ కార్యక్రమం నిర్వహించారు. కొత్తగా ఎంపికైన నూతన కార్యవర్గం ఈ కార్యక్రమం నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత రాయబారి కార్యాలయంలో కమ్యూనిటీ విభాగాధిపతి వైభవ్ ఏ తాండలే, ఎపెక్స్ బాడీ అధ్యక్షులు ఏ.పీ. మణికంఠన్ - షాన్ వాస్ బావ -, అబ్దుల్ రెహ్మాన్ - హాజరయ్యారు. పండుగ వాతావరణం చూసి అతిథుల ఆనందం : పుట్టిన ఊరుకు దూరంగా ఉన్నా మాతృభాషను, సంప్రదాయాలను సంరక్షిస్తున్న తెలుగు సమాజానికి అతిథులు అభినందనలు తెలిపారు. పిల్లలు, యువత, పెద్దలు కలిసి ఒక కుటుంబంలా ఈ కార్యక్రమంలో పాల్గొనడం చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు భవిషత్?లో మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తుంటే అందరిలో కొత్త ఉత్సాహం వస్తుందని, సొంతవాళ్లకు దూరంగా ఉన్నామని బాధ పోతుందని వారు అభిప్రాయపడ్డారు. చివర్లో ఇంద్రజాల ప్రదర్శన ప్రత్యేక అక్షర్షణ : కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకునేలా సాగాయి. చిన్నారుల కూచిపూడి నృత్యంతో ప్రారంభమైన వేడుకలో జానపద నృత్యాలు, శాస్త్రీయ సంగీత




ప్రదర్శనలు, ఆధునిక నృత్యాలు వరుసగా ప్రేక్షకులను అలరించాయి. చివర్లో ఇంద్రజాల ప్రదర్శన ప్రత్యేక అక్షర్షణగా నిలచింది. చిన్నారుల నృత్యాలు, ఇంద్రజాల ప్రదర్శనను ప్రేక్షకులు ఆహ్వాదిస్తూ చప్పట్లతో ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఖతార్?లోని తెలుగువారు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇండియన్ కల్చరల్ సెంటర్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులైన శాంతను దేష్పాండే, అబ్రహం జోసెఫ్, ఆఫ్జాల్ అబ్దుల్ మాజిద్, ప్రదీప్ పిళ్ళై, బిశ్వజిత్ బెనర్జీ, రాకేష్ వాఘ్, రవీంద్ర ప్రసాద్, సందీప్, వెంకప్ప, నందిని కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఉత్సాహపరిచారు. అంతే కాకుండా కమ్యూనిటీ పెద్దలు ప్రసాద్, కృష్ణ కుమార్, శంకర్ గౌడ్-, ఖాజా నిజాముద్దీన్-, అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్-, నరసింహం-, ప్రవీణ లక్ష్మి , రమేష్ అందరు విచ్చేసి ఈ కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చారు. ఇటువంటి కార్యక్రమాలు భవిషత్?లో మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. కొత్త కార్యక్రమాలను త్వరలో నిర్వహిస్తాం : విదేశాల్లో తెలుగు సంస్కృతిని నిలబెట్టేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలుగు కళా సమితి అధ్యక్షుడు మలిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ ప్రకటించారు. మరో కొత్త కార్యక్రమాలను త్వరలో నిర్వహిస్తామని సభా వేదికగా ప్రకటించారు. సమయం తక్కువైనా, సంకల్పం బలంగా ఉంటే అసాధ్యం కూడా సుసాధ్యంగా మారుతుందని అన్నారు." "మాతృభూమికి దూరంగా ఉన్నా మా మూలాలను మర్చిపోలేదు. మన భాష, సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేసుకుంటూ ఖతార్?లో ఉన్న మేమంతా ఒకే కుటుంబం అనేలా ఈ వేడుక నిర్వహించాం. ఈ వేడుకను విజయవంతం చేసిన వారందరికి కృతజ్ఞతలు. రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాం. అందుకు మీ అందరి సహకారం కావాలి" - మలిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ, తెలుగు కళా సమితి అధ్యక్షుడు ప్రేక్షకులకు హృదయపూర్వక ధన్యవాదాలు : ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన తెలుగు కళా సమితి కార్యవర్గ సభ్యులైన సత్యనారాయణ బుచ్చయ్య, సాహిత్య జ్యోత్స్న, హేమ సత్య రేఖ, నాయుడు, నరేష్ కుమార్, ప్రవీణ్ కుమార్, వెంకట నారాయణ రాజు, శంకర్?కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వాలంటీర్లకు, స్పాన్సర్లకు, ప్రేక్షకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## వ్యవసాయ వర్సిటీ ప్రగతి నివేదిక విడుదల

తెలంగాణ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయం విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య సోమవారం లోక్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ మల్లారెడ్డి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా పి జె టి ఏ యు ప్రగతి నివేదికను గవర్నర్ విడుదల చేశారు. పి జె టి ఏ యు సాధిస్తున్న ప్రగతిని గవర్నర్ అభినందించారు. ప్రవేశాల్లో వ్యవసాయ కూలీల పిల్లలకు 15 శాతం సీట్లు కేటాయించడాన్ని గవర్నర్ ప్రశంసించారు.

### సర్పంచ్ అభ్యర్థిపైకి ట్రాక్టర్ ఎక్కించి హత్యాయత్నం.. పిరికిపందలు అంటూ కేటీఆర్ ఫైర్



అదేవిధంగా ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో పి జె టి ఏ యు 37వ ర్యాంకు నుండి 24 వ స్థానానికి ఎగబాకడంపట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ మంచి పనితీరు కనపరచాలని, అత్యుత్తమ ర్యాంకులు సాధించాలని గవర్నర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న మూడు బ్యాచ్ లకి కలిపి ఒకే స్నాతకోత్సవాన్ని ఫిబ్రవరి 2026 లో నిర్వహించడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా అల్దాస్ జానయ్య చేసిన విజ్ఞప్తిని గవర్నర్, ఛాన్స్ లర్ అంగీకరించారు. త్వరలోనే స్నాతకోత్సవం తేదీలను ఖరారు చేస్తామని హామీ ఇచ్చారు. 2026 ఫిబ్రవరిలో మూడు బ్యాచ్ లకు చెందిన 2800 యూజీ, పీజీ, పీహెచ్డీ విద్యార్థులకు గవర్నర్, ఛాన్స్ లర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా పట్టాలు అందజేయనున్నట్లు అల్దాస్ జానయ్య తెలిపారు.

## గ్రామ ప్రజలు విశ్వాసం తో ఆదరించారు...

ఓటు తో ఆశీర్వదించారు! అశ్విన్ రెడ్డి



**అక్షరవిజేత మామడ:** మండలం లోని న్యూసాంగ్వీ గ్రామ సర్పంచ్ గా తొలివిడత ఎన్నికల్లో బరి లో ప్రత్యర్థులు అయిదుగురు ఉన్నా సమీప ప్రత్యర్థి వికాస్ రెడ్డి పై నూటా ముప్పై ఓట్ల తేడాతో విజయం సాధించారు కొండ్రు అశ్విన్ రెడ్డి విజేత న్యూస్ తో ఆయన మాట్లాడుతూ... అయ్యప్ప మండల దీక్ష లో వుండి గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేసిన మొదటిరోజు నుండి పోలింగ్ పూర్తయ్యేవరకు ప్రజలు వరకు తనపై పాజిటివ్ దృక్పథం తో ఉన్నారనీ, ప్రచార కార్యక్రమంలో ప్రతి ఇంటి గడప కి వెళ్లిన తన పట్ల ఆదరణ చూపి, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మొదటిసారి యువనాయకుడి గా రాజకీయాల్లోకి వచ్చిన తనను నమ్మి సర్పంచ్ గా గెలిపించారని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టి అందరి సహకారం తో గ్రామాభివృద్ధికి అన్నివిధాల పాటుపడతానని, ఇప్పటి యువతకు ఇంటా బయట సామాజిక పరిస్థితులపై పూర్తి అవగాహన కలిగి వుందని గ్రామాభివృద్ధి కోసం చిత్తశుద్ధి ఉన్న యువతరం రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అభిప్రాయపడ్డారు.

## శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు గా తప్పుకున్న ఆకుల సుభాష్ ముదిరాజ్





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం లోని ధర్మారావుపేట గ్రామం శివాలయం లోవిశ్వావసు నామ సంవత్సరం దక్షిణాయనం మార్గశిర మాసం హేమంత ఋతువు బహుళ పక్షం సఫల ఏకాదశి రోజునా శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.పూజ కార్యక్రమాల అనంతరం వచ్చిన భక్తుల నుద్దేశించి ఆకుల సుభాష్ మాట్లాడుతూ ఇన్నిసంవత్సరాలనుండి శ్రీ ఉమా మహేశ్వర సమితి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేస్తూ ఈ రోజు నుండి సేవ సమితి బాధ్యతల నుండి స్వచ్ఛందంగా తప్పుకుంటున్నానని ఈ బాధ్యతలనుంచితప్పుకున్నందుకు కొంత బాధగా ఉందని ఈ గ్రామం అభివృద్ధి కొరకు ధార్మిక రంగంలో అనేక సేవ కార్యక్రమాలు ఉమామహేశ్వర సేవాసమితిసభ్యుల సహకారంతో చేయడం జరిగిందని నాకు నేనుగా స్వచ్ఛందగా ఈ పర్వదినం రోజు ఈ నిర్ణయం తీసుకున్నానని.ఇక నుండి ఒక గ్రామ పౌరుడిగా ఎప్పటికి నా గ్రామం కోసం గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతూనే ఉంటానని ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.

## డీలర్ కుటుంబం నుండి ఇద్దరు లీడర్లు...

## భార్య మాజీ సర్పంచ్ భర్త తాజా సర్పంచ్....



**అక్షరవిజేత మామడ:** తొలి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల్లో మండలం లోని పరిమండల్ గ్రామ సమీపం లోనిజయరాం తండాలో సర్పంచ్ గా బరిలో నిలిచిన జాదవ్ కైలాష్ ముగ్గురు ప్రత్యర్థులపై గెలవడం జరిగింది. విజేత న్యూస్ తో కైలాష్ మాట్లాడుతూ.... కేసీఆర్ హయాంలో జయరాం తండా గ్రామపంచాయతీ గా ఏర్పాటయింది.తొలిసారి 2019 లో జరిగిన స్థానిక ఎన్నికల్లో భార్య జాదవ్ జ్యోతి కైలాష్ జయరాం తండా సర్పంచ్ ఏకగ్రీవం గా ఎన్నికయ్యింది.తదనంతరం రెనోసారి పోటీ చేసిన కైలాష్ సర్పంచ్ గా ఎన్నికయ్యారు.ప్రజా పంపిణీలో భార్య రేషన్ డీలర్, నామినీ గా ఉన్న తాను ప్రజలకు ప్రతి నెలా సరుకులు అందిస్తూ వారి కష్ట సుఖాలు,సమస్యలు తెలిసిన వారు కావడం వారితో అన్ని సమయాల్లోనూ కలిసిమెలిసి ఉండటం తమ కు కలిసివచ్చిన అంశం అని వారి ఆశీర్వాదం వలన భార్యాభర్తలిద్దరికీ రాజకీయాల్లో ఉండి ప్రజా సేవ చేయటానికి వారికి మరింత దగ్గరయ్యామని మాట్లాడారు.గతం లోనూ భార్య సర్పంచ్ ఉన్నపుడు పలు అభివృద్ధి పనులు చేశామని,ఇప్పుడు కూడా జయరాం తండా అభివృద్ధికి అన్నివిధాల కృషిచేస్తానని కైలాస్ అన్నారు.

## డివిజన్‌గా కానాజిగూడ ప్రజల్లో సంతోషం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** డిలీమిటేషన్ లో భాగంగా అల్వాల్ సర్కిల్ లోని కనాజిగూడ ప్రాంతాన్ని గుర్తించి కానాజిగూడ 195 డివిజన్ గా ప్రకటించడంతో కనాజిగూడ వాసులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అల్వాల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ను కలిసి కానాజిగూడ డివిజన్ గానే కొనసాగించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కానాజిగూడ కు 2 వందల సంవత్సరాల చరిత్ర ఉందని ఇన్ని రోజులకు గుర్తించి డివిజన్ గా ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేసారు. చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను కూడా కానాజీ కూడా డివిజన్లో కలపాలని ఈ సందర్భంగా కోరారు. కానాజిగూడ డివిజన్ ను ప్రకటించడంలో సహకరించిన ప్రభుత్వానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వాసులు ఆనంద్, నిరంజన్, శ్రీధర్ రెడ్డి ,నంద కుమార్, సంతోష్ సాగర్, రామకృష్ణ, నామాల ప్రకాష్, శ్రీకాంత్ ,వీరేశ్,సదానంద,రవీందర్, వేణు , కన్న,సంపత్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా సర్పంచ్ అభ్యర్థి ఇంద్రకంటి మంజుల వెంకటేష్ గౌడ్

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం

గ్రామానికి అంబులెన్స్ జిమ్ సెంటర్ గ్రంథాలయం ఏర్పాటు చేస్తా

ప్రజలకు ఏ సమస్య రాకుండా అండగా ఉంటా

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తా

సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా భారీ మెజార్టీంచాలి గెలిపించాలి

సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ ఇంద్రకంటి మంజుల వెంకటేష్ గౌడ్





**అక్షర విజేత మహేశ్వరం :** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఇంద్రకంటి మంజుల వెంకటేష్ అన్నారు. సిరిగిరి పురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఇంద్రకంటి మంజుల వెంకటేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ గా గెలిస్తే అభివృద్ధి కార్యక్రమాల గురించి ఓటర్లకు వివరిస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రచారం చివరి దశకు చేరుకుండడంతో మరింతగా ప్రచారం ముమ్మరం చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న అభివృద్ధి గురించి వివరిస్తూ ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మంజుల వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డ్,సిసి రోడ్లు, వీధిలైట్లు బస్సు సౌకర్యం, మౌలిక వసతులు కల్పిస్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారితో గెలిపించాలని మంజుల వెంకటేష్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా సర్పంచ్ అభ్యర్థి కాసుల శ్రీలత సురేష్

నేను చేసిన అభివృద్ధి చూసి మరోసారి అవకాశం కల్పించండి

సిరిగిరి పురం గ్రామంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పిస్తా

ఇండ్లు లేని పేద ప్రజలకు ప్లాట్లు ఇప్పించే బాధ్యత నాది

సిరిగిరి పురం గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీ తీర్చి దిద్దుతా సర్పంచ్ అభ్యర్థిగా కాసుల శ్రీలత సురేష్



**అక్షర విజేత మహేశ్వరం :** నేను చేసిన అభివృద్ధి చూసి మరోసారి అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలను సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కాసుల శ్రీలత సురేష్ అన్నారు. స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మహేశ్వరం మండలం సిరిగిరి పురం గ్రామంలో కాసుల శ్రీలత సురేష్, ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గతంలో తానే సర్పంచిగా ఉన్నప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని మరొకసారి అవకాశం సర్పంచ్ గా గెలిపిస్తే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చి తీర్చిదిద్దుతానని అన్నారు. గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని పెండింగ్ పెండింగ్ సమస్యలు ఉంటే గెలిచిన తర్వాత అభివృద్ధి చేసి చూపిస్తానని కాసుల శ్రీలత సురేష్, అన్నారు. చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మాన్ దేవాలయం,పోచమ్మ దేవాలయం,ఈదమ్మ దేవాలయం, సన్నిధానం,రైతు వేదిక బస్ షెల్టర్, అంగన్ వాడి కేంద్రం,వైకుంట ధామంరైతు వేదిక,సిసి రోడ్లు అభివృద్ధి చేయడం జరిగిందని ఇంకా పెండింగ్లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలు గెలిచిన వెంటనే చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కష్టం రాకుండా ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాసుల శ్రీలత సురేష్, కోరారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా గెలిపించండి అభివృద్ధి చేస్తాం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వీర నాయక్











గ్రామంలో హనుమాన్, పోచమ్మ గుడి గ్రామ పంచాయతీ బిల్డింగ్ కట్టిస్తా

గ్రామంలో స్ట్రెట్ లైట్లు సీసీ రోడ్లు డ్రైనేజీ వాటర్ మౌలిక వసతులు కల్పిస్తా

పేద ప్రజలకు ఇలాంటి కష్టం రాకుండా అండగా ఉంటా

గతంలో చేసిన అభివృద్ధి చూసి ఆశీర్వదించి మళ్లీ గెలిపించాలి

బ్యాట్ గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి

గంగారాం గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వీర నాయక్

**అక్షర విజేత మహేశ్వరం :** గంగారం గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గంగారాం గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వీర నాయక్, అన్నారు. గ్రామ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మహేశ్వరం మండల కేంద్రం గంగారాం గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వీర నాయక్, ఎన్నికల ప్రచారాన్ని భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వీరా నాయక్, కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి వీర నాయక్ మాట్లాడుతూ గతంలో సర్పంచిగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని పెండింగ్లో ఉన్న సమస్యలు కానీ అభివృద్ధి గెలిచిన వెంటనే ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తానని వీరా నాయక్ అన్నారు. గ్రామంలో హనుమాన్ దేవాలయం,పోచమ్మ గుడి, గ్రామ పంచాయతీ బిల్డింగ్, అయ్యప్ప స్వాములకు సన్నిధానం కట్టిస్తానని వీరా నాయక్ ,హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజ్ వాటర్ పలు అభివృద్ధి కార్యక్రమాలు గెలిచిన వెంటనే ప్రజలకు చేస్తానని అన్నారు. గ్రామంలో ప్రజలకు మంచి చెడు అన్నిటికీ ముందు ఉంటానని ప్రజలతో మమేకమై ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ ప్రజలకు అండగా ఉంటానని వీరా నాయక్, తెలిపారు, ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో ప్రజల ముందుకు వచ్చానని ప్రజలు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వీరా నాయక్,కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గొల్లూరు గ్రామాన్ని ఆదర్శంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా

నేను చేసిన అభివృద్ధి చూసి ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించండి

మరోసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే పెండింగ్లో ఉన్న సమస్యలని పరిష్కారం చేస్తా

గొల్లూరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎల్లని హరినాథ్ గౌడ్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం గొల్లూరు గ్రామాన్ని ఆదర్శంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా అని గొల్లూరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎల్లని హరినాథ్ గౌడ్, అన్నారు. స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గొల్లూరు గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరినాథ్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో గత సర్పంచ్ గా ఉన్నప్పుడు అధిక నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. మరోసారి సర్పంచ్ అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నానని మరోసారి గెలిపిస్తే గ్రామంలో ఉన్న పెండింగ్ సమస్యలు పరిష్కారం చేస్తూ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చి దిద్దుతానని హరినాథ్ గౌడ్, అన్నారు. గ్రామంలో ఇప్పటివరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు చేయడం జరిగిందని మరోసారి గెలిపిస్తే గ్రామంలో పెండింగ్లో ఉన్న సమస్యలు, ఇతర సమస్యలు ఏమి ఉన్న ప్రజల సహకారంతో అభివృద్ధి వేసి చూపిస్తానని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇంకా రావాల్సినవి చాలా ఉన్నాయి వాటిని నిరుపేదలను గుర్తించి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే విధంగా నిరంతరం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ వాటర్ ఇతర సమస్యలు ఏవి ఉన్న గెలిచిన వెంటనే పరిష్కారం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని మరొకసారి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని హరినాథ్ గౌడ్, కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా సర్పంచ్ అభ్యర్థి మంద రాజు

## గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంపు ఉచితంగా ఆటో సౌకర్యం కల్పిస్తా

గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

టూత్ పేస్ట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి

గోల్లూరు గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మంద రాజు



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం, మండలం ,గోల్లూరు గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని గోల్లూరు గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మంద రాజు అన్నారు. గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం గోల్లూరు గ్రామంలో గోల్లూరు గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మంద రాజు పోటీలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన గొల్లూరు గ్రామంలో గ్రామ ప్రజలు మహిళలతో ర్యాలీ నిర్వహిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రజలకు ఆరోగ్య ఇబ్బందులు ఉన్నందున ఈ రెండు మూడు నెలలకు ఒకసారి ఉచిత హెల్త్ క్యాంపు పెట్టిస్తానని అలాగే సౌకర్యం లేనందున ఉచితంగా ఒకరికి ఆటో కోని ఇస్తానని దాంతో ప్రజలకు రవాణా సౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి టూట్ పేస్ట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజాభివృద్ధి విషయంలో రాజు పడకుండా ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని సమస్య పరిష్కారం కోసం నేను గెలిచిన వెంటనే పరిష్కారం చేస్తానని మంద రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# జాతర్ల గ్రామపంచాయతీలో మెస్రం మాధవ్‌కు వెల్లువెత్తుతున్న మద్దతు

### కత్తెర గుర్తుకే ఈసారి గ్రామ ప్రజల ఓటు భారీ మెజారిటీతో గెలుపు దిశగా సర్పంచ్ అభ్యర్థి అడుగులు.

**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రానికి సమీపంలోని జాతర్ల గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మెస్రం మాధవ్ కి గ్రామ ప్రజల నుంచి విస్తృతమైన మద్దతు లభిస్తోంది. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మాధవ్ ప్రచారానికి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ఇంటింటి ప్రచార కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలోని ప్రతి వాడ, ప్రతి గూడ ను సందర్శిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మెస్రం మాధవ్, తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై స్పష్టమైన హామీలు ఇస్తున్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొంటున్నారు. ఇప్పటికే గతంలో గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఈసారి కూడా మాధవ్ కే అవకాశం ఇవ్వాలని పలువురు గ్రామ పెద్దలు, యువత, మహిళలు బహిరంగంగా మద్దతు ప్రకటిస్తున్నారు. ముఖ్యంగా యువత నుంచి విశేష స్పందన లభిస్తుండగా, మహిళా ఓటర్లు కూడా కత్తెర గుర్తుకు మద్దతుగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా మెస్రం మాధవ్ మాట్లాడుతూ, జాతర్ల గ్రామ అభివృద్ధి కోసం నా జీవితాన్ని అంకితం చేస్తాను. ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తాను. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. ఈసారి కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరుతున్నాను అని అన్నారు. ప్రస్తుతం జాతర్ల గ్రామపంచాయతీలో ఎన్నికల వాతావరణం ఉత్కంఠభరితంగా మారగా, మెస్రం మాధవ్ గెలుపు దిశగా దూసుకుపోతున్నారని గ్రామంలో చర్చ సాగుతోంది. ప్రజల విశ్వాసం, మద్దతుతో ఈసారి కత్తెర గుర్తు విజయం





ఖాయమని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# గిర్నూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తు అభ్యర్థి మెస్రం యశోద బాయికి భారీ ప్రజాదరణ

### బలన్‌పూర్, కొత్తపల్లి, ప్రాంతాల నుంచి వెల్లువలా మద్దతు గెలుపు దిశగా అడుగులు.

**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలు రోజురోజుకు ఉత్కంఠభరితంగా, హోరాహోరీగా మారుతున్నాయి. ఈ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుతో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి మెస్రం యశోద బాయి ప్రచారం గ్రామమంతా జోరుగా సాగుతూ, ప్రజల నుంచి అపూర్వ స్పందనను అందుకుంటోంది. ముఖ్యంగా బలన్‌పూర్, కొత్తపల్లి గ్రామాలతో ప్రాంత ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో మెస్రం యశోద బాయి గెలుపు దిశగా దూసుకుపోతున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా మెస్రం యశోద బాయి ఆయా గ్రామాల్లో గడప గడపకు వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గిర్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏళ్లుగా తాగునీటి సమస్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందని, తాను సర్పంచ్‌గా ఎన్నికైన వెంటనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. అలాగే అంతర్గత రహదారుల దుస్థితిని మార్చేందుకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికతో పనులు చేపడతానని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తానని మెస్రం యశోద బాయి స్పష్టం చేశారు. ప్రతి వాడలో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతానని చెప్పారు. అలాగే





గ్రామంలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి, ప్రాథమిక ఆరోగ్య సేవల మెరుగుదల కోసం సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తానని తెలిపారు. బలన్‌పూర్ గ్రామంలో నిర్వహించిన ప్రచార సభలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మెస్రం యశోద బాయికి మద్దతుగా నినాదాలు చేశారు. యువతతో మాట్లాడుతూ, వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ శిక్షణా కార్యక్రమాలు, ఉపాధి పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తానని హామీ ఇచ్చారు. మహిళల కోసం స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి, ఆర్థిక స్వావలంబన దిశగా అన్ని విధాలా తోడ్పాటు అందిస్తానని పేర్కొన్నారు. కొత్తపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి అనేది ఒక్కరి వల్ల కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని అన్నారు. తాను గెలిచిన వెంటనే గ్రామపంచాయతీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కార మార్గాలు చూపుతానని భరోసా ఇచ్చారు. ప్రాంతంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో కూడా ప్రజలు ఉత్సాహంగా పాల్గొని బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ, ఇప్పటివరకు తమ గ్రామాల్లో సరైన అభివృద్ధి జరగలేదని, ఈసారి నిజమైన మార్పు కావాలనే ఉద్దేశంతో మెస్రం యశోద బాయికి మద్దతు తెలుపుతున్నామని చెప్పారు. ముఖ్యంగా రైతుల సమస్యలు, సాగునీటి సౌకర్యాలు, పంటలకు గిట్టుబాటు ధర, మహిళల సంక్షేమం, యువత భవిష్యత్తు వంటి అంశాలపై ఆమె ఇచ్చిన స్పష్టమైన హామీలు తమకు నమ్మకం కలిగించాయని పేర్కొన్నారు. ప్రచార కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని మెస్రం యశోద బాయికి బలంగా నిలిచారు. గ్రామమంతా బ్యాట్ గుర్తుతో జెండాలు, ఫ్లెక్సీలు, నినాదాలతో ఎన్నికల వాతావరణం ఉత్సాహంగా మారింది. ప్రజల నుంచి లభిస్తున్న విస్తృత ఆదరణను బట్టి గిర్నూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తు సర్పంచ్ అభ్యర్థి మెస్రం యశోద బాయి విజయం ఖాయమనే అభిప్రాయం గ్రామవ్యాప్తంగా వ్యక్తమవుతోంది. మొత్తంగా బలన్‌పూర్, కొత్తపల్లి, ప్రాంతాల ప్రజల సంపూర్ణ మద్దతుతో గిర్నూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో మెస్రం యశోద బాయి ప్రచారం జోరుగా సాగుతూ, గెలుపు దిశగా వేగంగా ముందుకు సాగుతోందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

# బజార్ హత్నూర్ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను సర్పంచ్ అభ్యర్థి సిడం వికాస్

**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని బజార్ హత్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ పదవికి లేడి పర్సు గుర్తుతో పోటీ చేస్తున్న అభ్యర్థి సిడం వికాస్ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. గ్రామంలోని ప్రతి వాడ, వాడాలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలను కలుస్తున్న ఆయనకు మంచి స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా సిడం వికాస్ మాట్లాడుతూ, మా గ్రామ అభివృద్ధి దిశగా బలమైన అడుగులు వేయాలనే లక్ష్యంతోనే నేను ఎన్నికల బరిలో నిలిచాను. ప్రతి వాడ, వాడాలో ఉన్న సమస్యలు నాకు కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తున్నాయి. త్రాగునీటి కొరత, రహదారుల సమస్య, పారిశుధ్య లోపాలు, వీధి దీపాల కొరత వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తాను అని అన్నారు. సర్పంచ్‌గా ఎన్నికైతే గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అధికారులతో సమన్వయం చేస్తానని, మహిళలు, వృద్ధులు, పేదల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడతానని తెలిపారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా పనిచేస్తానని, ప్రజల




సమస్యలపై నిరంతరం పోరాడతానని సిడం వికాస్ స్పష్టం చేశారు. ఆయన ప్రచార కార్యక్రమాలకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు తెలుపుతున్నారు. ఈ ఎన్నికల్లో లేడి పర్సు గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్‌గా గెలిపించాలని సిడం వికాస్ గ్రామ ప్రజలను కోరారు. బజార్ హత్నూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజల ఆశీర్వాదం అవసరమని ఆయన తెలిపారు.



# బంజేరుపల్లి ప్రజలను సర్పంచ్ అభ్యర్థి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని వేడుకుంటున్న బాణాల సబిత, నందారెడ్డి

**అక్షర విజేత, కోహెడ ప్రతినిధి :** బంజేరుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి బాణాల సబిత, నందా రెడ్డి ప్రజల నుంచి విశేష స్పందన: బంజేరుపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న బాణాల సబిత, నందా రెడ్డి గ్రామ ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని బాణాల సబిత, నందారెడ్డి గ్రామస్తులతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ. గ్రామంలో పలు అభివృద్ధి పనుల చేస్తానని చెరువు సుందరీ కరణ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇండ్ల నిర్మాణాలు, గ్రామ పరిసర శుభ్రత, తాగునీటి సమస్య, విధి దీపాల ఏర్పాటు మరియు చెరువు సుందరీకరణ, వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించడం నా మొదటి కర్తవ్యంగా భావిస్తున్నాను. గ్రామ అభివృద్ధి కోసం నా ఆత్మసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. అని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో పలువురు పెద్దలు, మహిళలు, యువత ప్రచారంలో పాల్గొని మద్దతు వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు, అభివృద్ధి పట్ల తనకున్న నిజమైన కట్టుబాటు, సేవాభావం వల్ల..బాణాల సబిత, నందా రెడ్డి గెలుపు అవకాశాలు ఉన్నాయని అభిప్రాయ పడుతున్నారు. బాణాల సబిత, నందా రెడ్డి ప్రచార బృందం తెలిపిన వివరాల ప్రకారం, బంజేరుపల్లి గ్రామంలో పలు వాడల్లో ప్రజల తో ప్రచారం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రజల ముందు పెడతా అని, సర్పంచ్ అభ్యర్థి బాణాల సబిత, నందా రెడ్డి అన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి సహకారం కోరారు. గ్రామంలోని మహిళా సంఘాలు, యువజన సంఘాల నుంచి కూడా సర్పంచ్ అభ్యర్థికి సహకారం లభిస్తున్నట్లు ప్రచార బృందం తెలిపింది. గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనపై కేంద్రీకరించిన ప్రచారంతో ముందుకు పోతున్న బాణాల సబిత, నందా రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు సాధించగలరని ఆయన అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించగలరని బంజేరుపల్లి గ్రామస్తులను వేడుకుంటున్నారు.




# కోటగుళ్ళు గోమాతలకు దాన బస్తాల వితరణ



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు బోనాల ఉమాదేవి రాజమౌళి దంపతుల కుమారుడు ప్రబోధన్ అనులేఖ నూతన దంపతులు సోమవారం గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# చందు నాయక్ తాండలో సర్పంచ్ అభ్యర్థి శేక్ రజాక్ ప్రచారానికి విస్తృత ప్రజాదరణ



**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల పరిధిలోని చందు నాయక్ తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి ఫుట్‌బాల్ గుర్తుతో పోటీ చేస్తున్న అభ్యర్థి శేక్ రజాక్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. గ్రామంలోని ప్రతి వాడ, వాడాలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కలుస్తున్న ఆయనకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా శేక్ రజాక్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, తాను సర్పంచ్‌గా ఎన్నికైతే తాండలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా త్రాగునీటి సమస్య, అంతర్గత రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, పేదల సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం తన అజెండా అని స్పష్టం చేశారు. గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తానని, మహిళల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శక పాలన అందిస్తానని చెప్పారు. శేక్ రజాక్ నిర్వహిస్తున్న ప్రచార సభలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవుతుండగా, ఆయనకు తమ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నారు. గ్రామాభివృద్ధిపై స్పష్టమైన దృక్పథం, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయనపై నమ్మకం పెరుగుతోందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ ఎన్నికల్లో ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని శేక్ రజాక్ ఓటర్లను కోరారు. చందు నాయక్ తాండ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజల ఆశీర్వాదం అవసరమని తెలిపారు.




# పెద్దాపూర్ లో లింగండుగుపల్లి గ్రామంలో సన్నాహక సమావేశంలో పాల్గొన్న చల్లా..

### గులాబి జెండా ఎగరాలి..చల్లా ధర్మారెడ్డి..





**అక్షర విజేత: హన్మకొండ/ఆత్మకూరు :** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆత్మకూరు మండలం లింగమడుగుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వేముల నవీన్ గెలుపుకోసం ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,అభిమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వేల్పుల సురేష్ గెలుపుకోసం గ్రామంలో నేడు ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పార్టీ బలపరిచిన అభ్యర్థి వేల్పుల సురేష్ గెలుపుకోసం ప్రతీకార్యకర్త కృషిచేసి గ్రామంలో గులాబీ జెండా ఎగరవేయాలని మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: బొంగునూరి కిషోర్ రెడ్డి

**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ డబల్ బెడురూమ్ సముదాయంలో మొదటి బ్లాక్ లబ్ధిదారులు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి, ఉమ్మడి ఖుత్బుల్లాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాల కోసం పచ్చదనాన్ని కాపాడుతూ మరింతగా పెంపొందించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దొంతి మహేష్ ముదిరాజ్, సాదు యాదవ్,మహిళలు తదితరులు పాల్గొన్నారు



## సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు ధన్యవాదాలు

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తా

కొటాలగూడ సర్పంచ్ బచ్చం గారి శ్వేత వేమారెడ్డి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్న కొటాలగూడ గ్రామ ప్రజలకు ధన్యవాదాలు అని కొటాలగూడ గ్రామ సర్పంచ్ బచ్చం గారి శ్వేత వేమారెడ్డి అన్నారు. కొటాలగూడ గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైన వెంటనే స్పందించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలో గల కొటాలగూడ గ్రామ సర్పంచ్ బచ్చం గారి శ్వేత వేమారెడ్డి మీడియా తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు అందరితో సమన్వయం చేసుకుంటూ వెళ్తానని ఆమె అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు చెప్పిన విధంగా గ్రామంలో అండర్ డ్రైనేజీ, ఓపెన్ డ్రైనేజీ నిర్మాణాలు చేస్తానని చెప్పారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు రేషన్ కార్డులు అర్హులైన పేదలకు ఇప్పిస్తానని స్పష్టం చేశారు. పొలాలకు పెళ్లెందుకు ఫార్మేషన్ రోడ్లను వేయిస్తామని, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కొటాలగూడ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన బచ్చన్ గారి శ్వేత వేమారెడ్డికీ గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వీరవెంకటురెడ్డికి -గిన్నిస్ రికార్డు

గిన్నిస్ మరియు వండర్ రికార్డు దక్కించు కొన్న ఖమ్మం నివాసి

వీర వెంకట రెడ్డి.





**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం పట్టణానికి చెందిన, పాండు రంగాపురం నివాసి, కవి, రచయిత, మందపాటి వీర వెంకటరెడ్డి సాహిత్యంలో, 600పైగా అవార్డులు సాధించి, గిన్నిస్ రికార్డు మరియు వండర్ బుకిరికార్డు 4 (లండన్)ను సొంతం చేసుకొన్నారు. వెంకటరెడ్డి. జన్మస్థలం సత్తుపల్లి మండలం, సదాశివునిపాలెంగ్రామము. వెంకటరెడ్డికి చిన్నతనం నుండి, పాటలు రాయడం, పైఆసక్తి, రచనలు చేయడం ఆయనకు ఇష్టం. ఆయన రచనలకు, ప్రైజ్ మనీ బహుమతులు కూడా వచ్చాయి. ఆరోగ్యశాఖలో, ఏజెన్సీలో దమ్మపేట, పాల్వంచ మండలాలలో, హెల్త్ విజిటరీగా, 18 సంఎలుపైగా, సుధీర్ఘ సేవలు అందించి, ప్రస్తుతము అశ్విని ఇనిస్ట్యూట్లో (ఖమ్మం )లెక్చరర్ గా పని చేస్తున్నారు సందర్భాన్ని బట్టి, కవితలు చెప్పే ఆయన రికార్డు స్థాయిలో, 600 అవార్డులు సొంతం చేసుకొన్నాడు. పలు, పుస్తకాలు ముద్రించారు . అత్యధిక అవార్డులు - సొంతం చేసుకొన్నందుకు, మద్రాసు తెలుగు ప్రొఫెసర్ అగిన్నిస్- కో ఆర్డినేటర్, సంపత్ కుమార్ మరియు, తెలుగుబాషాసంఘ అధ్యక్షుడు హరికృష్ణ వారి చేతుల మీదుగా, మెమంటో, జ్ఞాపిక, రివార్డును అందుకొన్నారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ తనను ఖమ్మం మరియు సత్తుపల్లి పట్టణ ప్రాంత పెద్దలు ఎంతో ప్రోత్సహించారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. వండర్ బుక్ రికార్డు మరియు గిన్నిస్ రికార్డు సాధించినందుకు అశ్విని కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఇనిస్టిట్యూట్ అధినేత డైరెక్టర్ చలపతిరావు మరియు హెల్త్ ఫైదు హాస్పిటల్ డాక్టర్ హరికృష్ణ వెంకటరెడ్డిని అభినందించారు.

## వందనం కాంగ్రెస్ పార్టీలో బహిష్కరణల కలకలం



**అక్షర విజేత ఖమ్మం:-** సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించిన పలువురు వ్యక్తులను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.వందనం గ్రామ కాంగ్రెస్ శాఖ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు పాశం సంజీవ రెడ్డి ఈ బహిష్కరణ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించారు.వందనం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థికి అనుకూలంగా ప్రచారం నిర్వహించిన కారణంగా పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిని తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు తెలిపారు.ఈ రోజు నుంచే బహిష్కరణకు గురైన వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని వారిని బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారిగా గుర్తిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు.పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని కాంగ్రెస్ పార్టీ ఈ సందర్భంగా గట్టి హెచ్చరిక జారీ చేసింది.బహిష్కరణకు గురైనవారు మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు పాషా కోరిపెల్లి పున్నయ్య షేక్ మొయిన్ ఉన్నారు.

## చందు నాయక్ తాండ లో సర్పంచ్ అభ్యర్థి రాథోడ్ కిషోర్ సింగ్ ప్రచారానికి విస్తృత ప్రజాదరణ



**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల పరిధిలోని చందు నాయక్ తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న రాథోడ్ కిషోర్ సింగ్ ప్రచారం ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. గ్రామంలోని ప్రతి వాడలో ఇంటింటికీ తిరిగి ప్రజల మద్దతు కోరుతున్న కిషోర్, ప్రజల నుండి విశేష ఆదరణను అందుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా మాట్లాడిన రాథోడ్ కిషోర్ సింగ్ మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ సదుపాయాల మెరుగుదల, తాగునీటి సమస్య పరిష్కారం, పక్కా ఇండ్ల నిర్మాణానికి సహాయం, పరిసర శుభ్రత, విధి దీపాల ఏర్పాటు వంటి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రాథమికంగా పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. అభివృద్ధి నా లక్ష్యం, సేవ నా ధర్మం అని కిషోర్ గ్రామ ప్రజల ముందు హామీ ఇచ్చారు. గ్రామంలోని పెద్దలు, యువత, మహిళలు, వివిధ సంఘాలు ప్రచారంలో పాల్గొంటూ కిషోర్ అభ్యర్థిత్వానికి తమ మద్దతు ప్రకటించారు. అనేక వాడల్లో నిర్వహించిన సమావేశాల్లో మాట్లాడిన గ్రామ పెద్దలు చందు నాయక్ తాండ గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే మాట నిలబెట్టుకునే, సేవచేసే నాయకుడు అవసరం. ఆ బాధ్యతను నెరవేర్చగల వ్యక్తి కిషోర్ అని అభిప్రాయపడ్డారు. రాథోడ్ కిషోర్ సింగ్ బృందం పేద కుటుంబాల సంక్షేమం, మహిళల భద్రత, యువతకు ఉపాధి అవకాశాలు, పబ్లిక్ ఫెసిలిటీస్ అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి గ్రామంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని కిషోర్ స్పష్టం చేశారు. గ్రామ ప్రజలలో పెరుగుతున్న మద్దతుని పరిశీలిస్తే, చందు నాయక్ తాండ గ్రామంలో రాథోడ్ కిషోర్ భారీ మెజారిటీతో గెలుపు సాధించే అవకాశం ఉన్నదని ఆయన అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ప్రచారం వేగంగా సాగుతున్న కొద్దీ గ్రామంలో ఎన్నికల వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారుతోంది.




## గొట్లమిట్ట ప్రజలను సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని

వేడుకుంటున్న చింతలపల్లి విజయ, రాజారెడ్డి

**అక్షర విజేత, కోహెడ ప్రతినిధి:** గొట్లమిట్ట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి చింతలపల్లి విజయ, రాజారెడ్డి ప్రజల నుంచి విశేష స్పందన: గొట్లమిట్ట గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న చింతలపల్లి విజయ, రాజారెడ్డి గ్రామ ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని చింతలపల్లి విజయ, రాజారెడ్డి గ్రామస్తులతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ. గ్రామంలో పలు అభివృద్ధి పనుల చేస్తానని చెరువు సుందరీ కరణ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇండ్ల నిర్మాణాలు, గ్రామ పరిసర శుభ్రత, తాగునీటి సమస్య, విధి దీపాల ఏర్పాటు మరియు చెరువు సుందరీకరణ, వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించడం నా మొదటి కర్తవ్యంగా భావిస్తున్నాను. గ్రామ అభివృద్ధి కోసం నా ఆత్మసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. అని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో పలువురు పెద్దలు, మహిళలు, యువత ప్రచారంలో పాల్గొని మద్దతు వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు, అభివృద్ధి పట్ల తనకున్న నిజమైన కట్టుబాటు, సేవాభావం వల్ల..చింతలపల్లి విజయ, రాజారెడ్డి కు, గెలుపు అవకాశాలు ఉన్నాయని అభిప్రాయ పడుతున్నారు. చింతలపల్లి విజయ, రాజారెడ్డి ప్రచార బృందం తెలిపిన వివరాల ప్రకారం, గొట్లమిట్ట గ్రామంలో పలు వాడల్లో ప్రజల తో ప్రచారం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రజల ముందు పెడతా అని, సర్పంచ్ అభ్యర్థి చింతలపల్లి విజయ, రాజారెడ్డి అన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి సహకారం కోరారు. గ్రామంలోని మహిళా సంఘాలు, యువజన సంఘాల నుంచి కూడా సర్పంచ్ అభ్యర్థికి సహకారం లభిస్తున్నట్లు ప్రచార బృందం తెలిపింది. గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనపై కేంద్రీకరించిన ప్రచారంతో ముందుకు పోతున్న చింతలపల్లి విజయ, రాజారెడ్డి భారీ మెజారిటీతో గెలుపు సాధించగలరని ఆయన అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి చింతలపల్లి విజయ, రాజారెడ్డి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించగలరని గొట్లమిట్ట గ్రామస్తులను వేడుకుంటున్నారు.




## దాచారంగ్రామంలో స్వతంత్ర అభ్యర్థి హామీలు

విద్య వైద్యం ప్రతి ఒక్కరికి అందించడమే నా ముఖ్య లక్ష్యం

గ్రామ నలువైపులగా ఉన్న గ్రామాలకు సంబంధించిన రోడ్లను విస్తరించి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ

గ్రామంలో కమ్యూనిటీ హాల్ లను నిర్మించి అందరికీ అందుబాటులో సేవలు అందిస్తాను

గ్రామస్తుల కు సంబంధించిన అన్ని విషయాలను గ్రామపంచాయతీ వద్దనే మాట్లాడుతూ పరిష్కారం చూపుతాను

రైతులకు గ్రామంలో పశువుల దవఖాన ఏర్పాటు చేస్తాను





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి అక్షర విజేత :-** రైతులకు గ్రామంలో పశువుల దవఖాన ఏర్పాటుకు కృషి చేస్తానని దాచారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిని చిల్లర లింగమ్మ వీరయ్య తెలిపారు. తన కత్తెర గుర్తుకు ఓటు వేయాలని సోమవారం గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని దాచారం లో ప్రచారం సందర్భంగా మాట్లాడుతూ, గ్రామస్తుల కు సంబంధించిన అన్ని విషయాలను గ్రామపంచాయతీ వద్దనే మాట్లాడుతూ పరిష్కారం చూపుతాను అన్నారు.గ్రామ నలువైపులగా ఉన్న గ్రామాలకు సంబంధించిన రోడ్లను విస్తరించి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతే కాకుండా అర్ధాంతరంగా నిలిచిపోయిన సిసి రోడ్లు, మురికి కాలువలు, ఇతర అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేసి కాలువ పనులను పూర్తి చేయిస్తానని అనునిత్యం ప్రజలకు అందుబాటులో గ్రామంలో ఉంటూ సేవ చేస్తానని తమను ప్రజా ప్రతినిధిగా కాకుండా మీ ఆత్మీయ బంధువుగా చూడాలని విజ్ఞప్తి చేశారు. విద్య వైద్య సదుపాయాలు మెరుగుపరచడంతో పాటు గ్రామంలో కమ్యూనిటీ హాల్ లను నిర్మించి అందరికీ అందుబాటులో సేవలు అందిస్తానన్నారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం గ్రామపంచాయతీ వద్ద మాట్లాడారు. మహిళలు వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్ధ సుధాకర్ రెడ్డిపై అధిష్టానం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడు

కాంగ్రెస్ హై కమాండ్ కు ఫిర్యాదు చేస్తా

వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మండల పరిధిలో గల 21 గ్రామ పంచాయతీలలో 19 జపిలను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకున్నదని వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి ప్రజలు పట్టం కడతారనే దానికి ఈ గెలుపే నిదర్శనమని ఆయన కొనియాడారు. 2025 డిసెంబర్ 14 ఆదివారం జరిగిన రెండవ విడత స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 19 జిపిలను కైవసం చేసుకున్నారన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చేసిన అభివృద్ధి వల్లనే విజయం సాధ్యమయ్యిందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలు మంచి ఫలితాలకు దోహదపడ్డాయని ఆయన గుర్తు చేశారు. వికారాబాద్ మండలంలోని మదన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మా అమ్మ బిల్లపాటి విజయలక్ష్మి ప్రత్యర్థి పై 198 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి మా అమ్మ బిల్లపాటి విజయలక్ష్మిని ఓడించడానికి ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేశాడని ఆయన మీడియా సాక్షిగా చెప్పారు. బిజెపి అభ్యర్థికి మద్దతు తెలుపుతూ అర్ధ సుధాకర్ రెడ్డి డబ్బులు ఇచ్చి ప్రచారం చేయించాడని ఆయన ధ్వజమెత్తారు. అర్ధ సుధాకరరెడ్డి వ్యవహారం శాసన సభాపతి దృష్టికి తీసుకెళ్ళానని ఆయన తెలిపారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి వ్యవహరించిన తీరు గురించి కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు.

## సర్పంచ్ గా ఎన్నుకున్న పీరంపల్లి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు

గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటా

ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తా

గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తా


స్పీకర్ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

పీరంపల్లి గ్రామ సర్పంచ్ బావన్నోళ్ళ గురువారెడ్డి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పీరంపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్న ప్రజలకు ధన్యవాదాలు అని పీరంపల్లి గ్రామ సర్పంచ్ బావన్నోళ్ళ గురువారెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోగల పీరంపల్లి గ్రామ సర్పంచ్ బావన్నోళ్ళ గురువారెడ్డి మీడియాతో మాట్లాడుతూ, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచిగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని అన్నారు. గ్రామ ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు.గ్రామ ప్రజలకు ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిన ప్రకారం ఎన్కేపల్లి నుండి పీరంపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం. బుగ్గ రామన్న గుడి ముందర నుండి స్మశాన వాటిక వరకు సిసి రోడ్డు నిర్మాణం. బుగ్గ రామన్న గుడి నుండి సిద్దులూరు వరకు రోడ్డు నిర్మాణం. స్కూలు దగ్గర నుండి కొట్టాలగూడ వరకు రోడ్డు నిర్మాణం, ఎన్కేపల్లి రోడ్డు నుండి పీర్లగుట్ట ముందు నుండి పెద్దలంక వరకు రోడ్డు నిర్మాణం, ఆలూరు కంత రోడ్డు, పుల్ల మాన్ కొంత రోడ్డు పరమేశ్వర గుడి ముందు నుండి ఎన్కేపల్లి వరకు రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తానని అన్నారు.స్కూల్ బిల్డింగ్ పునర్నిర్మాణం మౌలిక వసతులు విద్యార్థుల భవిష్యత్ ప్రణాళిక, లైబ్రరీ నిర్మాణం కమ్యూనిటీ హాల్ యువజన సంఘాలకు ప్రోత్సాహం ఉపాధి కల్పన. హనుమాన్ మందిరం నకు గ్రానైట్స్ గ్రిల్స్, పోచమ్మ గుడి నిర్మాణం పూర్తి చేస్తానని అన్నారు.స్మశాన వాటికను వాహనంతో సహా స్మృతి వనంగా నిర్మాణం, శాంతి భద్రతలు ఉత్సవ కమిటీలు గ్రామ కమిటీలు వేసి సమస్యలకు పరిష్కారాలకు కృషి చయడం,గ్రామపంచాయతీ బిల్డింగ్ నిర్మాణం. పులుసు మామిడి గేటు నుండి స్కూల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం గ్రామానికి బస్సు సౌకర్యం వంటి పనులు పూర్తి చేస్తానని ఆయన అన్నారు.



# గ్రామ అభివృద్ధికి పట్టం కట్టండి



గెలిచిన సర్పంచుల తో,రాంరెడ్డి గోపాల్ రెడ్డి,మల్లి బాబు యాదవ్





**అక్షర విజేత కామేపల్లి:-** ప్రజలు నమ్మకంతో విశ్వాసంతో గెలిపించిన సర్పంచులు గతం కంటే మెరుగ్గా గ్రామాలను అభివృద్ధి చేయాలని, దాని కొరకు పూర్తిగా నిధులు సమీకరించడానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దలు, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్ సహకారంతో నేను, నాతో పాటు ఇంకా నాయకులు పూర్తిగా సహకరించగలరని, జిల్లా కాంగ్రెస్ నాయకులు కామేపల్లి మాజీ జెడ్పిటిసి మల్లి బాబు యాదవ్ హామీ ఇచ్చారు. రెండో విడత పోలింగ్ దశలో కొమ్మినేపల్లి, రిక్కి తండా గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో విజయభేరి మ్రోగించిన క్రమంలో రిక్కి తండా ఉపసర్పంచ్ కు పోటీ పెరగడం వలన సోమవారం నాడు మల్లి బాబు యాదవ్ సమక్షంలో పరిమి శెట్టి సాంబయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ కొమ్మినేపల్లి, రిక్కి తండా గ్రామ పంచాయతీల సర్పంచ్ ధరావత్ అనురాధ, గుగులోతు రమాదేవి, మరియు ఉప సర్పంచ్ లు మేకల మల్లికార్జునరావు, పరిమిశెట్టి సాంబయ్యలను, వార్డు మెంబర్ల కు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ అంటే గ్రామానికి మొదటి పౌరుడు మాత్రమే కాకుండా గ్రామానికి సంబంధించి అభివృద్ధితోపాటు సంక్షేమ కార్యక్రమాలను చూసుకోవాల్సిన బాధ్యత ఉందని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రాజకీయాలు వర్గాలకతీతంగా అందరినీ కలుపుకొని పోవాలని, వర్గాలు కేవలం ఎన్నికలకు ముందు మాత్రమే ఉండాలని మల్లి బాబు యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, గుగులోతు రవి మద్దినేని రమేష్ బాబు,తోటకూరి భద్రయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, దిండిగల శబరి నాథ్, షేక్ రబ్బానీ పాషా, ధరావత్ లాలు జన్నారపు లింగయ్య అంబడిపూడి అప్పయ్య, వార్డు మెంబర్లు భానోత్ బుజ్జి జాటోత్ కవిత, చిన్నబోయిన అరుణ ఉబ్బని నాగార్జున, పర్మిశెట్టి సాంబయ్య కురుసం రామ్మూర్తి, గుగులోతు కిషన్,గుగులోత్ మంగ్యా, మరియు గ్రామ పెద్దలు ఉబ్బని రాములు, ఉబ్బని భద్రయ్య చిన్నబోయిన కృష్ణ, కానబోయిన బిక్షం జాటోత్ రామ కురుసం రవి, లకావత్ రాములు బానోతు భీముడు, బానోత్ దేవ్ సింగ్ బానోత్ దానియా మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దు కు కేంద్రం బిల్లు ను వెంటనే ఉపసంహరించుకోవాలి





టి స్, మాజీ ఉపాధి హామీ మండలి డైరెక్టర్, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులుడిమాండ్ చేశారు.

**అక్షర విజేత ఖమ్మం:-** కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంది ఇందుకు సంబంధించిన బిల్లు ప్రతులను సోమవారం లోక్ సభలో సభ్యులకి ఇచ్చింది. ఈ మేరకు శాసన వర్గాలు వెల్లడించాయి గతంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా వందరోజుల పని దినాలను కల్పించి గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్నటువంటి మధ్యతరగతి కుటుంబాలను గుర్తించి బిలో పవర్టీ కలిగిన ఉపాధి కూలీలను గుర్తించి ఉపాధి పథకం యొక్క జాబ్ కార్డుని ఇచ్చి వారికి వందరోజుల పని దినాలను గత ప్రభుత్వం కల్పించారు దానిద్వారా మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో బాసటగా ఉపయోగపడేది ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మా ర్చి పూజ్యా బాపూ గ్రామీణ రోజుగార్ యోజనపూజనా గా మార్చింది పని దినాల సంఖ్యను 100 నుంచి 125 కి పెంచడం ద్వారా ఉపాధి కూలీలకు భారమవుతుందని దీన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వంవిరమించుకోవాలని వందరోజుల పని దినాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలిచ్చి రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఉపాధి కార్మికులకు రోజువారి వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేశారు గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దు చేస్తే ఉపాధి కూలీలను ఏకం చేసి సంఘటితంగా పోరాటాల ద్వారా వారికి న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని ఉపాధి హామీ మాజీ డైరెక్టర్ డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వ నాయకత్వంలో ఇప్పుడు జరుగుతున్న లోక్ సభ సమావేశంలో నిర్ణయం తీసుకొని పేద మధ్యతరగతి ప్రజలకు జాబ్ కార్డులు అత్యధికంగా ఇవ్వాలని వారి కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి





ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23.02 ఎకరాల భూమిని తక్షణం అప్పగించాలి.

నిర్లక్ష్యం కొనసాగితే ఖమ్మం నుంచే రాష్ట్రవ్యాప్త పోరాటం.

సమస్యల సాధన కోసం ఐక్య ఉద్యమ కార్యాచరణకు సిద్ధం.

టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య

టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా టి. సంతోష్ చక్రవర్తి ఎన్నిక.






**అక్షర విజేత ఖమ్మం:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ప్రభుత్వంతో రాజ్యాంగ బద్ధంగాపోరాడుతామని, అందుకు జర్నలిస్టులంతా ఐక్య కార్యాచరణకు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ ఎప్పటికీ జర్నలిస్టుల పక్షానే నిలుస్తుందనీ, పాలకుల పక్షం కాదని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణే ధ్యేయంగా సమస్యలపై పోరాడుతుందని పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. జిల్లా అడ్హాక్ కమిటీ కన్వీనర్ టి. సంతోష్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా సంఘం బాధ్యులు, సభ్యులు సంఘ నియమ నిబంధనలకు లోబడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, స్థానిక జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వృత్తిలో నైపుణ్యత, పనిలో పట్టుదల, క్రమశిక్షణతో కర్తవ్యాలు నిర్వర్తించడం ద్వారా సంఘ ప్రతిష్టను మరింత పెంచాలని ఆయన కోరారు. సంఘాన్ని దెబ్బతీసేలా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తప్పులు చేసే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవ్వకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా, మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై కుటుంబ పోషణ భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను నిర్లక్ష్యం చేశాయని, అదే బాటలో ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా 'పాత్రికేయుల పోరు యాత్ర' చేపట్టక తప్పదని హెచ్చరించారు. టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి లేదా ఏ ఒక్క మీడియా సంస్థకు అనుబంధం కాదని, జర్నలిస్టులందరికీ చెందిన సంఘమని పునరుద్ఘాటించారు. భయపడకుండా ధైర్యంగా సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.రాజేందర్, పాల్వాయి జానయ్య తదితరులు ప్రసంగించారు. ఖమ్మం జిల్లా ఫెడరేషన్ నాయకులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్, లీగల్ అడ్వయిజర్ పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

ఖమ్మంలో జరిగిన తృతీయ మహాసభలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా టి. సంతోష్ చక్రవర్తి, కార్యదర్శిగా నానబాల రామకృష్ణ, కోశాధికారిగా అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులుగా అంతోటి శ్రీనివాస్, మందడపు మనోహర్, వేల్పుల నాగేశ్వర రావు, సంయుక్త కార్యదర్శులుగా కొదుమూరి భద్రయ్య, కుంభం రవి కుమార్ లు ఎన్నికయ్యారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులుగా అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కందబోయిన నాగకృష్ణ, వేములకొండ రమేష్, మల్లెల శిల్ప, నైని స్వాతి తదితరులు ఎన్నికయ్యారు. తెలంగాణ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీబీజేఏ) జిల్లా అధ్యక్షుడిగా వందనపు సామ్రాట్ గుప్తా ఎన్నికయ్యారు.

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ తీర్మానాలు**

తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న పరిహారం మాదిరిగానే, మృతి చెందిన జర్నలిస్టులకు కూడా రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి తక్షణమే అమలు చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు సాధారణ ప్రైవేట్ పాఠశాలల నుంచి ఇంటర్నేషనల్ పాఠశాలల వరకు ఉచిత విద్యా సదుపాయం కల్పించాలని కోరుతూ, మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. మూతపడిన ఇండిపెండెంట్ జర్నలిస్టుల సైట్‌ను వెంటనే తెరిపించి, గతంలో అర్హత పొందిన లిస్టులో ఉన్న జర్నలిస్టులందరికీ బేషరతుగా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, భౌతిక భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేసింది. అలాగే రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని, అపరిష్కృతంగా ఉన్న ఇండ్లస్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించి ప్రభుత్వంతో సత్వర చర్చలు చేపట్టాలని, జర్నలిస్టులకు న్యాయ రక్షణ సెల్ ఏర్పాటు చేయాలని, అన్ని కమిటీలలో మహిళా జర్నలిస్టులకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు విధి నిర్వహణలో ఉన్న మహిళా జర్నలిస్టులు రాత్రి వేళ ఇంటికి చేరుకునే సమయంలో రవాణా భద్రతను ప్రభుత్వం తప్పనిసరిగా కల్పించాలని ఈ మహాసభ గట్టిగా డిమాండ్ చేసింది.

# బట్టి ఇలాకా లో కాంగ్రెస్ గుండాల అరాచకం





బిఆర్ఎస్ వార్డు మెంబర్ ఇంటి పై దాడి

**అక్షర విజేత ముదిగొండ:** మధిర నియోజకవర్గం, ముదిగొండ మండలం వనం వారికి కిష్టాపురం గ్రామం లోబి ఆర్ ఎస్ వార్డ్ మెంబెర్ ఇంటి పై దాడి. బీఆర్ఎస్ వార్డ్ మెంబెర్ కాసి మల్ల సాహిత్ ( పండు) ఇంటిపై దాడి రాళ్లతో నాటు బాంబులు తో కాంగ్రెస్ కార్యకర్తలు దాడి కాంగ్రెస్ కార్యకర్తలు నిన్న గెలిచిన బీఆర్ఎస్ వార్డ్ మెంబర్ ఇంటిపై కాంగ్రెస్ కార్యకర్తలు నాటు బాంబులు, రాళ్లతో దాడి చేశారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు ఈ అరాచకాన్ని రాజకీయాలలో గుండాయిజం రౌడీయిజం సరియైన సంస్కృతి కాదని మండల బీఆర్ఎస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు ఈ ఘటనని తీవ్రంగా ఖండించారు.

# పసుపులేటి నాసరయ్యకు అభినందనలు:శెట్టి



**అక్షర విజేత ముదిగొండ:-** ముదిగొండ మండలం సువర్ణాపురం గ్రామంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన సర్పంచ్ ఎన్నికలలో పసుపులేటి నాసరయ్యకు పట్టం కట్టిన గ్రామ ప్రజలు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి వెళ్లి నూతన సర్పంచిగా గెలిచిన పసుపులేటి నాసరయ్యకు చిరు సత్కారము చేసి అభినందనలు తెలియచేసిన కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు శెట్టి రంగారావు, సముద్రాలు శ్రీనివాసరావు, నాంపల్లి శంకరయ్య మరియు నరసింహారావు తదితరులు. ఈ సందర్భంగా శెట్టి రంగారావు మాట్లాడుతూ సిపిఎమ్ సపోర్ట్ తో గ్రామ ప్రజలందరు అందరితో కలిసి మెలిసి వుండే పసుపులేటి నాసరయ్యకు మంచి మెజారిటీ ఇచ్చి గెలిపించడం అభినందనీయం అన్నారు. గ్రామాన్ని అంటి పెట్టుకొని పని చేస్తున్న పసుపులేటి దేవేందర్ తన అన్న విజయానికి అహర్నిశలు కష్టపడి మంచి ఫలితాన్ని అందిచాడని మంచి పరిపాలనతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరారు.

# నూతన సర్పంచులకు శుభాకాంక్షలు

ఏక్ మామిడి, యావపూర్ సర్పంచ్ లను సన్మానించిన నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అశోక్ ముదిరాజ్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని ఏక్ మామిడి గ్రామ సర్పంచ్ చిట్టెపు నర్మదా మల్లారెడ్డిని, యావపూర్ గ్రామం నూతన సర్పంచిగా ఎన్నికైన శివలీల లక్ష్మణ్ లను నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అశోక్ ముదిరాజ్ శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అశోక్ ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ, భవిష్యత్తులో అంచలంచలుగా ఎదగాలని, అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏక్ మామిడి యాదవ రెడ్డి, యావపూర్ గ్రామ నాయకులు సత్యనారాయణ, అశోక్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మర ప్రచారంలో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి



**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ముమ్మరంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి వెల్దుర్తి మండలం శేరిల్ల, వెల్దుర్తి, ఎల్కపల్లి, మానేపల్లి,ధర్మారం,అందుగులపల్లి,ఆరెగూడెం, హస్తాల్‌పూర్, యశ్వంతరావుపేట్ గ్రామాలతో పాటు మాసాయిపేట మండల కేంద్రంలో విస్తృతంగాపర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని స్థానిక సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చే పాలన, అవినీతిరహిత పరిపాలన, ప్రజలకు జవాబుదారీ పాలన అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. స్థానిక సంస్థల బలోపేతంతో పాటు ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకుంటామని భరోసాఇచ్చారు.గ్రామపంచాయతీల ద్వారా అభివృద్ధి పనులు వేగవంతం చేయాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించారు.

# ఆశీర్వదించండి సేవ చేస్తా బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఊటు పద్మ





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజవర్గం కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని రంగాల్లో మన గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి ఊటు పద్మ తన తనయుడు మహేందర్. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తారని ముఖ్యంగా ముచ్చర్ల గ్రామంలో విద్యా వైద్యానికి ఎక్కువ ప్రాముఖ్యతను ఇస్తానని అదేవిధంగా గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాల కోసం కృషి చేస్తానని ఇంటి ఇంటి ప్రచారంలో భాగంగా ప్రజలకి హామీ ఇచ్చారు.. అంతేకాకుండా నేను ఏది చెప్పను కానీ అభివృద్ధి చేసి చూపిస్తా అని మహేందర్ అన్నారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నానని మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు వేసి గెలిపించగలరని ప్రార్థిస్తున్నాను

# అభివృద్ధికి ఓటు భవిష్యత్తుకు బాట మాటిచ్చిన పనులన్నీ పూర్తిచేస్తా

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**అక్షరవిజేత, దేవరకొండ :** దేవరకొండ నియోజక వర్గంలోని గుడిపల్లి, ఘణపురం, వద్దిపట్ల , అజ్మాపూర్ గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రానున్న సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించి,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సమస్యలను పరిష్కరించే శక్తి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని ఆయన పేర్కొన్నారు అభ్యర్థులు గెలిస్తేనే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. రహదారులు, తాగునీరు, విద్య, వైద్య సదుపాయాల కల్పనతో పాటు సంక్షేమ పథకాలు ప్రజల గడపకు చేరుతాయి" అని ఆయన అన్నారు అభ్యర్థులకు ప్రజలంతా ఏకమై మద్దతు ఇవ్వాలని, భారీ మెజారిటీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని ఎమ్మెల్యే కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రేపాక ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా పొట్ల లింగం ఎన్నిక



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండలములోని రేపాక గ్రామములో సోమవారం ట్రాక్టర్ యూనియన్ ఎన్నికలు జరగగా ట్రాక్టర్ యూనియన్ నూతన అధ్యక్షుడు గా పొట్ల లింగం అనే వ్యక్తి నీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పొట్ల లింగం మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ అవకాశం ఇచ్చిన మీ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ మన ట్రాక్టర్ యూనియన్ లో ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చినా నేను ముందు ఉండి అధికారులతో కానీ ప్రజా ప్రతినిధులతో అయినా మన సమస్యలు తీర్చే విధంగా మీకు తోడుగా ఉంటూ ముందుకు సాగుతానని ట్రాక్టర్ యూనియన్ సభ్యులందరికీ తెలుపడం జరిగింది,ఈకార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుల తో పాటు కమిటీ సభ్యులు, ఉపాధ్యక్షులు గొర్ల యాదగిరి,కార్యదర్శి కొలుపుల లక్ష్మణ్,కోశాధికారి రోండ్ల రాజేందర్ రెడ్డీతో పాటు ట్రాక్టర్ యూనియన్ కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ల పునర్విభజనపై జోనల్ కమిషనర్‌కు వినతి : బండి రమేష్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మూసాపేటలోని జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కలిశారు. ఇటీవల జరిగిన డివిజన్ల డీలిమిటేషన్ ప్రక్రియలో తలెత్తిన కొన్ని ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. వార్డుల పునర్విభజనలో మార్పులు, చేర్పులు అవసరమని పార్టీ తరఫున వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, డివిజన్ల విభజన శాస్త్రీయబద్ధంగా, ప్రజా పాలనను దృష్టిలో పెట్టుకొని జరగాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా, వేగంగా అందే విధంగా పునర్విభజన ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, గోపిశెట్టి రాఘవేందర్, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, లక్ష్మయ్య, తూము సంతోష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఎం.డి. హుస్సేన్, డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, సతీష్ గౌడ్, కృష్ణతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అత్యవసర సేవలు మరియు గర్భిణీలు బాలింతలకు వరంగా 108,102 సేవలు



**అక్షర విజేత రాయికల్ (జగిత్యాల):** అత్యవసర సేవలకు గర్భిణీలకు, బాలింతలకు,మహిళలకు వరంగా మారిన 108,102 వైద్యవాహనా లు జిల్లావ్యాప్తంగా సేవలు అందిస్తున్నాయి. గర్భిణీలు ఇంటి నుండి ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చికిత్స అనంతరం వారిని గమ్యస్థానాలకు చేర్చడం ప్రధాన ఉద్దేశంతో ప్రభుత్వం అమ్మ ఒడి పథకాన్ని తీసుకొచ్చింది అలాగే 108 సేవలు రోడ్ సైడ్ యాక్సిడెంట్లు మరే ఇతరత్రా అన్ని రకాల ఎమర్జెన్సీ సేవలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసింది. ఈ వాహనాలు జిల్లాలోని మాతా శిశు ఆసుపత్రికి మరియు వివిధ రకాల కమ్యూనిటీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుసంధానంగా నిర్వహిస్తున్నారు 108,102 వాహనం ద్వారా అందించే సేవలు మహిళలు,పిల్లలు, పెద్దలు అపుడే పుట్టిన పిల్లలనుండి ప్రతి ఒక్కరికి అన్ని రకాలుగా ఉపయోగపడే విధంగా కేసు వచ్చిన వెంటనే 30 సెకండ్లలో వాహనము బయలుదేరుతుందని,అలాగే పది నిమిషాలలో ప్రమాద స్థలం కి చేరుకొని అక్కడ ఉండే సంఘటన బట్టి సేవలు అందిస్తుందని, ప్రజలు 108,102 సేవలు ఉపయోగించుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ భూమ నాగేందర్అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మేనేజర్ ఐలయ్య పాల్గొన్నారు

# వైభవోపేతంగా అయ్యప్ప స్వామి పడిపూజ వెల్లి విరిసిన భక్తి సామరస్యం











**అక్షర విజేత ఖమ్మం :** స్వామియే శరణమయ్యప్ప... స్వామి శరణం.. అయ్యప్ప శరణం.. అంటూ అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో చైతన్య నగర్ ప్రాంతమంతా భక్తి పారవశ్యంతో మారుమోగింది. ఖమ్మంలోని బైపాస్ రోడ్డులో ఉన్న చైతన్య నగర్ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయానికి హుండాయ్ షోరూం యాజమాన్యం పదునెట్టెంబడి పంచ లోహాలతో కేరళ శిల్పులతో తయారు చేయించిన సుమారు రూ. 8.50 లక్షల విలువ చేసే వెండి తొడుగును ఆలయం చైర్మన్ మేకల హనుమంతరావు సమక్షంలో ఆలయానికి అంకితమిచ్చారు. తొలి పడిపూజను గురు స్వామి దేవ భక్తుని కిషోర్ బాబు - విజయ దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వాముల భక్తి పాటలు, శరణు ఘోషల నడుమ ఆ ప్రాంతమంతా భక్తి సామరస్యంతో వెల్లి విరిసింది. అనంతరం ఆలయంలో గణపతి హోమం, గుడిసేవ, అభిషేకం, సాయంత్రం పుష్పాభిషేకం, కనకాభిషేకం చేశారు. మధ్యాహ్నం సుమారు 600 మంది స్వాములకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గురు స్వాములు అట్లూరి మధు, పుల్లం రాజు , సరిపుడి నాగేశ్వరరావు, ఆలస్యం నారాయణరావు, జంగా నవీన్, వేల్పుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు ఘనంగా సన్మానించిన,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోడీ శేఖర్ చేతుల మీదుగా సన్మానం అభినందనలు



**అక్షర విజేత షాద్ నగర్ :** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం గూడూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోడీ శేఖర్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇటీవల ఎన్నికైన ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం మరియు వార్డు సభ్యులు మీసాల సదానందం,మైలారం దయానంద్ యూత్ కాంగ్రెస్ నాయకులు మోడీ శేఖర్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు మోడీ శేఖర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ఉప సర్పంచ్ వార్డు సభ్యుల పాత్ర కీలకమని పేర్కొన్నారు ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు యువత భాగస్వామ్యంతో గ్రామ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు తమపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో,మీసాల ప్రభాకర్,మైలారం పద్మారావు,మోడీ లక్ష్మయ్య, మైలారం రవీందర్,మీసాల శ్రీను, మోడీ రాజ్ కుమార్, మోడీ ప్రవీణ్,కె దయాకర్, మోడీ ప్రశాంత్, అఖిల్, యూత్ కాంగ్రెస్ గ్రామ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

# బడ్జెట్‌లో రాయల్ కార్ ఎంజీ హెక్టర్ హీరో నిఖిల్




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** బడ్జెట్‌లో రాయల్ కార్‌గా ఎంజీ హెక్టర్ నిలుస్తుందని హీరో నిఖిల్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం బోయినిపల్లిలో ప్రారంభమైన షోరూమ్‌లో ఎంజీ హెక్టర్ కొత్త వర్షన్ కార్‌ను ఆయన మార్కెట్‌లోకి విడుదల చేశారు. కేవలం రూ. 11.99 లక్షల ప్రారంభ ధరతో ప్రపంచ స్థాయి ఫీచర్లతో ఈ వాహనం అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందని నిఖిల్ పేర్కొన్నారు. గతంలో వచ్చిన హెక్టర్ మోడల్‌తో పోలిస్తే సుమారు రూ. 2.6 లక్షలు తక్కువ ధరకు ఈ కొత్త వర్షన్ అందించడం మరో విశేషమని తెలిపారు. కార్లు అంటే తనకు ఎంతో ఇష్టమని, కుటుంబ సమేతంగా ప్రయాణాలకు ఈ కొత్త వర్షన్ ఎంజీ హెక్టర్ అత్యంత కంఫర్ట్‌గా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీ హెక్టర్ ఎండీ అనురాగ్ మెహ్రోత్రతో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి



**అక్షర విజేత: హన్మకొండ/ నడికుడ :** పోరాటాల సారథి కార్మిక పోరాటాల వారిది సిఐటియు 18 అఖిలభారత మహాసభలు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరగబోతున్నట్లు వాటిని జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు మండల కన్వీనర్ పల్లె రామన్న నడికూడ మండలంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ.... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులను యజమానులకు కట్టు బానిసల్లాగా మారుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం ఉద్యోగ భద్రత యూనియన్ పెట్టుకోవడానికి హక్కు బేరసారాలు ఆడే హక్కు లేకుండా చేస్తుందని ఆయన విమర్శించారు. రాబోయే రోజులలో కార్మికుల కు నష్టం చేసే విధానాలను చర్చించి ఈ మహాసభలలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అమాలి ప్రెసిడెంట్ పోచంపల్లి రవీందర్, కొడరి రమేష్, కామాద్రి వీరస్వామి, ఎల్లావుల పరిశి, శ్రీకాంత్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే పులిమామిడి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బుక్క పాండురంగ రెడ్డి

ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి

పులిమామిడి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బుక్క పాండు రంగారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే పులిమామిడి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని పులిమామిడి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బుక్క పాండు రంగారెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా కందుకూరు మండల కేంద్రం పులిమామిడి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ఇంటింటికి తిరుగుతూ ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామంలో సిసి రోడ్లు లైట్లు, డ్రైనేజీ మౌలిక వసతులకు కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలు ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పాండురంగ రెడ్డి ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ఒత్తుల నారాయణ,పాల్గొన్నారు .

# ఖమ్మం నగర్ మేయర్ ని పరామర్శించిన పలువురు మహిళా కార్పొరేటర్లు



**అక్షర విజేత ఖమ్మం టౌన్:-** ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ని నేడు ఆమె నివాసంలో పలువురు మహిళా కార్పొరేటర్లు పరామర్శించారు. ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురైన మేయర్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు వారు ఆమె నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మేయర్‌ను ఆదరాభిమానాలతో పలకరించి, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపిన మహిళా కార్పొరేటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. నగర ప్రజల సేవ కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేటర్లు ధనాల రాధ, చిరుమామిళ్ల లక్ష్మి, ఆళ్ల నిరీష రెడ్డి, బిక్కసాని ప్రశాంత లక్ష్మి, సరిపుడి రమాదేవి, గజ్జల లక్ష్మి, పగడాల శ్రీవిద్య, డాక్టర్ అనూహ్య పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది.

విజేత

## BSR గారిని మర్యాదపూర్వకంగా కలిసిన యాలల్ మండలం తిమ్మైపల్లి సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి,ఉప సర్పంచ్ కె.నర్సింలు,వార్డు సభ్యులు...

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు,=దీూా జజూ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి గారు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గ్రామాభివృద్ధికి కృషి చేయండి



ఆర్బీఓఎల్ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

**అక్షర విజేత, తాండూరు :** తాండూరు నియోజకవర్గం యాలల మండలం తిమ్మాయిపల్లి ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ ఉప సర్పంచ్ వాడు సభ్యులు తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్బీఓఎల్ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ని సోమవారం తిమ్మాయిపల్లి గ్రామ సర్పంచ్ గా మంజునాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ కే నర్సింహులు, మరియు వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆర్బిఓఎల్ బుయ్యన్ని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల పాత్ర కీలకమని పేర్కొన్నారు ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు అదేవిధంగా గ్రామ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపించాలని కోరారు. అనంతరం ఆర్బిఓఎల్ బుయ్యన్ని శ్రీనివాస్ రెడ్డికి సర్పంచ్ మంజునాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ కే నర్సింహులు, మరియు వార్డు సభ్యులు ఆర్బిఓఎల్ బుయ్యని శ్రీనివాస్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు గ్రామ పెద్దలు కార్యకర్తలు శాలువా కప్పి సన్మానించారు

## సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా మునగపాటి నవీన్

మహేశ్వరం సర్పంచ్ అభ్యర్థి









మునగపాటి నవీన్‌ను గెలిపించాలని కోరిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలంలోని పి ఎస్ వై కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే, సబితా ఇంద్రారెడ్డి, పాల్గొన్నారు. మాట్లాడుతూ, మహేశ్వరం గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా మునగపాటి నవీన్‌ను ప్రకటిస్తున్నట్లు తెలిపారు. మునగపాటి నవీన్ సుప్రసిద్ధుడు, గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే వ్యక్తి అని పేర్కొన్నారు. ఇలాంటి అర్హత కలిగిన అభ్యర్థి మీ గ్రామంలో ఉండటం గర్వకారణమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి, మునగపాటి నవీన్‌తో పాటు 14 మంది వార్డు సభ్యులను గెలిపించి, మహేశ్వరం గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామానికి చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్మణఫలం.. ఇలాంటి ఎన్నో రోగాలను నయం చేసే రామబాణం..!



బాగా అలసిపోయినవారు లక్ష్మణ ఫలం తింటే వెంటనే శక్తిని పుంజుకుంటారు. ఈ పండులో బి విటమిన్లు ఉంటాయి. ఇవి శక్తి ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో యాక్టివ్‌గా మారుతారు. లక్ష్మణ ఫలంలో కాల్షియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా మారుస్తాయి. దీంతో ఆఃసీతాఫలం, రామాఫలం లాగే లక్ష్మణ ఫలం కూడా ఉంటుంది. దీనిని ఇంగ్లీష్‌లో ఆనోనా మ్యూరికాటా అని అంటారు. లక్ష్మణ ఫలంలో 12 రకాల క్యాన్సర్ కారక కణాలను నిర్మూలించే ఔషధగుణాలు ఉన్నట్లు పలువురు ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. లక్ష్మణఫల చెట్టు బెరడు, ఆకులు, విత్తనాలను ఆయుర్వేద వైద్య తయారీలో వాడుతున్నారు. ఈ పండు తరచూ తినటం వల్ల కడుపులో పురుగులను హరిస్తుంది. విష జ్వరాలను తగ్గించుటకు లక్ష్మణ ఫలాలు బాగా ఉపయోగపడతాయి. లక్ష్మణ ఫలం ఆకులతో తలలో పేలను నివారించేందుకు కూడా ఉపయోగిస్తారు. ఇందుకోస లక్షణ ఫలం ఆకులను ముద్దగా చేసి తలకు పట్టించుకుని బాగా మర్దన చేసుకోవడం జరుగుతోంది. పార్శ్వపు నొప్పి, మధుమేహం, మూత్రకోశ వ్యాధుల చికిత్సలో కూడా లక్ష్మణఫలాన్ని వాడుతున్నారు. బాలింతల్లో పాలు వృద్ధి చెందడానికి కూడా లక్ష్మణఫలం తగిన ఫలితాన్ని ఇస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ పండ్ల గింజలను పొడిచేసి నీళ్ళలో కలిపి రాసుకుంటే కండరాల నొప్పులు తగ్గుతాయని వినికిడి. విటమిన్ సి, విటమిన్ బీ1, విటమిన్ బీ2 పుష్కలంగా ఈ ఫలాల్లో లభిస్తుందని పలువురి వైద్యుల అభిప్రాయం. ఇంకా.. ఈ పండులో విటమిన్ సీ, విటమిన్ బీ1, విటమిన్ బీ2.. పుష్కలంగా లభిస్తాయట.

## 200 డిగ్రీల వేడి నీళ్ల నది.. దిగితే అంతే సంగతులు.. ఎక్కడ ఉందంటే.?











ప్రకృతి మనిషికి ఇచ్చిన గొప్ప వరం నదులు. ప్రపంచ వ్యాప్తంగా చిన్న పెద్ద అనేక నదులున్నాయి. నదుల ఒడ్డున అనేక ప్రఖ్యాత నగరాలు . ప్రముఖ క్షేత్రాలు వెలిశాయి. ఎక్కడ నీరు సమృద్ధిగా లభిస్తుందో.. అక్కడ నాగరికత వెల్లువిరుస్తుందనేది అందరికీ తెలిసిన విషయమే.. ఇక నదులు.. వాటి సోయగాలు మనిషికి ఎప్పుడు ఆనందం కలిగిస్తాయి. కెనడా ప్రపంచంలోనే అత్యంధికంగా నదులు కలిగిన దేశంగా గుర్తింపు పొందింది. కానీ అన్ని నదుల విశిష్టతలను తలదాన్నెలా ఒక నది విశిష్టతను కలిగి ఉంది.. ఆ నదిలో నీరు 24 గంటలూ మరుగుతూనే ఉంటుంది. ఈ బాయిలింగ్ నది ఎక్కడ ఉన్నదో తెలుసా! అమెరికాలో అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయాకు ప్రాంతంలో ఒక విచిత్రమైన నదిని కనుగొన్నారు శాస్త్రవేత్తలు. కెనడా ప్రపంచంలోనే అత్యంధికంగా నదులు కలిగిన దేశంగా గుర్తింపు పొందింది. కానీ అన్ని నదుల విశిష్టతలను తలదాన్నెలా ఒక నది విశిష్టతను కలిగి ఉంది.. ఆ నదిలో నీరు 24 గంటలూ మరుగుతూనే ఉంటుంది. ఈ బాయిలింగ్ నది ఎక్కడ ఉన్నదో తెలుసా%ª%! అమెరికాలో%ª% అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయాకు ప్రాంతంలో ఒక విచిత్రమైన నదిని కనుగొన్నారు శాస్త్రవేత్తలు.

అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయా ప్రాంతంలో సముద్ర తీరంలో ఒక విచిత్ర నది ఉంది. ఆ నది నీరు 24 గంటలు వేడిగానే ఉంటుంది. అందుకనే ఈ నదిని "బాయిలింగ్ రివర్" అని అంటారు. ఈ నది అడవి మధ్యన ఉంటుంది.. అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయా ప్రాంతంలో సముద్ర తీరంలో ఒక విచిత్ర నది ఉంది. ఆ నది నీరు 24 గంటలు వేడిగానే ఉంటుంది. అందుకనే ఈ నదిని "బాయిలింగ్ రివర్" అని అంటారు. ఈ నది అడవి మధ్యన ఉంటుంది..

అయినా నీరు 200 డిగ్రీల ఉష్ణోగ్రతతో నిత్యం మరిగిపోతూంటుంది. ఈ నదిని 2011 లో కనుగొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద థర్మల్ నది దాదాపు నాలుగు మైళ్ళ వరకు వేడిగా ప్రవహిస్తుంది. దాని వెడల్పు వద్ద 80 అడుగులు లోతు వద్ద 16 అడుగులు ఉంటుందని శాస్త్రజ్ఞులు చెప్పారు. అయినా నీరు 200 డిగ్రీల ఉష్ణోగ్రతతో నిత్యం మరిగిపోతూంటుంది. ఈ నదిని 2011 లో కనుగొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద థర్మల్ నది దాదాపు నాలుగు మైళ్ళ వరకు వేడిగా ప్రవహిస్తుంది. దాని వెడల్పు వద్ద 80 అడుగులు లోతు వద్ద 16 అడుగులు ఉంటుందని శాస్త్రజ్ఞులు చెప్పారు.

ఈ నదిలో నీరు ఏ కాలమైన వేడిగా ఉంటుందని.. ఏ జంతువు ఈ నీటిలో పడినా బతకడం కష్టం అని అంటున్నారు. ఈ నదిలో నీటితో వంట కూడా చేసుకోవచ్చుట.. ఇలా నీరు ఇంతవేడిగా ఉండడానికి కారణం బహుశా నది అడుగున అగ్ని పర్వతం ఉండి ఉంటుంది అని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఈ నదిలో నీరు ఏ కాలమైన వేడిగా ఉంటుందని.. ఏ జంతువు ఈ నీటిలో పడినా బతకడం కష్టం అని అంటున్నారు. ఈ నదిలో నీటితో వంట కూడా చేసుకోవచ్చుట.. ఇలా నీరు ఇంతవేడిగా ఉండడానికి కారణం బహుశా నది అడుగున అగ్ని పర్వతం ఉండి ఉంటుంది అని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

ఏది ఏమైనా ప్రకృతిపై మనిషి పై చేయి సాధించాను అని భావించినప్పుడల్లా.. ఇదిగో ఈ వింత చూడు.. అని మనిషికి ప్రకృతి సవాల్ విసురుతూనే ఉంటుంది అని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. మీరు 'పెరు' వెళ్తే మాత్రం దీన్ని కచ్చితంగా సందర్శించండి. ఏది ఏమైనా ప్రకృతిపై మనిషి పై చేయి సాధించాను అని భావించినప్పుడల్లా.. ఇదిగో ఈ వింత చూడు.. అని మనిషికి ప్రకృతి సవాల్ విసురుతూనే ఉంటుంది అని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. మీరు 'పెరు' వెళ్తే మాత్రం దీన్ని కచ్చితంగా సందర్శించండి.

## మన దేశంలో ప్రకృతి అందాల మధ్య యోగా సాధనకు బెస్ట్ ప్లేసెస్ ఇవే..

















ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటారు. కనుక మీరు కూడా మొదటిసారి యోగా సాధన చేయబోతున్నా లేదా క్రమం తప్పకుండా చేయబోతున్నా.. ఈ రోజు భారతదేశంలోని కొన్ని ప్రశాంతమైన , సహజ సౌందర్య ప్రదేశాల గురించి తెలుసుకుందాం.. ఈ ప్రదేశాల్లో యోగా చేయడం ద్వారా శాంతిని పొందుతారు. అంతేకాదు శరీరానికి కూడా మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. యోగా ప్రియుల కోసం భారతదేశంలో చాలా అందమైన ప్రదేశాలు ఉన్నాయి. వాటిని అన్వేషించి అక్కడ యోగా సాధన చేయవచ్చు. ఇక్కడ యోగా కూడా నేర్చుకోవచ్చు. అంతేకాదు బిజీ జీవితం నుంచి కొంత సమయం కేటాయించి అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున అనేక యోగాసనాలను సాధన చేయవచ్చు. యోగా సాధన మీ శరీరానికి కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. భారతదేశంలో సందర్శించడానికి చాలా ప్రదేశాలు ఉన్నాయి. ఇక్కడ సహజ సౌందర్యాన్ని చూడవచ్చు. అంతేకాదు ఈ ప్రదేశాలు సాహస కార్యక్రమాలకు ఎంతో ప్రసిద్ధి చెందాయి. ఇంట్లో లేదా దగ్గర్లోని పార్కులో యోగా చేయడం ఎవరికైనా విసుగు తెప్పిస్తే.. ఈ యోగా దినోత్సవం రోజున భారతదేశంలోని కొన్ని అందమైన ప్రదేశాలను సందర్శించవచ్చు. పర్వతాలు, చుట్టూ ఉన్న పచ్చదనం అందమైన దృశ్యాలను చూడటంతో పాటు మీరు యోగా చేయగల ప్రదేశాలను ఎంచుకుని ఈ ప్రదేశాలను అన్వేషించవచ్చు.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. ఎందుకంటే 2014 డిసెంబర్ 11న, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలనే ప్రతిపాదనను ఐక్యరాజ్య సమితిలోని 177 మంది సభ్యులు ఆమోదించారు. భారతదేశం చేసిన ఈ ప్రతిపాదనను 90 రోజుల్లో ఆమోదించారు. 2014 సెప్టెంబర్ 27న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తన ప్రసంగంలో ప్రపంచ సమాజానికి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. ఎందుకంటే 2014 డిసెంబర్ 11న, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలనే ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితిలోని 177 మంది సభ్యులు ఆమోదించారు. భారతదేశం చేసిన ఈ ప్రతిపాదనను 90 రోజుల్లో ఆమోదించారు. 2014 సెప్టెంబర్ 27న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తన ప్రసంగంలో ప్రపంచ సమాజానికి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

రిషికేశ్, ఉత్తరాఖండ్: రిషికేశ్‌ను యోగా రాజధాని అని పిలుస్తారు. గంగా నది ఒడ్డుకు వెళ్లి ఇక్కడ యోగా చేయవచ్చు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కూడా ఇక్కడ జరుపుకుంటారు. దీనికి దేశ, విదేశాల నుంచి ప్రజలు వస్తారు. రిషికేశ్‌లో యోగా నేర్చుకోవాలనుకుంటే.. ఇక్కడ పరమార్థ నికేతన్, శివానంద్ ఆశ్రమం, సాధన మందిరం, హిమాలయ యోగా ఆశ్రమం వంటి కొన్ని ప్రదేశాలు ఉన్నాయి. రిధర్మశాల, హిమాచల్ ప్రదేశ్: హిమాలయాల ఒడిలో ఉన్న ధర్మశాల యోగాకు సరైన ప్రదేశం. ఇక్కడ ప్రశాంతమైన వాతావరణం ధ్యానానికి ఉత్తమమైనది. ధర్మశాలలోని సహజ సౌందర్యాన్ని ఆరాధించడం వల్ల యోగా ఆనందం మరింత పెరుగుతుంది. ఇక్కడ భాగ్సు యోగా సెంటర్, సిద్ధి యోగా, యూనివర్సల్ యోగా సెంటర్, యోగా ఇండియా వంటి కొన్ని ప్రసిద్ధ యోగా కేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ యోగా నేర్చుకోవచ్చు. గోవా: యోగాకు గోవా ఉత్తమైంది. గోవాలోని ప్రకృతి సౌందర్యం, బీచ్‌లు పార్టీలకు మాత్రమే కాదు యోగాకు కూడా ఉత్తమమైనవి. ఇక్కడ యోగా నేర్చుకునే అనేక యోగా కేంద్రాలు ఇక్కడ ఉన్నాయి. త్రిమూర్తి యోగా సెంటర్, లోటస్ నేచర్, కేర్, బాంబూ యోగా రిట్రీట్, హిమాలయన్ యోగా వ్యాలీ వంటి అనేక రిట్రీట్‌లు, యోగా కేంద్రాలు గోవాలో ఉన్నాయి.


గోవా: యోగాకు గోవా ఉత్తమైంది. గోవాలోని ప్రకృతి సౌందర్యం, బీచ్‌లు పార్టీలకు మాత్రమే కాదు యోగాకు కూడా ఉత్తమమైనవి. ఇక్కడ యోగా నేర్చుకునే అనేక యోగా కేంద్రాలు ఇక్కడ ఉన్నాయి. త్రిమూర్తి యోగా సెంటర్, లోటస్ నేచర్, కేర్, బాంబూ యోగా రిట్రీట్, హిమాలయన్ యోగా వ్యాలీ వంటి అనేక రిట్రీట్‌లు, యోగా కేంద్రాలు గోవాలో ఉన్నాయి.

కేరళ: కేరళ దాని సహజ సౌందర్యానికి మాత్రమే కాదు ఆయుర్వేద చికిత్స , యోగాకు కూడా ప్రసిద్ధి చెందింది. యోగా ప్రియులకు ఇంతకంటే ప్రశాంతమైన , అందమైన ప్రదేశం మరొకటి ఉండదు. ఈ నగరంలో శివ ఋషి యోగా, ఏకం యోగ శాల, ??ఋషికేశ్ యోగాపీఠ్ వంటి అనేక యోగా కేంద్రాలు ఉన్నాయి, ఇక్కడ ఎవరైనా సరే ఆసక్తి ఉంటే యోగాలో శిక్షణ పొందవచ్చు.

పాండిచ్చేరి: చేయడానికి ప్రశాంతమైన ప్రదేశం కోసం చూస్తున్నట్లయితే.. తమిళనాడులోని పాండిచ్చేరి నగరం ఉత్తమమైనది. పాండిచ్చేరి ఆశ్రమాలు యోగా, ధ్యానానికి ప్రసిద్ధి చెందాయి. ఇక్కడ అనేక రకాల యోగాసనాలు నేర్పించే అనేక శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. చందు ఆశ్రమం, తిరుమూలర్ యోగా కేంద్రం, ఆనందమయ యోగా కేంద్రంలో ప్రశాంతంగా యోగా చేయవచ్చు.

ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు ఇంట్లో లేదా తోటలో యోగా చేయడానికి బదులుగా భారతదేశంలోని 5 అందమైన ప్రదేశాల్లోని అందమైన దృశ్యాలను చూస్తూ యోగా చేయవచ్చు. రిషికేశ్ నుంచి గోవా వరకు, యోగాను సులభంగా నేర్చుకోగల అనేక యోగా శిక్షణా కేంద్రాలు ప్రతిచోటా ఉన్నాయి.

## ఆరోగ్యానికి ఏది మంచిది..? నిపుణులు ఏం చెబుతున్నారు..?





చికెన్ అంటే చాలా మందికి ఇష్టం. మార్కెట్ లో తక్కువ ధరలో దొరికేది బ్రాయిలర్ చికెన్ అయినా.. ఆరోగ్యపరంగా దీనికి తక్కువ మార్కులే వేయాలి. ఇది త్వరగా పెరిగేలా మందులు వాడుతారు. కానీ మన పాత కాలపు నాటుకోడి మాత్రం ఆరోగ్యానికి చాలా మంచిదని పేరు పొందింది. బ్రాయిలర్ చికెన్ తక్కువ ధరలో దొరుకుతుంది. కానీ ఇది కృత్రిమంగా పెరుగుతుంది. దాని పెంపకం సమయంలో హార్మోన్లు, యాంటీబయాటిక్స్ వంటివి ఎక్కువగా వాడతారు. దీని వల్ల దీన్ని తరచుగా తినేవారికి కొలెస్ట్రాల్ పెరగడం, తక్కువ రోగనిరోధక శక్తి, హార్మోన్లు సమతుల్యం కాకపోవడం, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు వంటి అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. నాటుకోడి సహజంగా పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో స్వేచ్ఛగా తిరుగుతూ పెరిగే ఈ కోడి శరీరానికి శక్తిని ఇస్తుంది. ఇది ఎలాంటి మందులు లేకుండా పెరిగే కోడి. ఆరోగ్యానికి చాలా మంచిది.

నాటుకోడిలో ప్రొటీన్లు అధికం

కొందరికి అవసరమైన తక్కువ కొవ్వు

శరీరం పెరుగుదలకు సాయపడుతుంది

బరువు తగ్గాలనుకునేవారికి ఇది మంచి ఎంపిక

రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది

నాటుకోడి మాంసం శరీరానికి అవసరమైన పోషకాలను ఇస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సాయపడుతుంది. అలసట తగ్గించి శక్తినిస్తుంది. ఇంకా జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో ఇది ఉపయోగపడుతుంది. నాటుకోడిలో ఉండే విటమిన్ డి, కాల్షియం, బీ12 విటమిన్లు వంటి పోషకాల వల్ల

నరాలు బలపడతాయి

ఎముకలు గట్టిగా అవుతాయి

శారీరక శ్రమ తగ్గి శక్తి పెరుగుతుంది

ఆడవారికి, గర్భిణీ స్త్రీలకు నాటుకోడి

నాటుకోడి గుడ్లలో ఉన్న ప్రొటీన్, కాల్షియం గర్భిణీ స్త్రీలకు, వారి కడుపులోని శిశువులకు అవసరమైన పోషకాలను ఇస్తుంది. పురుషుల్లో నరాల బలహీనత, వీర్యం నాణ్యతకు సంబంధించిన సమస్యలను కూడా తగ్గించడంలో ఇది సహాయపడుతుంది నాటుకోడి ఆరోగ్యానికి మంచిదైనా బీపీ లేదా కొలెస్ట్రాల్ ఉన్నవారు ఎక్కువగా తినకూడదు. వేయించి తినడం కన్నా కూరగా చేసుకుని గ్రిల్ చేసిన రూపంలో తినడం మంచిది. ఎక్కువ నూనె వాడితే దాని ఆరోగ్య ప్రయోజనాలు తగ్గిపోతాయి. ధర పరంగా బ్రాయిలర్ చికెన్ చవకైనా, ఆరోగ్యానికి హానికరం కావచ్చు. నాటుకోడి అయితే ఖరీదైనా, సహజమైన శక్తిని, పోషకాలను అందించే గొప్ప ఆహారం. క్రమం తప్పకుండా సరైన పద్ధతిలో తీసుకుంటే శరీరానికి ఆరోగ్యం, శక్తిని అందించే మంచి ఎంపిక ఇది.

# 400 నగరాలకు స్విగ్గీ విస్తరణ
## పది నిమిషాల ఫుడ్ డెలివరీ సేవల విస్తరణ..!




ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ల మధ్య రోజురోజుకు పోటీ పెరుగుతోంది. బెంగళూర్ కేంద్రంగా కస్టమర్లకు ఫుడ్ డెలివరీ సేవలందిస్తున్న యాప్ 'స్విగ్గీ ' తన సేవలను విస్తరిస్తోంది. తన పది నిమిషాల ఫుడ్ డెలివరీ సర్వీస్ 'బోల్ట్' సేవలను దేశంలోని 400 పై చిలుకు నగరాలకు విస్తరిస్తున్నట్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. తొలి దశలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, న్యూఢిల్లీ, ముంబై, పుణె నగరాల్లో స్విగ్గీ తన బోల్ట్ సేవలను ప్రారంభించింది. క్విక్ కామర్స్ డార్క్ స్టోర్స్ గల జెప్టో గత నెలలో లిమిటెడ్ ఫుడ్ ఐటమ్స్ తో కేఫ్ బిజినెస్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. బెంగళూరులోనే స్విష్' అనే పది నిమిషాల ఫుడ్ డెలివరీ యాప్.. బెంగళూరు నగర పరిధిలోనూ, ఇతర ప్రథమ శ్రేణి నగరాల్లో సేవల విస్తరిస్తోంది. ఇందుకోసం ఎసెల్ నుంచి 20 లక్షల డాలర్ల సీడ్ ఫండ్ సేకరించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బోల్ట్ సేవలకు ఆదరణ ఎక్కువగా ఉంటుందని స్విగ్గీ వెల్లడించింది. తర్వాత హర్యానా, తమిళనాడు, గుజరాత్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల పరిధిలో బోల్ట్ సేవలకు కస్టమర్ల నుంచి ఆదరణ ఉందని వివరించింది. తక్కువ సమయంలో తయారయ్యే ఆహార పదార్థాలను మాత్రమే బోల్ట్ కింద డెలివరీ చేస్తామని స్విగ్గీ తెలిపింది. ఈ తరహా ఆర్డర్లకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా సంబంధిత రెస్టారెంట్లతో భాగస్వామ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు వివరించిది. డెలివరీ బాయ్స్ భద్రతను దృష్టిలో పెట్టుకుని సాధారణ, బోల్ట్ ఆర్డర్ల డెలివరీ గురించి తెలియజేయడం లేదని పేర్కొంది. ప్రస్తుతం రెండు కి.మీ పరిధిలో మాత్రమే బోల్ట్ సేవలను పరిమితం చేశామని, భవిష్యత్ లో విస్తరిస్తామని వివరించింది. ఈ బోల్ట్ ఆర్డర్ల డెలివరీ కోసం డెలివరీ బాయ్స్‌కు ఎటువంటి అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వట్లేదని స్పష్టం చేసింది.

# స్వల్పంగా తగ్గిన బంగారం..
## అదే బాటలో వెండి.. కారణమిదేనా..?!



ప్రస్తుతం దేశవ్యాప్తంగా పెండిండ్ల సీజన్ కొనసాగుతున్నది. అయినా, బంగారం, వెండి ధరల్లో అనిశ్చితి కొనసాగుతున్నది. సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం ధర (24 క్యారట్స్) రూ.200 పతనమై రూ.79,100లకు చేరుకున్నది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.78,800 పలికింది. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.79,400 వద్ద స్థిర పడిన సంగతి తెలిసిందే. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం పది గ్రాములు ధర రూ.79 వేల వద్ద ముగిసింది. ఇక సోమవారం కిలో వెండి ధర రూ.2,200 తగ్గి రూ.90 వేల వద్ద నిలిచింది. శుక్రవారం కిలో వెండి ధర రూ.92,200 వద్ద స్థిర పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ గోల్డ్ కాంట్రాక్ట్స్ తులం ధర రూ.478 పతనమై రూ.75,896లకు చేరుకున్నది. మరోవైపు కిలో వెండి డిసెంబర్ డెలివరీ ధర రూ.574 పడిపోయి 88,307లకు చేరుకున్నది. అంతర్గత ట్రేడింగ్ లో కిలో వెండి ధర రూ.1,081 పడిపోయి రూ.87,800లకు పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం 23.50 డాలర్లు పతనమై 2,657.50 డాలర్లకు చేరుకున్నది. కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ఇంట్రాడే ట్రేడింగ్ లో పుత్తడి ఔన్స్ ధర 2621 డాలర్ల కనిష్టానికి పడిపోయింది. మరోవైపు ఔన్స్ వెండి ధర 1.36 శాతం తగ్గి, 30.69 డాలర్లు పలికింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు 80వేల మార్క్‌ని దాటిన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. ఇటీవల వరుస నష్టాలతో ఒడిదుడుకులను ఎదుర్కొన్న మార్కెట్లు సోమవారం లాభాల బాటలో కొనసాగాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో పాటు పెరిగిన కొనుగోళ్లతో.. సెన్సెక్స్ ప్రారంభంలోనే 500 పాయింట్లకుపైగా పెరిగింది. ముఖ్యంగా చివర సెషన్‌లో మార్కెట్లలో కొనుగోళ్లు కనిపించడంతో సెన్సెక్స్ 80వేల పాయింట్ల మార్క్‌ను దాటింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 79,743.87 పాయింట్ల వద్ద మొదలైంది. ఇంట్రాడేలో 79,308.95 పాయిం కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 80,337.82 పాయింట్లకు పెరిగింది. చివరకు 445.29 పాయింట్ల నష్టంతో 80,248.08 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 142.90 పాయింట్ల లాభంతో 24,274 వద్ద ముగిసింది. నిఫ్టీలో అల్ట్రాటెక్ సిమెంట్, అపోలో హాస్పిటల్స్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, శ్రీరామ్ ఫైనాన్స్ అత్యధికంగా లాభపడ్డాయి. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, సిప్లా, ఎన్‌టీపీసీ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎల్‌అండ్‌టీ నష్టపోయాయి. రియాల్టీ, ఫార్మా, మెటల్, ఆటో, మీడియా ఒకశాతం శాతం వృద్ధితో లాభాల్లో ముగిశాయి. బీబీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు ఒకశాతం శాతం చొప్పున పెరిగాయి.

# రుణ భారం తగ్గేదెలా?




రిటైల్ ద్రవ్యోల్బణం మళ్లీ విజృంభించింది. దీంతో రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లు ఇప్పట్లో తగ్గే అవకాశాలు కనిపించడం లేదు. ఫలితంగా బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నవారికి ఉపశమనం కలగడం కలగానే మారిపోతున్నది. ముఖ్యంగా గృహ రుణగ్రహీతలపై భారం తడిసి మోపెడవుతున్నదంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. అయితే బ్యాంకింగ్ రంగ నిపుణులు ఈ రుణ భారం తగ్గించుకోవడానికి కొన్ని మార్గాలను సూచిస్తున్నారు.

### ఇదీ సంగతి..

గృహ రుణం వంటి దీర్ఘకాల లోన్లను తీసుకున్నవారికి అధిక వడ్డీరేట్లు శరాఘాతమే అవుతాయి. అయితే రుణ కాలపరిమితిని వీలైనంత తగ్గించుకుంటే వడ్డీ భారం కూడా తక్కువగా పడుతుందని ఎక్స్‌పర్ట్స్ సూచిస్తున్నారు. చక్రవడ్డీ నుంచి ఉపశమనం లభిస్తుండటమే ఇందుకు కారణం. ఉదాహరణకు పదేండ్ల కాలవ్యవధితో రూ.50 లక్షల రుణాన్ని 9 శాతం వార్షిక వడ్డీరేటుకు తీసుకున్నైట్టెతే రూ.26 లక్షలు అదనంగా చెల్లించాల్సి వస్తున్నది. కానీ ఇదే రుణాన్ని 15 ఏండ్ల కాలవ్యవధితో తీసుకుంటే వడ్డీ భారం రూ.41 లక్షలకు, 20 ఏండ్లకైతే రూ.58 లక్షలకు పెరుగుతున్నది. కాబట్టి వీలున్నప్పుడల్లా కొద్దికొద్దిగా అసలు రుణాన్ని తీర్చుతూపోతే టెన్యూర్‌ను తగ్గించుకోవచ్చు. ఈఎంఐలను మాత్రం తగ్గించుకోకూడదని గుర్తుంచుకోవాలి. ఈఎంఐ తగ్గితే భారం అంతే ఉంటుంది. అలాగే పెరిగే మీ ఆదాయాన్నిబట్టి ఏటా మీ ఈఎంఐలను పెంచుకుంటూపోయినా రుణ భారం తగ్గుతుందని సూచిస్తున్నారు. ఈఎంఐని ఏటా 5 శాతం పెంచుకుంటూపోయినా 20 ఏండ్ల కాలవ్యవధితో ఉన్న గృహ రుణం 18 ఏండ్లకు తగ్గించుకోవచ్చని చెప్తున్నారు. ఈఎంఐ 10 శాతం పెంచుకుంటే 9 శాతం వార్షిక వడ్డీరేటుతో ఉన్న రూ.50 లక్షల రుణం కాలవ్యవధి 10 ఏండ్లకు తగ్గుతుంది.

# వడ్డీ రేట్లు మార్చిన ప్రభుత్వ బ్యాంక్.. డిసెంబర్ 1 నుంచే అమలు.. 5 లక్షలు జమ చేస్తే ఎంతొస్తుందో?




ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన కెనరా బ్యాంక్ డిపాజిట్ల వడ్డీ రేట్లను సవరించినట్లు ప్రకటించింది. సవరించిన కొత్త ఎఫ్‌డీ వడ్డీ రేట్లను డిసెంబర్ 1వ తేదీ నుంచే అమలులోకి తీసుకొచ్చింది. దీంతో గరిష్ఠంగా 7.90 శాతం వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తున్నట్లు తెలిపింది. మరి గరిష్ఠ వడ్డీ గల టెన్యూర్‌లో రూ.5 లక్షల జమ చేస్తే ఎంతొస్తుంది? లేటెస్ట్ వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయి? అనేది తెలుసుకుందాం. హైదరాబాద్‌లో ఫ్లాట్లు అమ్మకానికి ఉన్నాయి (ధరలను చూడండి) ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన కెనరా బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. రూ.3 కోట్ల లోపుఉండే రిటైల్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు వడ్డీ రేట్లను సవరించినట్లు తెలిపింది. బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం సవరించిన కొత్త వడ్డీ రేట్లను డిసెంబర్ 1, 2024 నుంచే అమలులోకి తీసుకొచ్చింది. ఈ సవరణ తర్వాత కెనరా బ్యాంక్ జనరల్ పబ్లిక్‌కు 4 శాతం నుంచి 7.40 శాతం మేర వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తుండగా.. సీనియర్ సిటిజన్లకు 4 శాతం నుంచి 7.90 శాతం వడ్డీ అందిస్తోంది.


### కెనరా బ్యాంక్ లేటెస్ట్ వడ్డీ రేట్లు..

కెనరా బ్యాంకులో 7 రోజుల నుంచి 45 రోజుల టెన్యూర్ బ్యాంక్ డిపాజిట్లపై జనరల్ కస్టమర్లకు 4 శాతం వడ్డీ ఇస్తోంది. 46 రోజుల నుంచి 90 రోజుల డిపాజిట్లకు 5.25 శాతం, 91 రోజుల నుంచి 179 రోజులకు 5.5 శాతం వడ్డీ ఇస్తోంది. 180 రోజుల నుంచి 269 రోజులకు 6.25 శాతం, 270 రోజుల నుంచి ఏడాదిలోపు డిపాజిట్లకు 6.25 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఒక సంవత్సరం టెన్యూర్ గల డిపాజిట్లపై 6.85 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఎబఇక 444 రోజుల స్పెషల్ టెన్యూర్ డిపాజిట్ స్కీమ్ ద్వారా 7.25 శాతం వడ్డీ అందిస్తోంది. ఏడాది నుంచి రెండేళ్లలోపు డిపాజిట్లకు 6.85 శాతం, 2 ఏళ్ల నుంచి మూడేళ్లలోపు 7.30 శాతం వడ్డీ అందిస్తోంది. ఇక మూడేళ్ల నుంచి 5 ఏళ్లలోపు డిపాజిట్లపై గరిష్ఠంగా 7.40 శాతం వడ్డీ ఇస్తోంది. ఇదే డిపాజిట్లపై సీనియర్ సిటిజనన్లకు 7.90 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. 5 ఏళ్ల నుంచి 10 సంవత్సరాల టెన్యూర్ డిపాజిట్లపై 6.70 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

### రూ.5 లక్షలు జమ చేస్తే ఎంతోస్తుంది?

కెనరా బ్యాంకులో ప్రస్తుతం మూడేళ్ల నుంచి 5 సంవత్సరాల మధ్య టెన్యూర్ డిపాజిట్లపై గరిష్ఠ వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తోంది. జనరల్ పబ్లిక్‌కు 7.40 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.90 శాతం వడ్డీ అందిస్తోంది. ఇందులో ఒక సాధారణ కస్టమర్ రూ. 5 లక్షలు జమ చేస్తే 5 సంవత్సారల తర్వాత చేతికి అసలు, వడ్డీతో మొత్తం రూ. 6,84,900 వరకు వస్తాయి. ఇక సీనియర్ సిటిజన్లు రూ. 5 లక్షలు జమ చేస్తే 5 ఏళ్ల తర్వాత చేతికి రూ. 6,97,400 వరకు లభిస్తాయి.

# ఊగిసలాటలో మార్కెట్లు!




దేశీయ స్టాక్ మార్కెట్లలో లాభనష్టాల దోబూచులాటలు కొనసాగుతున్నాయి. గతకొద్ది రోజులుగా పడుతూలేస్తూ పయనిస్తున్న సూచీలు.. గడిచిన వారం కూడా అదేదారిలో నడిచాయి. మదుపరులు అమ్మకాలు, కొనుగోళ్ల మధ్య ఊగిసలాడారు. అయినప్పటికీ ఆఖర్లో పెట్టుబడులకే పెద్దపీట వేశారు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్‌ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 685.68 పాయింట్లు లేదా 0.86 శాతం బలపడి 79,802.79 వద్ద ఆగింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ) సూచీ నిఫ్టీ 223.85 పాయింట్లు లేదా 0.93 శాతం పుంజుకొని 24,131.10 దగ్గర స్థిరపడింది. ఈ వారం విషయానికొస్తే.. రష్యా-ఉక్రెయిన్ ఉద్రిక్తతలు, గౌతమ్ అదానీ లంచం కేసు, విదేశీ మదుపరుల పెట్టుబడులు ప్రధానంగా ట్రేడింగ్‌ను ప్రభావితం చేయవచ్చు. అయితే ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో దేశ జీడీపీ గణాంకాలు నెమ్మదించడంపై మార్కెట్ రియాక్షన్ కీలకం కానున్నది. అంతేగాక నవంబర్ నెల వాహన విక్రయాలు ఆటో షేర్లపై ప్రభావం చూపవచ్చు. అలాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కదలికలు, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, ముడి చమురు ధరలు కూడా ముఖ్యమే. అమెరికాలో పెరిగిన ద్రవ్యోల్బణం, ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లపై ఊహాగానాలనూ తోసిపారేయలేమన్న అంచనాలున్నాయి. దీంతో ఒడిదొడుకులు ఈ వారం కూడా తప్పవనే అనిపిస్తున్నది. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,800 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,600 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 24,500-24,700 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

### గమనిక..

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

# టాప్-10 సంస్థల్లో తొమ్మిదింటి ఎం-క్యాప్ రూ.2.29 లక్షల కోట్లు రైజ్.. భారీగా ఎల్ఐసీకి బెనిఫిట్..!

గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్‌ఈలోని టాప్-10 సంస్థల్లో తొమ్మిది సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.2,29,589.86 కోట్లు పెరిగింది. ఇందులో భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) భారీగా లబ్ధి పొందింది. గతవారం మార్కెట్లలో ర్యాలీ నేపథ్యంలో బీఎస్‌ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 685.68 పాయింట్లు, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 223.85 పాయింట్లు వృద్ధి చెందాయి. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.60,656.72 కోట్లు వృద్ధి చెంది రూ.6,23,202.02 కోట్లకు చేరుకున్నది. హెచ్డీఎఫ్సీ బ్యాంకు ఎం-క్యాప్ రూ.39,513.97 కోట్లు పుంజుకుని రూ.13,73,932.11 కోట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎం-క్యాప్ రూ.35,860.79 కోట్లు పెరిగి రూ.17,48,991.54 కోట్ల వద్ద ముగిసింది. భారతీ ఎయిర్ టెల్ ఎం-క్యాప్ రూ.32,657.06 పెరిగి రూ.9,26,725.90 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.20,482 కోట్ల వృద్ధితో 7,48,775.62 కోట్ల వద్ద నిలిచింది. ఐసీఐసీఐ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.15,858.02 కోట్లు పుంజుకుని రూ.9,17,724.24 కోట్ల వద్ద ముగిసింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.11,947.67 కోట్లు పెరిగి రూ.5,86,516.72 కోట్ల వద్ద స్థిర పడింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఎం-క్యాప్ రూ.10,058.28 కోట్లు వృద్ధి చెంది రూ.15,46,207.79 కోట్లకు చేరుకున్నది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.2,555 కోట్లు పెరిగి రూ.5,96,828.28 కోట్ల వద్ద ముగిసింది. మరోవైపు ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.18,477.5 కోట్లు




వృద్ధి చెంది రూ.7,71,674.33 కోట్లకు చేరింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ టాప్ సంస్థగా రిలయన్స్ ఇండస్ట్రీస్ మొదటి స్థానంలో కొనసాగింది. తర్వాత జాబితాలో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ నిలిచాయి.

# నవంబర్ జీఎస్టీ వసూళ్లలో 8.5 శాతం వృద్ధి..!




దేశీయంగా జీఎస్టీ వసూళ్లు గణనీయంగా పెరిగాయి. నవంబర్ నెలలో రూ.1.82 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు రికార్డయ్యాయి. గతేడాది నవంబర్ నెలలో రూ.1.68 లక్షల కోట్లు వసూలు కాగా, ఈ ఏడాది 8.5 శాతం వృద్ధిరేటు నమోదైంది. ఈ ఏడాది అక్టోబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు తొమ్మిది శాతం పెరిగి రూ.1.87 లక్షల కోట్లు నమోదు కాగా, ఈ ఏడాది అత్యధికంగా ఏప్రిల్ లో రూ.2.10 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైంది. ఏప్రిల్ తర్వాత గరిష్టంగా జీఎస్టీ వసూలు కావడం నవంబర్ నెలలోనే ఫస్ట్ టైం. గత నెలలో వసూలైన రూ.1.82 లక్షల కోట్లలో సీజీఎస్టీ రూ.34,141 కోట్లు, ఎస్జీఎస్టీ రూ.42,047 కోట్లు, ఐజీఎస్టీ రూ.91,828 కోట్లు ఉన్నాయి. సెస్ ల రూపేణా రూ.13,253 కోట్ల వసూళ్లు జరిగాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఫెస్టివ్ సీజన్ కారణంగా గత నెలలో దేశీయ లావాదేవీలు 9.4 శాతం పెరిగి రూ.1.40 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైంది. దిగుమతుల ద్వారా పన్ను వసూళ్లు ఆరు శాతం పెరిగి రూ.42,591 కోట్లకు చేరాయి. గతేడాదితో పోలిస్తే నవంబర్ లో రీఫండ్స్ 8.9 శాతం తగ్గి రూ.19,259 కోట్లకు పరిమితం అయ్యాయి. గతేడాది ఏప్రిల్ %-% నవంబర్ మధ్య కాలంలో రూ.11.81 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు నమోదు కాగా, ఈ ఏడాది రూ.12.90 లక్షల కోట్లకు పెరిగింది.

# నెయ్యితో ఇలా ఫేస్ ప్యాక్ ట్రై చేయండి బంగారు వర్ణంలో మెరిసిపోవడం పక్కా











ఆహారంలో నూనె కంటే నెయ్యి ఎల్లప్పుడూ మంచిదని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. ఎందుకంటే ఆయుర్వేదంలో కూడా నెయ్యి మంచి ఆరోగ్యకరమైన పదార్థం పిలుస్తారు. నెయ్యి తీసుకోవడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. నెయ్యితో ఆరోగ్యం మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన, ప్రకాశించే, మచ్చలేని చర్మాన్ని అందించడంలో కూడా సహాయపడుతుంది. నెయ్యిలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అలాగే విటమిన్లు %ూ, ఐ, జు, ఖ ఉంటాయి. నెయ్యిని ఆహారంలో భాగంగా మాత్రమే కాకుండా.. చర్మానికి అప్లై చేయటం వల్ల కూడా మీరు ఊహించని లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఇంట్లో ఉండే సాధారణ పదార్థలను నెయ్యితో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనిలో శనగపిండి, నెయ్యి ఫేస్ ప్యాక్ మీ చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చేస్తుంది. రెండు చెంచాల శనగపిండిని రెండు చెంచాల నెయ్యితో కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసి దాదాపు 30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తరువాత చేతులతో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట ఆరిన తరువాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. క్రమంగా మీ ముఖంలో యవ్వనపు కాంతి పెరుగుతుంది. ఇంట్లో ఉండే సాధారణ పదార్థలను నెయ్యితో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనిలో శనగపిండి, నెయ్యి ఫేస్ ప్యాక్ మీ చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చేస్తుంది. రెండు చెంచాల శనగపిండిని రెండు చెంచాల నెయ్యితో కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసి దాదాపు 30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తరువాత చేతులతో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట ఆరిన తరువాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. క్రమంగా మీ ముఖంలో యవ్వనపు కాంతి పెరుగుతుంది.

1 / 5

నెయ్యి ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. దీనికి మన ఇంట్లో ఉండే పదార్థాలు చాలు. దీనికోసం ఒక గిన్నెలో 2 చెంచాల నెయ్యి, అర చెంచా తేనె కలుపుకోవాలి. ఈ పేస్ట్‌లో చిటికెడు పసుపు కలిపి, ముఖానికి అప్లై చేయండి. ఓ అరగంట బాగా ఆరనివ్వాలి ఆ తర్వాత ఫేస్ వాష్ చేయండి. నెయ్యి ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. దీనికి మన ఇంట్లో ఉండే పదార్థాలు చాలు. దీనికోసం ఒక గిన్నెలో 2 చెంచాల నెయ్యి, అర చెంచా తేనె కలుపుకోవాలి. ఈ పేస్ట్‌లో చిటికెడు పసుపు కలిపి, ముఖానికి అప్లై చేయండి. ఓ అరగంట బాగా ఆరనివ్వాలి ఆ తర్వాత ఫేస్ వాష్ చేయండి.

2 / 5

మెరిసే, మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీరు మీ ముఖానికి పాలతో నెయ్యిని కలిపి అప్లై చేసుకోవచ్చు. దీని కోసం అర టీస్పూన్ నెయ్యి, కొద్దిగా పచ్చి పాలు, 2 టీస్పూన్ల శనగపిండి కలిపి మందపాటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. మీ ముఖం, మెడకు పూర్తిగా అప్లై చేసుకోవాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. అది ఆరిన తర్వాత మసాజ్ చేసి చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. మీ ముఖంలోని మచ్చలను తొలగించడానికి, ఈ ప్యాక్‌ను వారానికి 1-2 సార్లు అప్లై చేయండి. మెరిసే, మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీరు మీ ముఖానికి పాలతో నెయ్యిని కలిపి అప్లై చేసుకోవచ్చు. దీని కోసం అర టీస్పూన్ నెయ్యి, కొద్దిగా పచ్చి పాలు, 2 టీస్పూన్ల శనగపిండి కలిపి మందపాటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. మీ ముఖం, మెడకు పూర్తిగా అప్లై చేసుకోవాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. అది ఆరిన తర్వాత మసాజ్ చేసి చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. మీ ముఖంలోని మచ్చలను తొలగించడానికి, ఈ ప్యాక్‌ను వారానికి 1-2 సార్లు అప్లై చేయండి.

3 / 5

ముఖంలో ట్యాన్ పూర్తిగా తొలగించి మెరిసే చర్మాన్ని పొందడానికి, నెయ్యి, పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. నెయ్యి, పసుపు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి చక్కటి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. దాదాపు 15 నిమిషాల పాటు పూర్తిగా ఆరనివ్వండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడగాలి. ముఖంలో ట్యాన్ పూర్తిగా తొలగించి మెరిసే చర్మాన్ని పొందడానికి, నెయ్యి, పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. నెయ్యి, పసుపు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి చక్కటి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. దాదాపు 15 నిమిషాల పాటు పూర్తిగా ఆరనివ్వండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడగాలి.

4 / 5

ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు ఉంటే.. ప్రతిరోజూ నెయ్యితో మీ ముఖాన్ని మసాజ్ చేయడం ప్రారంభించండి. నెయ్యి ఒక సహజ యాంటీఆక్సిడెంట్, ఇది చర్మ సమస్యలను మూలం నుండి తొలగిస్తుంది. కళ్ళ కింద నల్లటి వలయాలు, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యితో తయారు చేసుకునే ఈ ఫేస్ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా ఈ సమయంలో మీ కళ్ల ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు ఉంటే.. ప్రతిరోజూ నెయ్యితో మీ ముఖాన్ని మసాజ్ చేయడం ప్రారంభించండి. నెయ్యి ఒక సహజ యాంటీఆక్సిడెంట్, ఇది చర్మ సమస్యలను మూలం నుండి తొలగిస్తుంది. కళ్ళ కింద నల్లటి వలయాలు, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యితో తయారు చేసుకునే ఈ ఫేస్ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా ఈ సమయంలో మీ కళ్ల ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

## ప్రోటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా..

# వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?



ఒకప్పుడు కుటుంబ సభ్యులతో కలిసి, ప్రశాంతంగా భోజన బల్లపై కూర్చుని అల్పాహారాన్ని ఆస్వాదించే సంప్రదాయం ఉండేది. కానీ, నేటి జీవితంలో వేగం పెరగడంతో అల్పాహారం యొక్క నిర్వచనమే మారిపోయింది. ప్రస్తుతం చాలా మందికి ఉదయం ఈమెయిల్స్ చూస్తూనే ఓ టోస్ట్‌ను త్వరగా తినేయడం, లేదా ఒక చెంచా సీరియల్‌ను మింగేయడం మామూలైపోయింది. మరికొందరు అయితే, అల్పాహారాన్ని పూర్తిగా దాటవేస్తున్నారు. ప్రోటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా.. వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?నేటి ఆధునిక జీవనశైలిలో ఉరుకుల పరుగుల మధ్య బ్రేక్‌ఫాస్ట్ త్వరగా ముగించడం సాధారణమైపోయింది. సమయంతో పరుగులు తీస్తున్న మనకు, ప్రోటీన్ బార్‌లు ఎంతో సౌకర్యవంతమైన ఎంపికగా మారాయి. మరి, ఇవి నిజంగా ఆరోగ్యకరమైనవేనా? ఇవి పోషకాహార లోపాలకు దారి తీయగలవా? నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..

### ప్రోటీన్ బార్ల ప్రాబల్యం ఆరోగ్య ప్రదాతలా?

ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే యువతలో ప్రోటీన్ బార్‌లు ఇప్పుడు ఒక ప్రముఖ అల్పాహార ఎంపికగా నిలుస్తున్నాయి. సౌకర్యవంతంగా ఉండటంలో వీటికి తిరుగులేదు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, మెట్రోలో లేదా క్యాబ్‌లో వెళ్తున్నప్పుడు, ప్రోటీన్ బార్ తినడం సులభమైన ఎంపిక. దీనికి తోడు, "ఆరోగ్యకరమైనది" అనే భావనతో, అల్పాహారంగా 10-15 గ్రాముల ప్రోటీన్‌ను తీసుకున్నామనే సంతృప్తి లభిస్తుంది.

### ప్రోటీన్ బార్‌లు: అథ్లెట్ల నుంచి సామాన్యుల వరకు

గతంలో, ప్రోటీన్ బార్‌లు లేదా హై-ప్రోటీన్ స్నాక్ బార్‌లు అథ్లెట్లను లక్ష్యంగా చేసుకుని తయారు చేయబడ్డాయి. సుమారు 1980ల సమయంలో, ఇవి కండరాలను బలోపేతం చేయడానికి, ముఖ్యంగా వ్యాయామం తర్వాత, త్వరిత, సులభమైన ప్రోటీన్ బూస్ట్‌లను అందించాయి. కాలక్రమేణా, 20వ శతాబ్దం చివరలో, అవి విస్తృత ఫిట్‌నెస్ మార్కెట్‌లో స్థానం సంపాదించుకున్నాయి. పెరుగుతున్న ఫిట్‌నెస్ పోకడలు, సోషల్ మీడియా వాటి విస్తృత వినియోగానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే, ఉదయాన్నే భోజనం వండుకోవడానికి సమయం లేని నేటి తొందరపాటు జీవనశైలిలో, ఈ బార్‌లు ఆఫీసు బ్యాగుల్లోకి దూసుకుపోయాయి. కానీ, ప్రోటీన్ బార్‌లు మీ అల్పాహారాన్ని భర్తీ చేయగలవా? నిపుణులు దీన్ని 'ఘోరమైన ఆలోచన'గా పరిగణిస్తున్నారు. ప్రోటీన్ బార్‌లు, ప్రోటీన్ పౌడర్ల మాదిరిగానే, సప్లిమెంట్ (అనుబంధ ఆహారం) కేటగిరీ కిందకు వస్తాయి.

### ప్రోటీన్ బార్‌లను ఎంత మోతాదులో తీసుకోవాలి?

కొన్ని ప్రోటీన్ బార్‌లలో 10 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది, అయితే 20 గ్రాముల ప్రోటీన్, 10 గ్రాముల ఫైబర్, చక్కెర లేని, మరియు జీర్ణ సమస్యలను కలిగించని స్వీటెనర్లు లేని బార్‌ను ఎంచుకోవాలని సిఫార్సు చేయబడింది. రోజుకు ఒకటి లేదా రెండు ప్రోటీన్ బార్‌లను అనుబంధంగా, రోజంతా సమతుల్య ఆహారంతో పాటు తీసుకోవడం ఆమోదయోగ్యంగా పరిగణించబడుతుంది.

### లాభాలు:

క్రీడాకారులకు, ముఖ్యంగా వ్యాయామం ముందు, తరువాత తక్షణ ప్రోటీన్, శక్తి అవసరాలను తీర్చడానికి ప్రోటీన్ బార్‌లు సహాయపడతాయి. ఇవి కండరాల పెరుగుదల, మరమ్మతుకు మద్దతు ఇస్తాయి. త్వరిత పోషకాహార అవసరాలకు ఇవి మంచి ఎంపిక కాగలవు. ప్రోటీన్ బార్‌లు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి, సంతృప్తికరమైన అనుభూతిని అందించడానికి సహాయపడతాయి. విటమిన్లు, ఖనిజాలు కలిపిన ఫోర్టిఫైడ్ ప్రోటీన్ బార్‌లలో అదనపు ప్రయోజనాలు ఉంటాయి.

### నష్టాలు:


ప్రోటీన్ బార్‌లలో తరచుగా అధిక కొవ్వు, చక్కెర, కృత్రిమ స్వీటెనర్లు ఉంటాయి. ఇవి అధికంగా ప్రాసెస్ చేయబడినవి. ఇవి పూర్తిగా సమతుల్యమైన భోజనం కాదు, దీర్ఘకాలికంగా భోజన ప్రత్యామ్నాయంగా ఉపయోగించకూడదు. అధిక ప్రోటీన్ తీసుకోవడం వల్ల కండరాలు ఎక్కువగా అభివృద్ధి చెందవు. బదులుగా, ఇది కాలేయం, మూత్రపిండాలపై ఒత్తిడిని కలిగించవచ్చు, నిర్జలీకరణ ప్రమాదాన్ని పెంచుతుంది. పిల్లలకు వీటిని రికమెండ్ చేయరు.

## భారత్‌కు కొత్త సవాల్.. పిల్లల్లో చాపకింద నీరులా ఆ వ్యాధి.. నగరాల్లోని చిన్నారులపైనే పంజా

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.2 మిలియన్ల మంది (0-19 ఏళ్లలోపు) టైప్ 1 మధుమేహంతో సతమతమవుతుండగా, ఇందులో భారత్ వాటా గణనీయంగా ఉంది. దేశంలో ఈ పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. చిన్నపిల్లల్లో టైప్ 1 మధుమేహం కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, దీనిపై అవగాహన, అందుబాటులో ఉన్న వనరులు ఇప్పటికీ పరిమితంగానే ఉన్నాయి. టైప్ 1 మధుమేహం అనేది ఒక స్వయం ప్రతిరక్షక వ్యాధి. దీనిలో ప్యాంక్రియాస్ చాలా తక్కువ లేదా అసలు ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు. ఇది టైప్ 2 మధుమేహంలా జీవనశైలి కారకాలతో ముడిపడి ఉండదు. తరచుగా పిల్లలు, టీనేజర్స్‌లో ఇది బయటపడుతుంది. అంతర్జాతీయ డయాబెటిస్ ఫెడరేషన్ (ఐడీఎఫ్) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 0-19 సంవత్సరాల వయస్సు గల దాదాపు 1.2 మిలియన్ల మంది దీని బారిన పడ్డారు. ఇందులో భారతదేశం గణనీయమైన వాటాను కలిగి ఉంది. భారతదేశంలో సుమారు లక్ష మందికి పైగా పిల్లలు టైప్ 1 మధుమేహంతో జీవిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో దీని ప్రాబల్యం గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణాల్లో ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఉదాహరణకు, హర్యానాలోని కర్నాల్‌లో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి లక్ష మందికి 26.6 మందికి ఈ వ్యాధి ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇది 4.27 మందిగా ఉంది.

### లక్షణాలు ఇలా ఉంటున్నాయి..

ముంబైకి చెందిన 16 ఏళ్ల విద్యార్థి ఆరవ్ మెహతా మాట్లాడుతూ, టైప్ 1 మధుమేహంతో జీవించడం అనేది ఎప్పుడూ సిద్ధంగా ఉండటమే అని తెలిపారు. "నా ఫోన్ మాదిరిగానే నా ఇన్సులిన్ కిట్‌ను కూడా ఎప్పుడూ నా వెంట తీసుకెళ్తాను. ఇది నా జీవితంలో ఒక భాగమైపోయింది" అని ఆరవ్ పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లోని బీజే మెడికల్ కాలేజ్ అధ్యయనం ప్రకారం, టైప్ 1 మధుమేహం ఉన్న పిల్లల్లో 81.4% కేసులలో అధిక మూత్రవిసర్జన (పాలియూరియా), అధిక దాహం (పాలిడిప్సియా) లక్షణాలు కనిపించాయి. "టైప్ 1 మధుమేహం యొక్క ప్రారంభ నిర్ధారణ ప్రాణాలను కాపాడుతుంది. వివరించలేని బరువు తగ్గడం లేదా అధిక దాహం వంటి సంకేతాలను తల్లిదండ్రులు ఎప్పుడూ విస్మరించకూడదు" అని డయాబెటాలజిస్ట్ డాక్టర్ సమీర్ మల్హోత్రా అన్నారు.



### చికిత్స, క్యూర్ ఎలా ఉంటుంది..

ప్రతిరోజూ అనేక ఇంజెక్షన్లు తీసుకోవడం లేదా ఇన్సులిన్ పంపులను ఉపయోగించడం. సరైన స్థాయిలను నిర్వహించడానికి క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర స్థాయిలను తనిఖీ చేసుకోవడం. కార్బోహైడ్రేట్లు నియంత్రించబడిన సమతుల్య భోజనం తీసుకోవడం. ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటివి చేయాలి.

### భారత్ ఎదుర్కొంటున్న సవాళ్లు

పిల్లలకు మధుమేహం వస్తుందని చాలా మందికి తెలియదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఇన్సులిన్, పర్యవేక్షణ పరికరాలు, శిక్షణ పొందిన ఆరోగ్య నిపుణుల అందుబాటు సరిగా లేదు. జీవితకాల ఇన్సులిన్ థెరపీ, పర్యవేక్షణ ఖర్చు చాలా కుటుంబాలకు భరించలేని భారంగా మారుతోంది. పిల్లలు సామాజిక వివక్షను ఎదుర్కొని, భావోద్వేగ, మానసిక ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది.

పరిష్కార మార్గాలు

టైప్ 1 మధుమేహం లక్షణాలు, దానిని ఎలా నిర్వహించాలో ప్రజలకు అర్థం చేసుకోవడానికి అవగాహన ప్రచారాలు సహాయపడతాయి. దేశవ్యాప్తంగా ఆరోగ్య సేవలను మెరుగుపరచాలి, తద్వారా ఇన్సులిన్, రక్తంలో చక్కెర పర్యవేక్షణ సాధనాలు సులభంగా అందుబాటులో ఉంటాయి. పిల్లలలో మధుమేహాన్ని త్వరగా గుర్తించి, చికిత్స చేయడానికి వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. కుటుంబాలకు అవసరమైన సహాయం లభించేలా చూసుకోవడానికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో టైప్ 1 మధుమేహాన్ని చేర్చాలని నిపుణులు సూచిస్తున్నారు.

# విటమిన్ బి 12 లోపంతో బాధపడుతున్నారా ఈ ఒక్క వస్తువును పెరుగుతో కలిపి తినండి..



మన ఆరోగ్యానికి విటమిన్లు, మినరల్స్ అవసరం తప్పనిసరి. విటమిన్ల లోపం కారణంగా తీవ్ర అనారోగ్యాల బారినపడాల్సి వస్తుంది. శరీరానికి అత్యంత అవసరమైన సూక్ష్మ పోషకాల్లో విటమిన్ బి12 ఒకటి. విటమిన్ బి 12 మన శరీరానికి చాలా ముఖ్యమైనది. ఇది నీటిలో కరిగే విటమిన్. రక్తహీనత నుంచి మతిమరుపు వరకు.. నరాల బలహీనత నుంచి డిప్రెషన్ వరకు ఎన్నో రకాలుగా ఇది మనల్ని ప్రభావితం చేస్తుంది. మన శరీరంలో విటమిన్ బి 12 తగినంత లేకపోతే అనేక సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది. ముఖ్యంగా అరికాళ్లు, అరచేతుల తిమ్మిర్లు ఎక్కువగా వస్తుంటాయి. అయితే, దీనిని భర్తీ చేసేందుకు తగిన ఆహారాన్ని తీసుకోవచ్చు. అయితే దీన్ని పెంచుకోవడానికి ఆహారంలో ఏయే అంశాలు చేర్చుకోవాలో చాలా మందికి తెలియదు. కాబట్టి, అందుకు అవసరమైన ఆహారాలేంటో తప్పనిసరిగా తెలుసుకోవాల్సి ఉంటుంది. పెరుగులో కొంత మొత్తంలో విటమిన్ బి 12 ఉంటుంది. కానీ మీరు దానికి పోషక ఈస్ట్ జోడించినప్పుడు, ఇందులోని బి 12 మరింత ఎక్కువ అవుతుంది. ముఖ్యంగా శాకాహారులకు ఇది ఎంతో మేలు చేస్తుంది. పోషక ఈస్ట్ అనేది ప్రత్యేక ఆహార-గ్రేడ్ ఈస్ట్ నుండి తయారైన పసుపురంగు పొడి. దీనికి కృత్రిమంగా విటమిన్ బి12 కలుపుతారు. ఇది జున్ను వలె రుచిగా ఉంటుంది. మరియు మార్కెట్లో సులభంగా లభిస్తుంది. మీరు 1 కప్పు పెరుగులో 1 టీస్పూన్ పోషక ఈస్ట్ తీసుకోవచ్చు. దీన్ని బ్రేక్ ఫాస్ట్ లేదా లంచ్ తో తీసుకోవచ్చు. రుచిని పెంచడానికి మీరు కొద్దిగా నల్ల ఉప్పు లేదా కాల్చిన జీలకర్రను జోడించవచ్చు. రోజూ పెరుగులో 1-2 టీస్పూన్ల న్యూట్రీషియన్ ఈస్ట్ కలిపి తీసుకుంటే సరిపోతుంది. ఇది మీ రోజువారీ విటమిన్ బి 12 అవసరాన్ని చాలావరకు నెరవేరుస్తుంది.

**బహిరంగంగా ధూమపానం చేస్తే రూ.13,000 ఫైన్ కట్టాల్సిందే...!**

మేకప్ లేకుండా చూసుడు కష్టమే..! ఎయిర్‌పోర్టులో మహిళకు వింత అనుభవం

అలాంటి మెసేజ్‌లతో జర భద్రం..! హైదరాబాద్ జలమండలి అలెర్ట్..

అమెరికా స్పెల్లింగ్ బీ పోటీల్లో భారత సంతతి బాలుడి ఘన విజయం..

అయితే, ఇది ప్రత్యేకించి మీరు మాంసం, చేపలు తినకపోతే. ఈ మిశ్రమం విటమిన్ బి 12 లోపాన్ని తొలగిస్తుంది. ఇది అలసట, బలహీనత మరియు మతిమరుపు వంటి సమస్యలను తగ్గిస్తుంది. పెరుగు ప్రోబయోటిక్ కాబట్టి ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మీకు ఈస్ట్ అలెర్జీ ఉంటే లేదా మీరు ఏదైనా ప్రత్యేక మందులు తీసుకుంటుంటే, వైద్యుడిని అడిగిన తర్వాత మాత్రమే తీసుకోండి. పెరుగులో లాక్టోస్ ఉంటుంది, కాబట్టి లాక్టోస్ అసహనం ఉన్నవారు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతిరోజూ పెరుగు మరియు పోషక విలువలు తీసుకోవడం ద్వారా, మీ శరీరంలో విటమిన్ బి 12 స్థాయి క్రమంగా మెరుగుపడుతుంది. శాకాహారులు బి 12 పొందడానికి ఇది సరళమైన, చౌకైన మరియు ప్రభావవంతమైన మార్గం.

# ఉలవలు తింటే ఇన్ని లాభాలా


ఉలవలు జీర్ణ ప్రక్రియను మెరుగుచేస్తాయి. మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణవ్యవస్థ సమస్యలను నివరిస్తుంది. కిడ్నీల్లో రాళ్ల సమస్యతో బాధపడేవారికి ఉలవలు ఎంతో బాగా ఉపయోగపడతాయి. బరువు తగ్గాలనుకునే వారికి చక్కటి ఔషదంలా ఉపయోగపడతాయి. కఫం సమస్యలు కూడా



రావు.దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవలు ఆకలిని పెంచుతాయి. పిల్లలకు ఉలవులు పెడితే మంచిది. ఉలవలు ఎంతో ఆరోగ్యకరం. వీటిని క్రమంగా తీసుకోవటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. ఉలవల్లో ప్రోటీన్లు, ఐరన్, క్యాల్షియం, ఫాస్పరస్, ఫైబర్ అధికంగా ఉంటాయి. వీటిని తీసుకోవటం వల్ల పోషకాహార లోపం సమస్యను అధిగమించవచ్చు. శరీరంలోని చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతాయి. ఉలవలు తీసుకోవడం వల్ల అధిక ఫైబర్ కంటెంట్ లభిస్తుంది. ఫలితంగా మలబద్దకం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం దొరుకుతుంది. మన ఆరోగ్యానికి అవసరమైన అనేక పోషకాలు ఉలవలలో పుష్కలంగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఫైబర్ ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, పాస్పరస్, జింక్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉన్నాయి. దీనిలో యాంటీ-అడిపోజెనిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ-హైపర్గ్లైసీమిక్, యాంటీ-హైపర్ కొలెస్ట్రాలెమిక్ లక్షణాలు ఉన్నాయి. చలికాలంలో ఉలువలు తీసుకుంటే%ాా% శ్వాస సమస్యలు తగ్గుతాయి. కఫం సమస్యలు కూడా రావు.దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవలు ఆకలిని పెంచుతాయి. పిల్లలకు ఉలవులు పెడితే మంచిది. ఉలువలను డైట్ లో చేర్చుకోవటం వల్ల మూత్రాశయ సమస్యలు తగ్గుతాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. వీటిని డైట్ లో చేర్చుకోవటం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. ఉలవలు జీర్ణ ప్రక్రియను మెరుగుచేస్తాయి. మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణవ్యవస్థ సమస్యలను నివరిస్తుంది. కిడ్నీల్లో రాళ్ల సమస్యతో బాధపడేవారికి ఉలవలు ఎంతో బాగా ఉపయోగపడతాయి. బరువు తగ్గాలనుకునే వారికి చక్కటి ఔషదంలా ఉపయోగపడతాయి.

## ఈ రెండు అలవాట్లతో శరీరం

# షెడ్డుకే మానకపోతే మరణమే..



సిగరెట్ పొగ అయినా, గుట్కా వ్యసనం అయినా.. ప్రతి రకమైన పొగాకు శరీరానికి విషం కంటే తక్కువేం కాదు.. కానీ ధూమపానం మరింత ప్రమాదకరమా లేదా పొగలేని పొగాకు నమలడం కొంత బెటరేమో.. అనే ప్రశ్న చాలా మంది ప్రజల మనస్సులో తలెత్తుతుంటుంది.. అయితే.. నిపుణుల అబి సిగరెట్ పొగ అయినా, గుట్కా వ్యసనం అయినా.. ప్రతి రకమైన పొగాకు శరీరానికి విషం కంటే తక్కువేం కాదు.. కానీ ధూమపానం మరింత ప్రమాదకరమా లేదా పొగలేని పొగాకు నమలడం కొంత బెటరేమో.. అనే ప్రశ్న చాలా మంది ప్రజల మనస్సులో తలెత్తుతుంటుంది.. అయితే.. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రెండు అలవాట్లు ప్రాణాంతకమే.. కానీ వాటి ప్రమాదాలు శరీరానికి వివిధ మార్గాల్లో హాని కలిగిస్తాయి. వివిధ రూపాల్లో దొరుకుతున్న పొగాకు.. శరీరాన్ని ఎలా అనారోగ్యానికి గురి చేస్తుంది..? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం.. ప్రపంచవ్యాప్తంగా నేడు (మే 31) ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. దీని ద్వారా పొగాకు వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. పొగాకు ఆరోగ్యానికి ఎలా ప్రమాదకరం.. అనేది ఈ కథనంలో తెలుసుకోండి.. సిగరెట్లు, బీడీలు, హుక్కా వంటి పొగాకు ఉత్పత్తులలో ఉండే పొగ ఊపిరితిత్తులకు ప్రత్యక్ష నష్టం కలిగిస్తుంది. ఇందులో ఉండే టార్, నికోటిన్ కార్బన్ మోనాక్సైడ్ వంటి విషపూరిత అంశాలు ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు మాత్రమే కాకుండా గుండె జబ్బులు, స్ట్రోక్, %జూాణ% వంటి ప్రాణాంతక వ్యాధులకు కూడా కారణమవుతాయి. పొగాకు పొగలో 7,000 కంటే ఎక్కువ రసాయనాలు ఉంటాయి.. వాటిలో చాలా విషపూరితమైనవి.. కనీసం 70 క్యాన్సర్‌కు కారణమవుతాయి.

**పొగాకు పొగ శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది?**

పొగాకు పొగలో ఉండే తారు ఊపిరితిత్తుల పొరను దెబ్బతీస్తుందని, దీని కారణంగా శ్లేష్మం.. ధూళి బయటకు రాలేవని.. ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరుగుతుందని ఆంకాలజిస్ట్ డాక్టర్ డాక్టర్ పునీత్ గుప్తా వివరించారు. గుట్కా, పాన్ మసాలా, ఖైనీ వంటి పొగాకు ఉత్పత్తులను నమలడం వల్ల నోరు, నాలుక, గొంతు క్యాన్సర్ వస్తుంది. వాటిలో ఉండే నైట్రోసమైన్‌లు పాలీసైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్‌లు వంటి క్యాన్సర్ కారక అంశాలు ను దెబ్బతీయడం ద్వారా కణాలలో ఉత్పరివర్తనాలకు కారణమవుతాయి. భారతదేశంలో దాదాపు 90 శాతం నోటి క్యాన్సర్ కేసులు పొగలేని పొగాకు వల్ల సంభవిస్తున్నాయి. దీనితో పాటు, ఇది అన్నవాహిక, గొంతు, క్లోమ క్యాన్సర్‌కు కూడా ప్రధాన కారణం.

**సెకండ్‌హ్యాండ్ పొగ కుటుంబ సభ్యులకు ప్రమాదం**

సెకండ్ హ్యాండ్ పొగ అంటే పొగాకును పీల్చడం ద్వారా వచ్చే పొగను ఇతరులు పీల్చడం. దీనిని పాసివ్ స్మోకింగ్ అని కూడా అంటారు. ధూమపానం.. ధూమపానం చేసేవారిని మాత్రమే కాకుండా అతని చుట్టూ ఉన్నవారిని కూడా ప్రమాదంలో పడేస్తుంది. ఇంట్లో వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలలో సెకండ్‌హ్యాండ్ పొగ క్యాన్సర్, ఉబ్బసం, ఊపిరితిత్తుల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.

**పొగాకు ధూమపానం వల్ల కలిగే ప్రమాదాలు ఏమిటి (ఉదా: బీడీ, సిగరెట్, హుక్కా, సిగార్)..**

ఊపిరితిత్తుల క్యాన్సర్ (90% కేసులు)

క్రానిక్ బ్రోన్కైటిస్, ఎంఫిసెమా, జూాణ

గుండె జబ్బులు (గుండెపోటు, స్ట్రోక్)

సెకండ్‌హ్యాండ్ పొగ ఇతరులకు కూడా హాని కలిగిస్తుంది.

పొగ శరీరంలోని దాదాపు ప్రతి భాగాన్ని ప్రభావితం చేస్తుంది.

**ఎవరికి ఎక్కువ ప్రమాదకరం?**

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సిగరెట్ తాగడం.. పొగాకు నమలడం.. రెండు రూపాలు సమానంగా ప్రాణాంతకం. ఒకే తేడా ఏమిటంటే ధూమపానం ప్రభావాలు మొత్తం శరీరంపై త్వరగా కనిపిస్తాయి.. అయితే పొగలేని పొగాకు నోరు గొంతు నుండి ప్రారంభించి శరీరాన్ని నెమ్మదిగా నాశనం చేస్తుంది. పొగాకు ఏ రూపంలో వినియోగించినా, అది గుండె, ఊపిరితిత్తులు.. శరీరంలోని ప్రతి కణాన్ని ప్రభావితం చేస్తుంది. దానిని వదిలివేయడమే ఉత్తమ పరిష్కారమని నిపుణులు చెబుతున్నారు.

# BSNL నుంచి న్యూ ఇయర్ గిఫ్ట్.. ఒక నెల ఫ్రీ ఇంటర్నెట్.. అతి చవక ధరకే కనెక్షన్




బీఎస్ఎన్ఎల్ తమ కస్టమర్లకు న్యూ ఇయర్ ఆఫర్ తీసుకొచ్చింది. అతి తక్కువ ధరకే హై స్పీడ్ వైఫై ప్లాన్‌ను ప్రకటించింది. ఈ ప్లాన్‌తో అత్యంత చౌక ధరకే ఇంటర్నెట్ సౌకర్యం పొందవచ్చు. అలాగే అతి తక్కువ ధరలో టీవీ ఛానెల్స్ వీక్షించే ప్లాన్ కూడా తెచ్చింది. కేంద్ర ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ మొబైల్ నెట్‌వర్క్ సేవలే కాకుండా బ్రాడ్‌బ్యాండ్ సేవలు కూడా అందిస్తున్న విషయం తెలిసిందే. చౌకైన ధరలకే వైఫై ప్లాన్లను అందిస్తోంది. ప్రైవేట్ బ్రాడ్‌బ్యాంక్ ప్లాన్ల ధరలు అధికంగా ఉంటాయి. రూ.500 నుంచి వైఫై ప్లాన్లు ప్రారంభమవుతాయి. కానీ బీఎస్ఎన్ఎల్ తక్కువ ధరలో హైస్పీడ్ బ్రాడ్‌బ్యాంక్ కనెక్షన్లను అందిస్తోంది. దీంతో బీఎస్ఎన్ఎల్ వైఫై కనెక్షన్ తీసుకునేవారి సంఖ్య పెద్ద మొత్తంలో ఉంటుంది. ఎప్పటికప్పుడు బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లపై ఆఫర్లు ప్రకటిస్తున్న బీఎస్ఎన్ఎల్.. న్యూఇయర్ సందర్భంగా బంపర్ ఆఫర్ ప్రకటించింది.

**రూ.399కే బేసిక్ ప్లాన్**

బీఎస్ఎన్ఎల్ తాజాగా రూ.399కే బేసిక్ ఫైబర్ ప్లాన్ తీసుకొచ్చింది. ఈ ప్లాన్ తీసుకున్నవారికి తొలి నెల ఫ్రీగా సర్వీస్ లభిస్తుంది. ఇక తర్వాత మూడు నెలల పాటు వైఫై రీఛార్జ్‌పై రూ.100 డిస్కౌంట్ అందిస్తుంది. ఈ ప్లాన్‌లో 60 ఎంబీపీఎస్ వరకు ఇంటర్నెట్ స్పీడ్ లభించడంతో పాటు నెలకు 3300 బీజీ డేటా పొందవచ్చు. 18004444 నంబర్‌కు వాట్సప్ ద్వారా '%ఎఱ% అని మెస్సేజ్ పంపడం ద్వారా మీరు ఈ ప్లాన్ పొందవచ్చు. గతంలో ఈ ప్లాన్ ధర రూ.499 ఉండగా.. ఇప్పుడు న్యూ ఇయర్ ఆఫర్ కింద రూ.399కి తగ్గించారు. 3300జీబీ వరకు 60 ఎంబీపీఎస్ ఇంటర్నెట్ స్పీడ్ వస్తుంది. ఆ తర్వాత 4 ఎంబీపీఎస్ స్పీడ్ పొందవచ్చు.

**రూ.61 రీఛార్జ్‌తో వెయ్యి ఛానెల్స్**

ఇక బీఎస్ఎన్ఎల్ ప్రీమియమ్ ప్యాక్ తీసుకొచ్చింది. దీని ద్వారా సెటాప్ బాక్స్ అవసరం లేకుండా టీవీ ఛానెల్స్ చూడవచ్చు. కేవలం రూ.61 రీఛార్జ్‌తో వెయ్యి ఛానెల్స్ చూడవచ్చు. అలాగే రూ.151తో లైట్ ప్లే హెచ్‌డీ ప్లాన్ అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా మీరు హెచ్‌డీ ఛానెల్స్‌ను చూడవచ్చు. ఈ సర్వీస్ యాక్టివ్ చేసుకోవాలంటే 1800 444 నెంబర్‌కు వాట్సప్ ద్వారా మెస్సేజ్ చేయాలి.

# కేంద్రం కీలక నిర్ణయం.. మారనున్న ఇన్‌కమ్ ట్యాక్స్ రూల్స్.. అమల్లోకి కొత్త ఐటీ చట్టం




కొత్త ఐటీ చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ఎప్పటినుంచో ప్రయత్నాలు చేస్తోంది. 1961లో అప్పటివరకు ఉన్నవాటిల్లో మార్పులు చేసి కొత్త చట్టం అమల్లోకి తెచ్చారు. ఇప్పుడు వాటిల్లో కూడా మార్పు చేసి సరికొత్త చట్టం తీసుకురానున్నారు. వచ్చే ఏడాది నుంచి ఈ చట్టం అమలు చేయనున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నెల 19వ తేదీ వరకు జరగనున్న సమావేశాల్లో పలు కీలక బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించనుంది. మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేసి కొత్త చట్టాన్ని తీసుకొచ్చే కీలక బిల్లుతో పాటు మరికొన్ని బిల్లులను ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలో కొత్త ఆదాయపు పన్ను చట్టం ఎప్పటినుంచి అమలు చేస్తారనేది చర్చనీయాంశంగా మారింది. ఆదాయపు పన్ను చట్టం 2025 ఇప్పటికే పార్లమెంట్ ఆమోదం పొందగా.. కొత్త ఏడాది ఏప్రిల్ నుంచి అమల్లోకి రానుంది. ఈ చట్టంలో ఏవేం ప్రత్యేకలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**సెక్షన్లు తగ్గింపు**


గతంలో ఆదాయపు పన్ను చట్టంలో ఉన్న 47 చాప్టర్లను 23కి తగ్గించారు. అలాగే 819 సెక్షన్లను 536కి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇక షెడ్యూల్ సంఖ్య 16కి పరిమితం చేశారు. సెక్షన్ 10లో ఉన్న అన్ని మినహాయింపులను షెడ్యూల్స్‌లో చేర్చారు. వాడుకలో లేని పదాలను ఇప్పుడు తొలగించారు. ఇక ఇప్పటివరకు ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించేటప్పుడు ఆర్థిక సంవత్సరం సెలక్ట్ చేసేటప్పుడు కన్‌ఫ్యూజన్ ఉండేది. అస్సెస్సుమెంట్ ఇయర్, ఫైనాన్సియల్ ఇయర్ వంటివి ఉండేవి. వీటి విషయాల్లో చాలా తికమక ఉండేది. కానీ ఇక నుంచి పన్ను సంవత్సరం అనేది పదం ఉపయోగించన్నారు. ఇక టీడీఎస్ అన్ని అంశాలను ఒకే సెక్షన్‌లో చేర్చారు. అలాగే ఇప్పటివరకు ఐటీ రైడ్స్ అంటే ఆఫీసులు, ఇళ్లు వాటిని ఎంచుకునేవారు. ఇకపై ఈమెయిల్స్, సోషల్ మీడియా అకౌంట్లు, క్లౌడ్ సర్వర్లు అనసీ చెక్ చేయనున్నారు.

**పాత పదజాలానికి ఎండ్ కార్డ్**

ఇన్‌కమ్ ట్యాక్స్‌లో ఉపయోగించే పాత పదజాలానికి బదులు ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా కొత్త పదజాలాన్ని అందుబాటులోకి తెచ్చారు. అలాగే క్రిప్టో, వర్చువల్, డిజిటల్ కరెన్సీకి కూడా హక్కులు వచ్చేలా కొత్త ఐటీ చట్టం రూపొందించారు. ఇక ఐటీ అధికారులకు రైడ్స్ విషయంలో విస్తృత అధికారులు కల్పించారు. ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి ఐటీ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నారు.

# యూపీఐ యాప్స్ వాడేవారికి హెచ్చరిక.. ఇలాంటివి జరిగితే డబ్బులు పంపించకండి..

ఇటీవల సైబర్ మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. సైబర్ నేరగాళ్లు వినూత్న పద్దతుల్లో జనాల్ని మోసం చేస్తున్నారు. యూపీఐ యాప్స్‌లో నకిలీ అకౌంట్లను సృష్టించి మోసం చేస్తున్నారు. దీంతో యూపీఐ యాప్స్‌లో ఎవరికైనా తెలియని వ్యక్తికి డబ్బులు పంపించేటప్పుడు జాగ్రత్తలు అవసరం. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు చూద్దాం. ప్రస్తుతం డిజిటల్ యుగం నడుస్తోంది. అన్నీ సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి వచ్చేశాయి. ఏ సర్వీస్ కావాలన్నా మొబైల్ ద్వారా ఇంటి నుంచే చేసుకునే వెసులుబాటు లభించింది. టెక్నాలజీని ఉపయోగించుకోవడంలో బ్యాంకింగ్ రంగం ముందు వరుసలో ఉంది. కస్టమర్లను ఆన్‌లైన్ ద్వారా అన్నీ సేవలు అందిస్తున్నాయి. అకౌంట్ ఓపెనింగ్ దగ్గర నుంచి నగదు లావాదేవీలు, క్రెడిట్ కార్డు, లోన్ సేవలు అన్నీ ఆన్‌లైన్ ద్వారానే అందిస్తున్నాయి. దీని వల్ల బ్యాంక్‌కు వెళ్లి క్యూలైన్‌లో నిల్చోవాల్సిన అవసరం తప్పింది. మొబైల్ నుంచి సులువుగా బ్యాంక్ సేవలన్నీ పొందుతున్నారు. ఇక యూపీఐ రాకతో డిజిటల్ ట్రాన్సాక్షన్లు మరింతగా పెరిగాయి. ఒక నిమిషంలోనే ఎవరికైనా నగదు పంపించుకోవడం లేదా స్వీకరించడం, బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం లాంటి ఫీచర్లు ఉండటంతో యూపీఐ యాప్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయింది. డిజిటల్ లావేదేవీలు పెరిగిన క్రమంలో సైబర్ నేరగాళ్లు తమ మోసాలకు దీనిని అడ్డాగా




మార్చుకుంటున్నారు. ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతూ సులువుగా డబ్బులు కొట్టేస్తున్నారు. బ్యాంక్ ఓటీపీలు, కేవైసీ అప్డేట్, యూపీఐ యాప్స్ పేరుతో లక్షల సొమ్ము కొల్లగోడుతున్నారు. డిజిటల్ పేమెంట్ మోసాల బారిన పడి దేశంలో లక్షల మంది తమ సొమ్మును

# ఐసీఐసీఐ కస్టమర్లకు బిగ్ అలర్ట్.. జనవరి నుంచి కొత్త రూల్స్.. వాటిపై అదనంగా ఛార్జీలు..




ఐసీఐసీఐ క్రెడిట్ కార్డు వాడుతున్నారా..? అయితే మీకు అలర్ట్. జనవరి నుంచి ట్రాన్సాక్షన్లు, రివార్డ్ పాయింట్లు, సర్వీస్ ఛార్జీలపై పలు మార్పులు చోటుచేసుకోనున్నాయి. జనవరి 15 నుంచి ఈ కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. దీంతో క్రెడిట్ కార్డ్ వాడేవారు ముందే తెలుసుకోండి.. త్వరలో న్యూ ఇయర్ వస్తుండటంతో బ్యాంకులు తమ సర్వీసులకు సంబంధించి పలు మార్పులు చేస్తున్నాయి. బ్యాంకింగ్ సర్వీసులపై కొత్త ఏడాది నుంచి కొత్త రూల్స్‌ను అమలు చేసేందుకు రెడీ అవుతున్నాయి. క్రెడిట్ కార్డ్, ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లు, యూపీఐ ఛార్జీలకు సంబంధించి కొత్త మార్పులు తీసుకొచ్చేందుకు బ్యాంకులు రెడీ అవుతున్నాయి. ఈ క్రమంలో దేశంలోనే ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ అయిన ఐసీఐసీఐ బ్యాంక్ తమ కస్టమర్లకు కీలక ప్రకటన విడుదల చేసింది. ఐసీఐసీఐ కోరల్ రూపే క్రెడిట్ కార్డ్ ఉపయోగించేవారికి క్రెడిట్ కార్డు ఛార్జీలు, రివార్డ్ పాయింట్స్‌లో పలు మార్పులు చేసింది.

**కొత్త ఛార్జీలు**

క్రెడిట్ కార్డు ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లపై విధించే ఛార్జీలలో మార్పులు చేసింది. డ్రీమ్11, రమ్మీ కల్చర్, జంగ్లీ, %వీూా% వంటి ప్లాట్‌ఫామ్‌లలో నిర్వహించే లావాదేవీలపై 2 శాతం ఛార్జీ విధించనుంది. అలాగే అమెజాన్ పే,పేటీఎం, మోబిక్విక్, ఫ్రీఛార్జ్, ఓలా మనీ లాంటి థర్డ్ పార్టీ వాలెట్లలో క్రెడిట్ కార్డుల నుంచి డబ్బులు యాడ్ చేయాలంటే చార్జీలు విధించనుంది. రూ. 5 వేల కంటే ఎక్కువ నగదు ట్రాన్సక్షన్లపై 1 శాతం ఛార్జీ వసూలు చేయనుంది. ఇక ట్రాన్స్‌పోర్టేషన్ మర్చంట్ కేటగిరీ కోడ్ రూ.50 వేలు దాటిన ట్రాన్సాక్షన్లకు 1 శాతం ఛార్జీ విధించనుంది. వచ్చే ఏడాది జనవరి 15వ తేదీ నుంచి వీటిని అమల్లోకి తీసుకురానున్నట్లు ఐసీఐసీఐ బ్యాంక్ తెలిపింది.

**క్రెడిట్ కార్డు బిల్లు**

ఇక క్రెడిట్ కార్డ్ బిల్లును బ్యాంక్‌కు వెళ్లి చెల్లించాలనుకుంటే.. ప్రతి చెల్లింపు లావాదేవీకి రూ.150 వసూలు చేస్తారు. ఇక విదేశాల్లో భారత కరెన్సీలో నిర్వహించే ప్రతి లావాదేవీకి లేదా దేశంలోనే విదేశీ దేశంలో నమోదు చేసుకున్న వ్యాపారులతో భారత కరెన్సీలో నిర్వహించే లావాదేవీలకు రుసుము వర్తిస్తుంది.

# మతిపోగొట్టే రాబడి ఇస్తున్న గోల్డ్ ఇటీఎఫ్‌లు..! 2026లో మరింత పెరిగే అవకాశం ఉందా అంటే..?




బంగారం, వెండి ధరలు 2025లో భారీ రాబడిని అందించాయి, ముఖ్యంగా గోల్డ్ లు 72 శాతం పైగా లాభపడ్డాయి. స్టాక్, క్రిప్టో మార్కెట్లను మించిపోయాయి. ప్రపంచ వడ్డీ రేట్ల తగ్గింపులు, బలహీనమైన డాలర్, కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లతో బంగారం 'సేఫ్ హెవెన్'గా మారింది. బంగారం, వెండి ధరలు ఈ ఏడాది ఎలా పెరిగాయో అందరికీ తెలిసిందే. బంగారంపై పెట్టుబడి పెట్టిన వారికి భారీ రాబడి అందించాయి. ఈ సంవత్సరం అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఆస్తులుగా ఉద్భవించాయి. ఇవి స్టాక్, క్రిప్టో మార్కెట్ల నుండి వచ్చే రాబడిని మించిపోయాయి. 2025లో బంగారం పెరుగుదల పెట్టుబడిదారులను ఈ మార్కెట్ వైపు ఆకర్షించింది ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్వరుసగా ఏడవ నెలలోనూ పెట్టుబడులు పెరిగాయి. డేటా ప్రకారం.. నవంబర్‌లో బంగారు లపై పెట్టుబడిదారుల ఆసక్తి బలంగా ఉంది. రూ.3,741 కోట్ల నికర పెట్టుబడులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం ఉత్తమ పనితీరు కనబరిచిన బంగారు లు 72 శాతం కంటే ఎక్కువ రాబడిని అందించాయి, పెట్టుబడిదారులకు వాటి ఆకర్షణను మరింత పెంచాయి. ఛాయిస్ వెల్త్ రిసెర్చ్ అండ్ ప్రొడక్షన్ విభాగాధిపతి అక్షత్ గార్గ్ మింట్ నివేదికలో మాట్లాడుతూ.. ర్యాలీ నిస్సందేహంగా బలంగా ఉందని, దీనికి మార్కెట్ వాతావరణం కొంతవరకు కారణమని అన్నారు. ప్రపంచ వడ్డీ రేటు తగ్గింపులను ఊహించి, సురక్షితమైన స్థలాలను వెతుక్కుంటూ పెట్టుబడిదారులు %జుఖీ%లలోకి డబ్బును కుమ్మరించారు. దీనితో బంగారం ధరలు సాధారణం కంటే పెరిగాయి. అయితే డిమాండ్ వాతావరణం, బలమైన మద్దతు అలాగే ఉందని గార్గ్ స్పష్టం చేశారు, ఎందుకంటే కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలు చేస్తూనే ఉన్నాయి, డాలర్ బలహీనంగా ఉంది. బలహీనమైన డాలర్ ఇతర కరెన్సీలను కలిగి ఉన్నవారికి బంగారాన్ని చౌకగా చేస్తుంది. ఇంకా కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తాయని భావిస్తున్నారు, దీనివల్ల వడ్డీ లేని బంగారాన్ని మరింత ఆకర్షణీయంగా మారుస్తుంది.

# వెండి ధర రూ.2.50 లక్షలకు చేరుతుందా..? ఆర్థిక నిపుణుల అంచనా ఎలా ఉందంటే?




గత కొన్ని నెలలుగా బంగారం, వెండి ధరలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఈ ఏడాది వెండి ధర 120 శాతం పెరిగి, రూ.2 లక్షల మార్కును దాటి, 46 సంవత్సరాల రికార్డును బద్దలు కొట్టింది. సౌరశక్తి, ఇతర పారిశ్రామిక రంగాలలో డిమాండ్, పెట్టుబడిదారులు వెండిని సురక్షిత ఆస్తిగా చూడటం దీనికి కారణం. గత కొన్ని నెలలుగా బంగారం, వెండి ధరలు బాగా పెరుగుతున్నాయి. మధ్యలో కాస్త హెచ్చుతగ్గులకు కూడా గురయ్యాయి. ఈ సంవత్సరం వెండి ధర బంగారం కంటే ఎక్కువగా పెరిగింది. ఒక సంవత్సరంలో వెండి ధర దాదాపు 120 శాతం పెరిగింది. ఇప్పుడు ఇదే వెండి ధర వచ్చే ఏడాది రూ.2.5 లక్షలకు మించి ఉంటుందని భావిస్తున్నారు. డిసెంబర్ 12న దేశీయ మార్కెట్లో వెండి ధర కిలోకు రూ.2 లక్షలకు పైగా చేరుకుంది. వెండి ధర గత 46 సంవత్సరాల రికార్డును బద్దలు కొట్టింది. 1979 తర్వాత వెండి ధర ఇంత పెద్ద మొత్తంలో పెరగడం ఇదే మొదటిసారి. భవిష్యత్తులో కూడా వెండి ధర పెరుగుతూనే ఉంటుందని చెబుతున్నారు. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, రాబోయే సంవత్సరంలో వెండి ధర రూ.2 లక్షల 40 వేల నుండి రూ.2 లక్షల 50 వేల వరకు పెరగవచ్చు. అంటే, ప్రస్తుత ధరతో పోలిస్తే వచ్చే ఏడాది వెండి ధర 25 శాతం పెరగవచ్చు. ఎప్రస్తుతం వివిధ రంగాలలో బంగారం డిమాండ్ పెరిగింది. పారిశ్రామిక ప్రపంచంలో ఈ లోహాన్ని పెద్ద మొత్తంలో ఉపయోగిస్తున్నారు. మరోవైపు ప్రజలు వెండిని కూడా పెట్టుబడిగా చూస్తున్నారు. సౌరశక్తి రంగంలో గత నాలుగు సంవత్సరాలలో బంగారం డిమాండ్ నాలుగు రెట్లు పెరిగింది. 2020లో సౌరశక్తి రంగంలో వెండి డిమాండ్ 94.4 మిలియన్ ఔన్సులు. ఇప్పుడు 2024లో, అదే డిమాండ్ 243.7 మిలియన్ ఔన్సులకు పెరిగింది. అందువల్ల, భవిష్యత్తులో బంగారం ధర రూ.2.5 లక్షల (కిలోకు) వరకు పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు కూడా అంటున్నారు.

# కొత్త ఫోన్ కొనాలనుకుంటున్నారా? తక్కువ బడ్జెట్‌లో బెస్ట్ ఫీచర్లు కావాలంటే దీనిపై ఓ లుక్కేయాల్సిందే!




లావా తన అగ్ని 4 5%స్మార్ట్‌ఫోన్‌ను ఇండియాలో రూ.24,999 ధరకు విడుదల చేసింది. ఇది 1.5%ఖ-ూమీూజుణ 120 డిస్‌ప్లే, డైమెన్సిటీ 8350 చిప్‌సెట్, 50% కెమెరా, 5000% బ్యాటరీని కలిగి ఉంది.ఆధారిత ప్లాట్‌ఫారమ్‌తో క్లీన్ ఆండ్రాయిడ్ అనుభవాన్ని అందిస్తూ, బోల్డ్ సెకండరీ రియర్ డిస్‌ప్లేతో ప్రీమియం విభాగంలోకి అడుగుపెట్టింది. భారతీయ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ లావా తన అగ్ని 4 లాంచ్‌తో ప్రీమియం లైనప్‌ను విస్తరించింది. ఇండియాలో దీని ధర రూ.24,999 గా ఉంది. బోల్డ్ సెకండరీ రియర్ డిస్‌ప్లేతో వస్తోంది. లావా అగ్ని 4ని దాని కొత్త ఎయిర్ ప్లాట్‌ఫామ్ కింద క్లీన్, నియర్-స్టాక్ ఆండ్రాయిడ్ ఎక్స్‌పీరియన్స్,-ఆధారిత ఫీచర్లతో వర్క్‌సెంట్రల్ స్మార్ట్‌ఫోన్‌గా నిలబెట్టింది అగ్ని 4 5+ 6.67-అంగుళాల 1.5%ఖ-ూమీూజుణ% డిస్‌ప్లేను 120 రిఫ్రెష్ రేట్, 2,400 నిట్స్ వరకు పీక్ బ్రైట్‌నెస్, స్లిమ్ బెల్స్‌తో ఫ్లాట్ ప్యానెల్‌ను కలిగి ఉంది. ఈ డిస్ప్లే చాలా హుషారైనదిగా, స్పష్టంగా కనిపిస్తుంది. గేమింగ్, వీడియో స్ట్రీమింగ్/అతిగా చూడటానికి కచ్చితంగా అనుకూలంగా ఉంటుంది. ఇది మంచి ధ్వనిని అందించే, మల్టీమీడియా వినియోగాన్ని పెంచే డ్యూయల్ స్టీరియో స్పీకర్లతో కూడా వస్తుంది. లావా అగ్ని 4 ను మీడియాటెక్ డైమెన్సిటీ 8350 చిప్‌సెట్ శక్తివంతం చేస్తుంది, ఇది 4,300 లిక్విడ్ కూలింగ్ సిస్టమ్ ద్వారా సమర్థవంతమైన థర్మల్ మేనేజ్‌మెంట్ దీనికి ప్లస్‌పాయింట్. ఇది దాని విభాగంలో అత్యంత వేగవంతమైన స్మార్ట్‌ఫోన్‌లలో ఒకటి, ఇది సుదీర్ఘ గేమింగ్, రోజువారీ వినియోగం వంటి సామర్థ్యాలతో ఉంటుంది. 50% ప్రైమరీ కెమెరా, 8%్రా అల్ట్రా-వైడ్ కెమెరాతో డ్యూయల్ రియర్ కెమెరా సెటప్ ఉంది. ముందు భాగంలో 50% ఫ్రంట్ షూటర్‌ను కలిగి ఉంది. ఈ ఫోన్ 66% ఫాస్ట్ ఛార్జింగ్‌తో 5,000%ూూష్ట్ర% బ్యాటరీని కలిగి ఉంది.ోగొట్టుకుంటున్నారు. దీంతో మోసాల గురించి మీకు ముందే అవగాహన ఉంటే క్రిమినల్స్

# డెకాయిట్ కోసం భలే ప్లాన్

టాలీవుడ్ టాలెంటెడ్ హీరో అడివి శేష్, స్టార్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ కలిసి నటిస్తున్న సినిమా డెకాయిట్. స్పై థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఆడియన్స్ లో మంచి అంచనాలున్నాయి. షానీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ఉగాది, ఈద్ కానుకగా 2026 మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానున్నట్టు ఇప్పటికే మేకర్స్ వెల్లడించారు. డిసెంబర్ 18న డెకాయిట్ ట్రైలర్ వాస్తవానికి ఈ సినిమా డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా రిలీజవ్వాల్సింది కానీ కొన్ని కారణాల వల్ల సినిమాను వచ్చే ఏడాది మార్చి 19కి వాయిదా వేశారు. ఇదిలా ఉంటే తాజాగా మేకర్స్ ఈ సినిమాకు సంబంధించిన ఓ ముఖ్యమైన అప్డేట్ ను సోషల్ మీడియా ద్వారా అందించారు. డెకాయిట్ టీజర్ అప్డేట్ ను వెల్లడిస్తూ మేకర్స్ ఆడియన్స్ కు ఓ గుడ్‌న్యూస్ ను షేర్ చేశారు. వాలెంటైన్స్ డేకి మాస్ కా దాస్ గిఫ్ట్.. ఫంకీ రైడ్ రెడీ! ముంబైలో గ్రాండ్ ఈవెంట్ డెకాయిట్ టీజర్ ను డిసెంబర్ 18, 2025 రిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ వెల్లడించారు. అంతేకాదు, ఈ టీజర్ లాంచ్ ఈవెంట్ ను రెండు భాషల్లో, రెండు సిటీల్లో, రెండు టీజర్లను రిలీజ్ చేయనున్నట్టు కూడా తెలిపారు. అందులో భాగంగానే డిసెంబర్ 18వ తేదీ ఉదయం 11 గంటలకు ముంబైలోని గెలాక్సీలో రిలీజ్ చేయనుండగా, డిసెంబర్ 18 సాయంత్రం 6.30 గంటలకు హైదరాబాద్ లోని ఏఎంబీ సినిమాస్ లో మీడియాతో మీట్ అండ్ గ్రీట్ తో పాటూ టీజర్ లాంచ్ ఈవెంట్ ను ఏర్పాటు చేశారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న సినిమా కావడంతో మేకర్స్ దాన్ని దృష్టిలో పెట్టుకునే టీజర్ లాంచ్ నుంచే ప్రమోషన్స్ ను ప్లాన్ చేశారని, అందులో భాగంగానే టీజర్ ను రెండు ప్రధాన నగరాల్లో చేస్తున్నారని వారి ప్లాన్ ను చూస్తుంటే అర్థమవుతుంది. కాగా ఈ సినిమాను సునీల్ నారంగ్, సుప్రియ యార్లగడ్డ సంయుక్తంగా నిర్మిస్తుండగా ఈ సినిమాలో బాలీవుడ్ డైరెక్టర్ అనురాగ్ కశ్యప్, ప్రకాష్ రాజ్, అతుల్ కులకర్ణి, జైన్ మేరీ ఖాన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో యాక్షన్, సస్పెన్స్ తో పాటూ స్ట్రాంగ్ ఎమోషన్స్ కూడా ఉంటాయని చిత్ర యూనిట్ చెప్తోంది.






స్టైలిష్ ఫోజులతో ఆకట్టుకుంటున్న నభా నటేష్!

సోషల్ మీడియా వాడకం పెరిగిపోయిన తర్వాత చాలామంది సెలబ్రిటీలు ముఖ్యంగా హీరోయిన్లు వర్కౌట్స్ చేస్తూ కూడా ఆ ఫోటోలను అభిమానులతో పంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే కొంతమంది జిమ్ వర్కౌట్స్ చేయడమే కాకుండా అక్కడ స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిచ్చి అభిమానులను అలరిస్తున్నారు. అందులో భాగంగానే ప్రముఖ హీరోయిన్గా పేరు సొంతం చేసుకున్న నభా నటేష్ కూడా జిమ్ నుండి కొన్ని ఫోటోలను పంచుకుంది. అందులో స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిచ్చి అందరిని ఆశ్చర్యపరిచింది. ప్రస్తుతం నభా నటేష్ కి సంబంధించిన ఫోటోలు వైరల్ గా మారుతున్నాయి. వాళ్లకంటే మనవాళ్లే బెటర్! ఇదేం షాక్ భాయ్? 1995 డిసెంబర్ 11న కర్ణాటక రాష్ట్రం చిక్ మంగళూరు జిల్లా శృంగేరి లో జన్మించిన ఈమె మంగళూరులో ఇన్ఫర్మేషన్ సైన్స్ లో అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ పూర్తి చేసింది. చదువుకుంటుండగానే మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టిన ఈమె ఫెమినా మిస్ ఇండియా బెంగళూరు 2013లో టాప్ టెన్ లో ఒకరిగా కనిపించింది. ఆ తర్వాత సినిమాల్లోకి అడుగు పెట్టిన ఈమె.. తొలిసారి 2015లో శివ రాజ్ కుమార్ తో కలిసి కన్నడ మూవీ వజ్రకాయలో నటించింది. ఈ చిత్రం ద్వారానే సినీ ఇండస్ట్రీకి పరిచయమైంది నభా నటేష్. ఈ సినిమా సూపర్ హిట్ విజయాన్ని అందుకోవడంతో అమ్మడికి మంచి గుర్తింపు లభించింది. లైంగిక దాడి కేసులో నటికి ఊరట.. బాధితురాలికి అండగా నిందితుడి భార్య 2018లో తెలుగులో తొలిసారి నన్ను దోచుకుందువటే అనే సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయింది. అదుగో, ఇస్మార్ట్ శంకర్, డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్ వంటి చిత్రాలలో నటించి ప్రేక్షకులను అలరించింది. ఇకపోతే గత కొంతకాలం క్రితం యాక్సిడెంట్ బారిన పడ్డ ఈమె దాని నుండి రికవరీ అవ్వడానికి దాదాపు ఏడాదికి పైగానే సమయాన్ని తీసుకుంది. ఇప్పుడు వరుసగా హిస్టారికల్ చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ బిజీగా మారింది నభా నటేష్. ఫుల్ స్వింగ్ లో మల్టీస్టారర్ ట్రెండ్.. లైన్ లో పలు క్రేజీ సినిమాలు ప్రస్తుతం నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభు అనే సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. ఇటీవల ఈమె పుట్టినరోజు సందర్భంగా ఈమె ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా మేకర్స్ రిలీజ్ చేశారు. సుందరవల్లి పాత్రలో నటిస్తున్నట్లు ఈమె పాత్రను రివీల్ చేశారు. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ సినిమా పలు కారణాలవల్ల వాయిదా పడుతూ వస్తోంది. హిస్టారికల్ బ్యాక్ గ్రౌండ్ లో వస్తున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కాబోతోంది. ఈ చిత్రాన్ని ఠాగూర్ మధు సమర్పణలో భువన్ శ్రీకర్ నిర్మిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. %సూశ్రీంశీ =ముఃం% - వారణాసి.. విక్రమార్కుడు తర్వాత ఇప్పుడేనా.. ఈ చిత్రంతోపాటు విరాట్ కర్ణ హీరోగా నటిస్తున్న నాగబంధం అనే చిత్రంలో కూడా హీరోయిన్గా నటిస్తోంది. ఒకవైపు గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా మరొకవైపు ఇలా హిస్టారికల్ పాత్రలలో కూడా నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. దీనికి తోడు ఒక వైపు సినిమాలలో బిజీగా ఉంటూనే మరొకవైపు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు డిఫరెంట్ ఫోటోషూట్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది నభా నటేష్.

# దేఖ్ లేంగే సాలా కు ఆ డైరెక్టర్ ఫిదా

దేఖ్ లేంగే సాలా అంటూ సాగే ఈ సాంగ్ మ్యూజిక్ లవర్స్ తో పాటూ సాధారణ ప్రేక్షకుల్ని కూడా ఎంతగానో ఆకట్టుకుంది.





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా ఉస్తాద్ భగత్‌సింగ్. శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఇదిలా ఉంటే రీసెంట్ గా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేశారు. దేఖ్‌లేంగే సాలాకు మంచి రెస్పాన్స్ దేఖ్ లేంగే సాలా అంటూ సాగే ఈ సాంగ్ మ్యూజిక్ లవర్స్ తో పాటూ సాధారణ ప్రేక్షకుల్ని కూడా ఎంతగానో ఆకట్టుకుంది. పైగా ఈ సాంగ్ లో పవర్ స్టార్ వేసిన స్టెప్పులు ఫ్యాన్స్ ను ఎంతో అలరించడంతో పాటూ ఆ స్టెప్పులు చూసి పవన్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయ్యారు. ఇప్పటికే పవన్, దేవీ శ్రీ ప్రసాద్ కలయికలో పలు సినిమాలు రాగా, అవన్నీ చార్ట్ బస్టర్ ఆల్బమ్స్ అయ్యాయి. వాళ్లకంటే మనవాళ్లే బెటర్! ఇదేం షాక్ భాయ్? స్టెప్పులతో ఆకట్టుకున్న పవర్ స్టార్ వారిద్దరి కాంబినేషన్ లో వచ్చిన సాంగ్స్ అన్నీ మ్యూజికల్ హిట్సే. అంతేకాదు, గతంలో హరీష్ శంకర్, పవన్ కళ్యాణ్, దేవీ శ్రీ ప్రసాద్ కలయికలో వచ్చిన గబ్బర్ సింగ్ సాంగ్స్ బ్లాక్ బస్టర్ హిట్స్ అనే సంగతి కొత్తగా చెప్పనక్కర్లేదు. ఈ సాంగ్ లో పవన్ వేసిన స్టెప్పుల్లో గ్రేస్ బాగా కనిపిస్తోంది. మనకేమైనా సమస్యలొచ్చినప్పుడు స్ఫూర్తినిచ్చేలా ఈ సాంగ్ ఉంటుందని మ్యూజిక్ డైరెక్టర్ దేవీ శ్రీ ప్రసాద్ చెప్పగా, ఈ మూవీ నుంచి వచ్చే ప్రతీ కంటెంట్ అద్భుతంగా ఉంటుందని, సినిమా తప్పకుండా బ్లాక్ బస్టర్ అవుతుందని నిర్మాత నవీన్ యేర్నేని చెప్పారు. లైంగిక దాడి కేసులో నటికి ఊరట.. బాధితురాలికి అండగా నిందితుడి భార్య ఇదిలా ఉంటే దేఖ్ లేంగే సాలా సాంగ్ కు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు ఈ సాంగ్ గురించి ఓ స్పెషల్ వీడియో రాబోతున్నట్టు తెలుస్తోంది. టాలీవుడ్ సీనియర్ డైరెక్టర్ వివి వినాయక్ కు ఈ పాట తెగ నచ్చేసిందని, ఈ సందర్భంగా ఓ స్పెషల్ వీడియో కూడా రాబోతుందని అంటున్నారు. ఇదిలా ఉంటే చాలా రోజుల తర్వాత తనకు డ్యాన్స్ వేయాలనిపిస్తుందని పవన్ కళ్యాణ్ గారు ఈ సినిమాలోని సాంగ్ విని తనతో అన్నారని గతంలో దేవీ శ్రీ ప్రసాద్ చెప్పింది బహుశా ఈ పాట గురించేనేమో అని ఇప్పుడంతా అనుకుంటున్నారు.

# వాలెంటైన్స్ డేకి మాస్ కా దాస్ గిఫ్ట్.. ఫంకీ రైడ్ రెడీ!




మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ఫ్యాన్స్ కు ఒక సాలిడ్ సర్ప్రైజ్ దొరికింది. అనుదీప్ కెవి డైరెక్షన్ లో వస్తున్న 'ఫంకీ' సినిమా రిలీజ్ డేట్ ను మారుస్తూ మేకర్స్ ఒక క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ముందుగా ఈ సినిమాను 2026 ఏప్రిల్ లో రిలీజ్ చేయాలని అనుకున్నారు. కానీ సినిమా షూటింగ్, అవుట్ పుట్ అనుకున్న దానికంటే బాగా రావడంతో ఫిబ్రవరి 13నే థియేటర్లలోకి తీసుకురావాలని ఫిక్స్ అయ్యారు. ప్రేమికుల రోజు సందర్భంగా వాలెంటైన్స్ వీకెండ్ లో ఈ సినిమా రావడం కచ్చితంగా ప్లస్ అవుతుంది. డెకాయిట్ కోసం భలే ప్లాన్ 'జాతి రత్నాలు' సినిమాతో అందరినీ పొట్టచెక్కలయ్యేలా నవ్వించిన డైరెక్టర్ అనుదీప్, ఇప్పుడు విశ్వక్ సేన్ తో సినిమా చేయడం ఓ వర్గం ఆడియెన్స్ లో ఆసక్తి పెరిగింది. సాధారణంగా విశ్వక్ సినిమాల్లో మాస్, యాక్షన్ ఎక్కువగా ఉంటుంది. కానీ ఈసారి ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్ తో వస్తున్నాడు. ఈ సినిమాలో విశ్వక్ సేన్ పాత్ర చాలా కొత్తగా ఉండబోతోంది. ఇందులో ఆయన ఒక సినిమా డైరెక్టర్ గా కనిపించబోతున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్ చూస్తుంటే విశ్వక్ లుక్ చాలా స్టైలిష్ గా, కొత్తగా ఉంది. పసుపు రంగు షర్ట్ వేసుకుని, చేతిలో వాచ్ తో చాలా కూల్ గా కనిపిస్తున్నాడు. ఆ ఆటిట్యూడ్, ఆ బాడీ లాంగ్వేజ్ చూస్తుంటే క్యారెక్టర్ చాలా ఫన్నీగా డిజైన్ చేసినట్లు అర్థమవుతోంది. వాళ్లకంటే మనవాళ్లే బెటర్! ఇదేం షాక్ భాయ్? ఇక ఈ సినిమాతో టాలీవుడ్ కు కాయదు లోహర్ హీరోయిన్ గా పరిచయం అవుతోంది. స్క్రీన్ మీద విశ్వక్, కాయదు జోడీ చాలా ఫ్రెష్ గా కనిపిస్తోంది. వీరిద్దరి మధ్య ఉండే కెమిస్ట్రీ సినిమాకు హైలైట్ అయ్యేలా ఉంది. యూత్ కు కనెక్ట్ అయ్యే లవ్ స్టోరీకి తోడు, అనుదీప్ రాసే పంచ్ డైలాగులు ఈ జంట మధ్య సన్నివేశాలను మరింత ఎంటర్టైనింగ్ గా మారుస్తాయని టాక్. ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఆయన ఇచ్చే మాస్ బీట్స్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై నాగ వంశీ, సాయి సౌజన్య ఈ సినిమాను నిర్మిస్తున్నారు. వీరి బ్యానర్ లో వచ్చే సినిమాలకు క్వాలిటీ విషయంలో మంచి పేరుంది. ఈ సినిమా కూడా అదే రేంజ్ లో రిచ్ గా ఉండబోతోందని తెలుస్తోంది. ఏప్రిల్ నుంచి ఫిబ్రవరికి సినిమాను ప్రీపోన్ చేయడం అంటే అవుట్ పుట్ మీద మేకర్స్ కు ఎంత నమ్మకం ఉందో అర్థం చేసుకోవచ్చు. సంక్రాంతి హడావుడి తగ్గిన తర్వాత, ఫిబ్రవరిలో వచ్చే క్రేజీ సినిమా ఇదే కావచ్చు. వాలెంటైన్స్ డే మూడ్ లో లవర్స్ కు, ఫ్యామిలీ ఆడియెన్స్ కు ఈ 'ఫంకీ' రైడ్ బాగా కనెక్ట్ అయ్యే ఛాన్స్ ఉంది. మరి ఈసారి మాస్ కా దాస్ నవ్వించి ఎలాంటి హిట్టు కొడతాడో చూడాలి.

# బాలయ్య 'అఖండ 2'.. నార్త్ వసూళ్ల సంగతేంటి?



టాలీవుడ్ నటసింహం బాలకృష్ణ.. రీసెంట్ గా అఖండ 2: తాండవం మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. బ్లాక్ బస్టర్ హిట్ మూవీ అఖండకు సీక్వెల్ గా రూపొందిన ఆ సినిమాకు బోయపాటి శ్రీను దర్శకత్వం వహించగా.. డిసెంబర్ 12వ తేదీన వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదలైంది. అయితే అప్పట్లో అఖండ మూవీ తెలుగులో మాత్రమే రిలీజ్ అవ్వగా.. ఇప్పుడు సీక్వెల్ అఖండ 2 తాండవం మాత్రం పాన్ ఇండియా రేంజ్ లో రూపొందింది. అందుకు కారణం.. ఓటీటీలోకి అఖండ అందుబాటులోకి వచ్చాక నార్త్ లో అదిరిపోయే రెస్పాన్స్ రావడమే. అందుకే సీక్వెల్ ను పాన్ ఇండియా రేంజ్ లో రూపొందించారు మేకర్స్. డెకాయిట్ కోసం భలే ప్లాన్ సినిమాలో సనాతన ధర్మం, దేశభక్తికి సంబంధించిన అంశాలను ఉత్తరాది ఆడియన్స్ కోసమే ఎక్కువగా పెంచినట్లు తెలుస్తోంది. శివుని తాండవం, హనుమంతుడి ప్రత్యక్షం, అనేక భక్తి పరమైన సన్నివేశాలు సినిమాకు హిందీలో ఆదరణ పెంచే లక్ష్యంతోనే చేర్చారని తెలుస్తోంది. అంతే కాదు.. ప్రమోషన్స్ కూడా ఫుల్ గా నిర్వహించారు. విడుదలకు కొద్ది రోజుల ముందు బాలయ్య ముంబై వెళ్లి మరీ సందడి చేశారు. కొన్ని హిందీ యూట్యూబ్ ఛానెళ్లకు ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఆ సమయంలో ఆయన కామెంట్స్.. మీమ్స్ గా మారినప్పటికీ.. డైరెక్టర్ తో కలిసి బాలయ్య కాస్త గట్టిగానే ప్రమోట్ చేశారు. అంతే కాదు.. నార్త్ లో పెద్ద ఎత్తున అఖండ 2 తాండవం మూవీని విడుదల చేశారు. వాలెంటైన్స్ డేకి మాస్ కా దాస్ గిఫ్ట్.. ఫంకీ రైడ్ రెడీ! అయితే ఇప్పుడు సినిమా హిందీ వెర్షన్ వసూళ్ల వివరాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. మొదటి మూడు రోజుల్లో హిందీ వెర్షన్ రూ.35 లక్షలు మాత్రమే వసూలు చేసినట్లు తెలుస్తోంది. దీంతో అది చాలా తక్కువ అనే చెప్పాలి. ఎక్కువ ఊహించామని, నార్త్ లో అఖండ సీక్వెల్ కు తక్కువే వచ్చాయని నెటిజన్లు అంటున్నారు. ఫస్ట్ వీకెండ్ అయిపోయాక కూడా అంత తక్కువ వసూళ్లు వచ్చాయా అని కొందరు షాక్ అవుతున్నారు. అదే సమయంలో ప్రీమియర్స్ తో కలిపి మూవీ రూ.59.5 కోట్లు వసూలు చేసినట్లు మేకర్స్ తెలిపారు. బాలకృష్ణ కెరీర్ లోనే మొదటిరోజు ఈ స్థాయిలో వసూలు చేసిన ఫస్ట్ మూవీ ఇదేనని చెప్పారు. ఇప్పుడు మూడు రోజులకు గాను వరల్డ్ వైడ్ గా రూ. 76 కోట్లు వసూల్ అయినట్లు వార్తలు వస్తున్నాయి.

# చీరకట్టులో అనసూయ రాజసం.. గ్లామర్ కవ్వింతలు!

ఈ ఫొటోషూట్లో హైలెట్ ఆమె హెయిర్ స్టైల్ అనే చెప్పాలి. ఉంగరాల జుట్టును గాలికి వదిలేసి, ఆ కురుల మాటున ఆమె ఇస్తున్న ఎక్స్ప్రెషన్స్ కుర్రాళ్లను కట్టిపడేస్తున్నాయి.



బుల్లితెర నుంచి వెండితెరకు వచ్చి సక్సెస్ అయిన వారిలో అనసూయ భరద్వాజ్ టాప్ లిస్ట్ లో ఉంటారు. యాంకర్గా తన ప్రయాణం మొదలుపెట్టినా, ఇప్పుడు స్టార్ నటిగా ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. ఒకవైపు సినిమాలు, మరోవైపు షోలతో బిజీగా ఉంటూనే.. సోషల్ మీడియాలో తన గ్లామర్తో ఎప్పుడూ ట్రెండింగ్లో ఉండటం ఈ బ్యూటీ స్పెషాలిటీ. తనదైన అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులలో చెరగని ముద్ర వేసుకున్నారు. లేటెస్ట్ గా అనసూయ తన ఇన్స్టాగ్రామ్లో షేర్ చేసిన ఫొటోలు ఇప్పుడు నెట్టింట సెగలు రేపుతున్నాయి. మెటాలిక్ బ్లూ, గోల్డ్ కలర్ కాంబినేషన్ ఉన్న పట్టుచీరలో ఆమె రాజసం ఉట్టిపడేలా కనిపిస్తున్నారు. దీనికి మ్యాచింగ్గా స్లీవ్లెస్ డిజైనర్ బ్లౌజ్ ధరించి, ట్రెడిషనల్ చీరకట్టులోనూ గ్లామర్ డోస్ ఏమాత్రం తగ్గలేదని నిరూపించారు. ఆమె లుక్ చూస్తుంటే క్లాసీగా ఉంటూనే ఎంతో గ్లామర్ గా, స్టైలిష్గా అనిపిస్తోంది. డెకాయిట్ కోసం భలే ప్లాన్ ఈ ఫొటోషూట్లో హైలెట్ ఆమె హెయిర్ స్టైల్ అనే చెప్పాలి. ఉంగరాల జుట్టును గాలికి వదిలేసి, ఆ కురుల మాటున ఆమె ఇస్తున్న ఎక్స్ప్రెషన్స్ కుర్రాళ్లను కట్టిపడేస్తున్నాయి. భారీ ఆభరణాల జోలికి వెళ్లకుండా, కేవలం పెద్ద డిజైనర్ చెవిపోగులు, చేతికి నల్లటి గాజులు ధరించి సింపుల్గా మెరిసిపోయారు. హిందీ పాట లిరిక్స్ను క్యాప్షన్గా పెడుతూ, తనలోని లవ్లీ యాంగిల్ను బయటపెట్టారు. కేవలం గ్లామర్ మాత్రమే కాదు, నటనలోనూ తనకు తానే సాటి అని అనసూయ ఎప్పుడో నిరూపించుకున్నారు. 'రంగస్థలం'లో రంగమ్మత్తగా, 'పుష్ప'లో దాక్షాయణిగా ఆమె చేసిన పాత్రలు అంత సులభంగా మర్చిపోలేం. విలక్షణమైన పాత్రలను ఎంచుకుంటూ, స్టార్ హీరోల సినిమాల్లో కీలక పాత్రలు పోషిస్తున్నారు. లేడీ ఓరియెంటెడ్ కథలను కూడా ఎంచుకుంటూ నటిగా తన పరిధిని రోజురోజుకూ పెంచుకుంటున్నారు. ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. సినిమా షూటింగ్లతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం అనసూయ ఎప్పుడూ యాక్టివ్గా ఉంటారు. అప్పుడప్పుడు వెస్ట్రన్ వేర్లో షాక్ ఇస్తూనే, ఇలాంటి చీరకట్టులో అచ్చమైన తెలుగుదనాన్ని చూపిస్తూ ఫ్యాన్స్ను సర్ప్రైజ్ చేస్తుంటారు. ఈ ఫొటోలను చూసిన నెటిజన్లు ఆమె అందాన్ని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. వయసు పెరుగుతున్నా ఆమెలోని గ్లామర్, ఎనర్జీ ఏమాత్రం తగ్గలేదని పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు.

# వారణాసి.. విక్రమార్కుడు తర్వాత ఇప్పుడేనా..

ఇక్కడ ప్రత్యేకంగా మాట్లాడుకోవాల్సిన విషయం ఒకటుంది. ప్రకాష్ రాజ్ లాంటి గొప్ప నటుడు తెలుగులో దాదాపు అందరు అగ్ర దర్శకులతో పనిచేశారు.

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్ లో వస్తున్న 'వారణాసి' సినిమా మీద రోజురోజుకూ అంచనాలు పెరిగిపోతున్నాయి. గ్లోబల్ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాలో కాస్టింగ్ విషయంలో జక్కన్న చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. లేటెస్ట్ గా ఈ సినిమా సెట్ లోకి విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ అడుగుపెట్టారనే వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో ఆసక్తి రేపుతోంది. ఇందులో ఆయన మహేష్ బాబుకు తండ్రి పాత్రలో కనిపించబోతున్నారట. ఈ పాత్ర సినిమాకు చాలా కీలకం అని తెలుస్తోంది. డెకాయిట్ కోసం భలే ప్లాన్ నిజానికి రాజమౌళి ఈ తండ్రి పాత్ర కోసం మొదట ప్రకాష్ రాజ్ ను అనుకోలేదట. వేరే ఒకరిద్దరు సీనియర్ నటులపై టెస్ట్ షూట్ కూడా నిర్వహించారని టాక్. కానీ వాళ్ళ పర్ఫార్మెన్స్ విషయంలో రాజమౌళికి ఎక్కడో చిన్న అసంతృప్తి ఉండిపోయిందట. తన కథకు, ఆ పాత్రలోని ఎమోషన్ కు ఆ నటులు సరిపోలేదని భావించి, చివరకు ఆ పాత్రను ప్రకాష్ రాజ్ దగ్గరకు తీసుకెళ్లారట. ఆయన సెట్ లోకి రావడంతో ఆ పాత్రకు నిండుతనం వచ్చిందని యూనిట్ వర్గాల మాట. ఇక్కడ ప్రత్యేకంగా మాట్లాడుకోవాల్సిన విషయం ఒకటుంది. ప్రకాష్ రాజ్ లాంటి గొప్ప నటుడు తెలుగులో దాదాపు అందరు అగ్ర దర్శకులతో పనిచేశారు. పూరీ జగన్నాథ్, వినాయక్, త్రివిక్రమ్, కృష్ణవంశీ.. ఇలా ఆ జనరేషన్ దర్శకులందరి సినిమాల్లో ఆయన పాత్రలు హైలైట్ గా నిలిచాయి. కానీ విచిత్రంగా రాజమౌళితో మాత్రం ఆయన ట్రావెల్ చాలా తక్కువ. ఇప్పటివరకు వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చింది ఒక్క 'విక్రమార్కుడు' సినిమా మాత్రమే. వాలెంటైన్స్ డేకి మాస్ కా దాస్ గిఫ్ట్.. ఫంకీ రైడ్ రెడీ! అప్పట్లో వచ్చిన విక్రమార్కుడు సినిమాలో కూడా ప్రకాష్ రాజ్ ది మెయిన్ విలన్ పాత్ర కాదు. ఆయన చేసింది చాలా తక్కువ నిడివి ఉన్న పాత్రే. ఆ తర్వాత రాజమౌళి తీసిన మగధీర, ఈగ, బాహుబలి, ఆర్ఆర్ఆర్ వంటి ఏ సినిమాలోనూ ప్రకాష్ రాజ్ కు అవకాశం రాలేదు. ఇన్నాళ్లకు మళ్లీ 'వారణాసి' సినిమాతో ఈ రేర్ కాంబినేషన్ సెట్ అయ్యింది. అందుకే ఈసారి రాజమౌళి ఆయనకు ఎలాంటి పాత్ర ఇచ్చారనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. టెస్ట్ షూట్స్ చేసి మరీ, వేరే వాళ్లు సరిపోరని ప్రకాష్ రాజ్ ను తీసుకున్నారంటే.. ఈసారి ఆయన పాత్ర నిడివి, ప్రాధాన్యత కచ్చితంగా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. విక్రమార్కుడు సినిమాలోలాగా ఏదో వచ్చిపోయే పాత్రలా కాకుండా, కథను మలుపు తిప్పే బలమైన ఎమోషనల్ పాత్ర అయ్యుంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. రాజమౌళి సినిమాల్లో తండ్రి పాత్రలకు ఎప్పుడూ ఒక పవర్ ఉంటుంది. మరోవైపు మహేష్ బాబు, ప్రకాష్ రాజ్ కాంబినేషన్ అంటేనే ఆన్ స్క్రీన్ మ్యాజిక్ అని అందరికీ తెలిసిందే. ఒక్కడు, దూకుడు, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు వంటి సినిమాల్లో వీరిద్దరి నటన అద్భుతంగా పండింది. ఇప్పుడు ఆ సెంటిమెంట్ కు రాజమౌళి టేకింగ్ తోడవుతోంది. దాదాపు దశాబ్దన్నర తర్వాత రాజమౌళి సినిమాలో ప్రకాష్ రాజ్ నటిస్తుండటంతో, ఈసారి ఆయన విశ్వరూపం గ్లోబల్ స్థాయిలో చూడొచ్చని ఫ్యాన్స్ ఫిక్స్ అవుతున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com